# వెలమ వైజయంతి

సంపుటి - 30 సంచిక-2 & 3 మార్చి - జూన్ 2020 వెల రూ.5/-



రాజకీయ కురువృద్ధులు, మహోన్నత నేత ...

## స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు గారు

# SRADHANJALI



## JALAGAM SIRISHA

**(W/o: Capt. J. Rama Rao)**

**Born: 02-06-1930** **Expired: 21-06-1994**

*"Twenty Three (26) Years passed,*
*but Treasured Memories Linger On -*
*We miss You with each Passing Day"*

*Near & Dear*

సంపుటి : 30 సంచిక : 2 & 3 మార్చి - జూన్ 2020

**Email:** allindiavelamaassociation@yahoo.in / allindiavelamaassociation@gmail.com
**Website :** www.aiva.org.in


## సంపాదక మండలి

శ్రీ పూస్కూరు శ్రీకాంత్ రావు: ప్రధాన కార్యదర్శి ✆ 9581781234

శ్రీ నీలగిరి వెంకటేశ్వర్ రావు : కో-ఆర్డినేటర్ ✆ 9394546767

శ్రీ జువ్వాడి అశోక్‌కుమార్ రావు: కన్వీనర్ ✆ 8341658311

శ్రీ అర్రాడి దివాకర్ రావు : సభ్యులు ✆ 9391372407

శ్రీ బోయినిపల్లి ఆనంద్ రావు : సభ్యులు ✆ 9440927917

## కార్యాచరణ కమిటీ

శ్రీ తానిపర్తి భానుప్రసాద్ రావు, MLC : అధ్యక్షులు
శ్రీమతి జువ్వాడి ఇందిరా రావు : ఉపాధ్యక్షులు
శ్రీ రంగినేని శ్రీనివాస్ రావు : ఉపాధ్యక్షులు
శ్రీ గోన రవీందర్ రావు : ఉపాధ్యక్షులు
శ్రీ పూస్కూరు శ్రీకాంత్ రావు : ప్రధాన కార్యదర్శి
శ్రీ తన్నీరు బాపు రావు : కోశాధికారి
శ్రీ మెట్‌పల్లి కిరణ్ కుమార్ : కార్యనిర్వాహక కార్యదర్శి
శ్రీ నీలగిరి వెంకటేశ్వర్ రావు : కార్యనిర్వాహక కార్యదర్శి
శ్రీమతి పుల్లూరు పద్మ : కార్యనిర్వాహక కార్యదర్శి
శ్రీ చల్మెడ లక్ష్మినర్సింహా రావు : మాజీ అధ్యక్షులు

## కార్యవర్గ సభ్యులు

1. శ్రీ రామడుగు సీతారామా రావు
2. శ్రీ వడ్డేపల్లి కొండల్ రావు
3. శ్రీ సురభి రవీందర్ రావు
4. శ్రీ మణికొండ కేశవ రావు
5. శ్రీ జువ్వాడి అశోక్ కుమార్ రావు
6. శ్రీ చెన్నమనేని రామ్మోహన్ రావు
7. శ్రీ సురభి చలపతి రావు
8. శ్రీమతి పొనుగోటి జ్యోతి
9. శ్రీమతి కోట్ల వీణ
10. శ్రీ పీచర రామ్మోహన్ రావు
11. శ్రీ గన్నమనేని క్రిష్ణప్రవీణ్ రావు
12. శ్రీ బల్మూరి ఆనంద్ రావు
13. శ్రీ బల్మూరి జగన్‌మోహన్ రావు
14. శ్రీ చీటి అశోక్ రావు
15. శ్రీ కొత్త భూపతి రావు
16. శ్రీ అయిలేని నర్సింహా రావు
17. శ్రీమతి గోన శ్రీలత
18. శ్రీ పుల్లయ్యగారి జలపతి రావు



## ఈ పత్రికలో వ్యాపార ప్రకటనల రేట్లు :

**వెనుక కవర్ :** రూ. 9,450/-; **2,3 లోపలి కవర్లు :** రూ. 7,350/-; **సెంటర్ పేజీలు 4 పేజీలు :** రూ. 16,800/-: (సెంటర్ పిన్నింగ్ ప్రకటనకు తప్పకుండా 4 పేజీలు బుక్ చేసుకోవాలి) **లోపలి 1 పేజీ :** రూ. 4,200/-: **అరపేజీ :** రూ. 2,100/-; **పావు పేజీ :** రూ. 1050/-; జిఎస్‌టి 5%తో కలుపుకొని..

*D.T.P & Designing:- Upakar 8106130524*


## ముఖచిత్రం : స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు గారు

**సంచిక- 2&3 / మార్చి - జూన్ 2020**


అధ్యక్షులవారి అభిలాష ..... 4
కార్యదర్శిగారి ఆకాంక్ష ..... 5
వైజయంతీయం ..... 6
నింగికేగిన ధృవతార శ్రీ జువ్వాడి రత్నాకర్ రావు గారు ....7
గ్రంథావిష్కరణ ..... 11
జీవన గమనంలో ..... 15
కెయిమ్స్‌లో కరోనా నిర్ధారణ ల్యాబ్ ..... 16
జువ్వాడి తెలంగాణ పిండి వంటకాలు ..... 17
వాక్ ది టాక్ విత్ జెన్-జెడ్ ..... 18
హన్మకొండలో గ్రంథావిష్కరణ ..... 20
జగిత్యాల్‌లో గ్రంథావిష్కరణ ..... 22
దేవరకొండలో గ్రంథావిష్కరణ ..... 24
గండ్ర రాధమ్మ జీవితం ఆదర్శం ..... 27
చిరస్మరణీయులు శ్రీ జలగం గంగన్న ..... 30
సాహిత్యం - సౌరభం ..... 31
మార్నేని రవీందర్ రావు ఏకగ్రీవ ఎన్నిక ..... 35
మచ్చలేని మహానాయకుడు శ్రీ జువ్వాడి చొక్కారావు ..... 37
విద్యాదాన నిధికి వానా వితరణ ..... 38
స్ఫూర్తి ప్రధాత శ్రీ గండ్ర యాదగిరి రావు ..... 39
దయాహృదయం గల నెమల్ల రిధి ..... 42
పారేపల్లి నర్సింహా రావు అకాల మరణం ..... 43
కొండపల్లి రాధమ్మ స్మృతిపథంలో ..... 45
నందెల్లి సత్యనారాయణ రావు పదవీ విరమణ ..... 46
అర్ధనపల్లి సరితా రావుకు అవార్డు ..... 48
వార్తలు - విశేషాలు ..... 49
కరోనా సంక్షోభంలో ఆన్‌లైన్ జీవితాలు ..... 56
స్టడీ స్కిల్స్ & పేరెంటింగ్ పై యాప్ ..... 58



### ముద్రణ మరియు ప్రచురణ కర్త

అఖిల భారత వెలమ సంఘం, రిజిస్టర్డ్ నెం. 367/74, హిమాయత్‌నగర్, హైదరాబాద్-500 029 వారి కొరకు మరియు వారి తరపున ప్రధాన కార్యదర్శి ఈ 'వెలమ వైజయంతి' సంచికను ముద్రించారు మరియు ప్రచురించారు.

ముద్రించిన వారు : **సూర్యా గ్రాఫిక్స్**, హైదరాబాద్.
ఫోన్ : 9849022838, 040-2760 3339
e-mail : jk.suryagraphics@gmail.com

### చిరునామా:
**'వెలమ వైజయంతి'**
అఖిల భారత వెలమ సంఘం,
3-6-432, హిమాయత్‌నగర్,
హైదరాబాద్-500 029. ఫోన్: 2763 7694.



## అధ్యక్షులవారి అభిలాష

**వెలమ బంధుమిత్రులు, శ్రేయోభిలాషులకు**
**వినమ్రపూర్వక నమస్సుమాంజలులు ...**

'ఐవా' ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలన్నింటికి ఆర్థిక చేయూతనిచ్చి సంఘ పురోభివృద్ధికి సహకరిస్తున్న దాతలు, మిత్రులు, శ్రేయోభిలాషులందరికీ నా వినమ్రపూర్వక శుభాభినందనలు. తెలంగాణ రాష్ట్రం, దేశంతో పాటు యావత్ ప్రపంచం కరోనా మహమ్మారి కారణంగా ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన విషయం మీకు తెలియంది కాదు. సంఘపరంగా జరుగాల్సిన ఆర్థిక లావాదేవీలు, ప్రగతి కార్యక్రమాలన్నీ గత ఆర్నెల్లుగా స్తంబించి పోయాయన్న వాస్తవాన్ని మీరందరు సహృదయంతో గుర్తిస్తారని ఆశిస్తున్నాను.

ఏ పని చేపట్టాలన్నా దానికి అందరి సహకారం, ఆర్థిక చేయూత అవశ్యం అన్నది మీకు తెలియంది కాదు. మా కార్యవర్గం బాధ్యతలు స్వీకరించిన నాటినుండి నేటి వరకు నిత్య నూతన కార్యక్రమాలతో సంఘాన్ని ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా ప్రయత్నిస్తున్నా ప్రకృతి సహకరించడం లేదన్న విషయాన్ని మరోమారు మీ దృష్టికి తేవటమైనది. రాష్ట్రంలో దినదినం విజృంభిస్తున్న కరోనా మహమ్మారి వల్ల సంఘ కార్యకలాపాలు అన్నీ దాదాపుగా స్తంభించిపోయాయి. ఇలాంటి విపత్కర పరిస్థితులను వెలమ బంధువులంతా సహృదయంతో అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నాను. కాలచక్రభ్రమణంలో పరిస్థితులు అన్నీ చక్కబడితే సంఘపరంగా చేపట్టాల్సిన అభివృద్ధి సంక్షేమ కార్యకలాపాలన్నింటిని సజావుగా సాగించే ప్రయత్నం చేయడానికి మా కార్యవర్గం సిద్ధంగా ఉంది.

పెండింగ్ పనులు సత్వర పూర్తికి మా కార్యవర్గం కంకణబద్ధులై ఉంది. అయితే ఈ సమస్య పరిష్కారానికి కొంత సమయం పడుతుందని దీనికి దాతల సహకారం ఎంతైనా అవసరమన్న విషయాన్ని మీరంతా విశాల దృక్పథంతో అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నాను. నైతిక విలువల పునాదిపై ఎదిగి, ప్రజాహృదయాలలో ఒదిగి, ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు వన్నె తెచ్చిన వెలమ బంధువుల ఆత్మీయులు, అన్ని వర్గాలకు ఆదరణీయులు, పెద్దాయన స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు మరణం నాకు వ్యక్తిగతంగాను, వెలమ బంధువులందరికీ తీరని క్షోభను కల్గించింది. ఆ మహోన్నత వ్యక్తిత్వం కలిగిన రాజకీయ కురువృద్ధుని మరణం మన పద్మనాయక వెలమ జాతికే కాకుండా రాష్ట్రానికి కూడా తీరని లోటుగా భావిస్తున్నాను. వారి అకాలమరణం పట్ల వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలియ జేస్తున్నాను.

ప్రస్తుత విపత్కర పరిస్థితులలో అందరూ ప్రభుత్వ నియమ నిబంధనలననుసరించి మాస్కులు పెట్టుకోవడం, సామాజిక దూరం పాటించడంతో పాటు అవసరమైతేనే బయటకు వెళ్ళాలి. లేనిచో ఇంట్లోనే ఉండి కరోనా మహమ్మారి బారిన పడకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

మీ తానిపర్తి భానుప్రసాద్ రావు
అధ్యక్షులు, అఖిల భారత వెలమ సంఘం

## కార్యదర్శిగారి ఆకాంక్ష



### ప్రియమైన వెలమ బంధుమిత్రులు, శ్రేయోభిలాషులందరికీ
### వినమ్రపూర్వక నమస్సుమాంజలులు...

తెలంగాణ రాష్ట్రంలో రోజురోజుకు విస్తరిస్తున్న కరోనా మహమ్మారి నేపథ్యంలో జరుగవలసిన ఐవా సర్వసభ్య సమావేశాన్ని వాయిదా వేయడం జరిగింది. సంఘపరంగా జరుగాల్సిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలలోను స్తబ్దత నెలకొంది. సంఘ ఆర్థిక లావాదేవీలు కరోనా మూలంగా కొంత అస్తవ్యస్తంగా మారినప్పటికీ సంఘ పరిపాలన కార్యక్రమాలను కోవిడ్ నిబంధనలకు లోబడి నిర్వర్తిస్తున్నాము. సంఘానికి రావాల్సిన అద్దెలు కూడా సరిగా రావడం లేదు. దాతలను కలిసి నిధుల సమీకరణ కార్యక్రమం చేపట్టాలన్న ఆలోచన ఉన్నప్పటికీ ప్రస్తుత పరిస్థితులలో సాధ్యం కావడం లేదని తెలుపుటకు చింతిస్తున్నాము. అడాప్ట్ ది స్టూడెంట్, ఉపకార వేతనాల కార్యక్రమం యధావిధిగా కొనసాగుతుంది. ఈ రెండు కార్యక్రమాలకు 'వానా' అందిస్తున్న సహకారం మరువలేనిది. ప్రవాస వెలమ బంధువులు ఈ రెండు కార్యక్రమాల నిర్వహణకు సానుకూలంగా స్పందిస్తున్నారు. పెండింగ్ పనుల సత్వర పూర్తికి కంకణబద్ధులమైన మా కార్యవర్గం కరోనా మహమ్మారి మూలంగా కాస్త వెనుకడుగు వేయాల్సి వచ్చింది. ఆరు దశాబ్దాల రాజకీయ జీవితంలో మచ్చలేని మహానాయకునిగా రాణించి సిరులుపండే జీవగడ్డ, పోరాటాల పురిటిగడ్డ కరీంనగర్ జిల్లాకు వన్నె తెచ్చిన రాజకీయ కురువృద్ధులు శ్రీ జువ్వాడి రత్నాకర్ రావు అకాల మరణం ఎంతో దిగ్భ్రాంతికి గురిచేసింది. వారి నీతి, నిజాయితీ, పట్టుదల, సేవాభావం భావితరాలకు ఆదర్శంగా నిలువగలదన్నది నా విశ్వాసం. స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలియజేస్తున్నాను. ఐఐఎంలో ప్రవేశం పొందిన కుమారి గోన ప్రణుతిని అభినందిస్తున్నాను.

కరోనా మహమ్మారి నియంత్రణ కోసం ముఖ్యమంత్రి సహాయ నిధికి మానవతాహృదయం, దాతృత్వ స్వభావంతో విరివిగా విరాళాలు ఇచ్చిన వెలమ బంధువులందరిని పేరుపేరునా అభినందిస్తున్నాను. ఇటీవల అసువుల బాసిన పారెపల్లి నర్సింహా రావు (సుధాకర్ రావు) కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలియజేస్తున్నాను. మార్చి 8వ తేదీన న్యూఢిల్లీలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శ్రీమతి అరిశనపల్లి సరితారావుకు ఉమెన్ లీడర్‌షిప్ అవార్డు రావడం వెలమ మహిళలందరికీ గర్వకారణంగా భావిస్తూ వారికి శుభాభినందనలు తెలియజేస్తున్నాను.

కరోనా కరాళ నృత్యం చేస్తున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం విధించిన లాక్‌డౌన్ నేపథ్యంలో ఉపాధి కోల్పోయిన వలస కూలీలకు బాసటగా నిలిచి వారికి నిత్యావసర సరుకుల కిట్లను పంపిణీ చేయించడంలో తాను చూపిన మానవత్వం బహు ప్రశంసనీయం. చిన్నారి పసి హృదయం రిధి బంధుమిత్రులు, కుటుంబ సభ్యుల సహకారంతో దాదాపు 6.2 లక్షల రూపాయల విరాళాలు సేకరించడం విశేషం. 650 రూపాయల విలువగల నిత్యావసర సరుకుల కిట్లను తయారు చేయించి వలస కూలీలకు అందించిన రిధి దానగుణాన్ని, దయార్ద్ర హృదయాన్ని అభినందించక తప్పదు. ఈ అమ్మాయిని కన్న తల్లిదండ్రులు ధన్యజీవులు.

ఈ విపత్కర సమయంలో అందరూ ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ జాగ్రత్తలు వహించాలని ఆకాంక్షిస్తూ, కరోనా మహమ్మారి తగ్గుముఖం పట్టే వరకు సంఘ కార్యకలాపాలు ఊపందుకునే అవకాశాలు లేవన్న విషయాన్ని సహృదయంతో వెలమ బంధువులంతా గుర్తిస్తారని ఆశిస్తున్నాను.

సదా సంఘసేవలో... మీ

పూస్కూరు శ్రీకాంత్ రావు
ప్రధాన కార్యదర్శి

# కరోనా గడబిడ



కరోనా.. కరోనా... ఎక్కడ చూసినా అదేభయం. అదే దిగులు. ఈ మహమ్మారి బారిన పడకూడదని ఎన్ని జాగ్రత్తలు తీసుకొంటున్నా ఎక్కడో ఒకచోట పప్పులో కాలేస్తున్నారు. తత్ఫలితంగా కోవిడ్-19 పాజిటివ్‌గా నిర్ధారింపబడుతున్నారు. ఈ వైరస్ వ్యాప్తి ధరిత్రినే వణికిస్తుందంటే అతిశయోక్తి లేదేమో! వైరస్ కట్టడికి మందు, మాకు లేవు. కేవలం స్వీయ నియంత్రణ మాత్రమే. ఈ నియంత్రణ వల్ల నూటికి నూరుపాళ్ళు కాకపోయినా ముప్పాతిక పాళ్ళయినా వైరస్ బారిన పడకుండా కాపాడుకోగలమన్న విశ్వాసం. అయితే వైరస్ కూడా తన స్వరూపాన్ని మార్చుకుంటూ మానవాళి మనుగడకు పెనుసవాలు విసురుతుంది. ఏది ఏమైనప్పటికీ 1918లో వచ్చిన ఫ్లూ తర్వాత రెండవసారి వచ్చిన కరోనా ప్రపంచ ఆర్థిక వ్యవస్థను అతలాకుతలం చేస్తుంది. 1918లో వచ్చిన ఫ్లూ దాదాపు 10కోట్ల మందిని పొట్టన పెట్టుకుంటే ఆనాటి ప్రపంచ జనాభా కేవలం 150 కోట్లుగా మాత్రమే ఉందన్న వాదనలున్నాయి. ప్రస్తుతం 800 కోట్ల జనాభా ఉన్న ప్రపంచంలో కరోనా మహమ్మారి విలయతాండవం చేస్తుంది. వైరస్ వ్యాప్తి, వైరస్ సోకడం వెనుకాల కొంత నిర్లక్ష్యం, కొంత బాధ్యతారాహిత్యం కొట్టొచ్చినట్లుగా కనిపిస్తున్నాయి. ప్రభుత్వం, పోలీసులు, డాక్టర్లు ఎవరు చెప్పినా వారి మాటలను ఈ చెవితో విని ఆ చెవితో వదిలేస్తున్నారు. దీనవల్ల సమస్య మరింత జటిలమవుతుంది. వైరస్ వ్యాప్తి నిరోధానికి లాక్‌డౌన్ మంచి మార్గమే అయినా దీర్ఘకాలిక ప్రాతిపాదికన దీన్ని అమలు చేయడం ద్వారా కొత్త సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశాలు లేకపోలేదు. తత్ఫలితంగా ప్రభుత్వానికి తలనొప్పి కలిగించే సమస్యలు ఎదురయ్యే ప్రమాదం కూడా లేకపోలేదన్నది విశ్లేషకుల అభిప్రాయం. కరోనా ప్రభావం 'ఐవా' కార్యకలాపాలపై బాగా పడింది. దీనివల్ల 'ఐవా' ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కోంటున్న విషయాన్ని మీ దృష్టికి తేవటానికి విచారిస్తున్నాను. వెలమ వైజయంతి ప్రచురణ విషయంలోను కరోనా వైరస్ వ్యాప్తి ప్రభావం ఎంతో ఉంది. మార్చి, ఏప్రిల్, మే,జూన్ సంచికలను సంయుక్తంగా విడుదల చేయడంలో కరోనా ప్రభావాన్ని గుర్తించి జరిగిన ఆలస్యానికి మన్నిస్తారని ఆశిస్తూ భవిష్యత్‌లో వెలమ వైజయంతిని క్రమం తప్పకుండా తీసుకురాగలమన్న విశ్వాసముంది.

పత్రికాభివందనాలతో...
మీ
శ్రీకాంత్ రావు పూస్కూరు

**మీ చిరునామా మారితే ఈ క్రింది విధంగా కార్యాలయానికి మీ మారిన చిరునామా తెలుపగలరు.**

ఎల్.ఎమ్. నెంబర్ :
1) పేరు :
2) తండ్రి పేరు :
3) ఇంటి. నెంబరు :
4) వీధి :
5) పట్టణము/గ్రామం :
6) మండలం :
7) జిల్లా / పిన్ కోడ్ :
8) ఫోన్ నెంబరు :

**చిరునామా:**
'వెలమ వైజయంతి'
అఖిల భారత వెలమ సంఘం,
3-6-432, హిమాయత్‌నగర్,
హైదరాబాద్-500 029. ఫోన్: 2763 7694.

పూస్కూరు శ్రీకాంత్ రావు
ప్రధాన కార్యదర్శి
ఫోన్: 9581781234



# నింగికెగిసిన ధృవతార... పేదల ఆశాజ్యోతి

# జువ్వాడి రత్నాకర్ రావు గారు

పేద ప్రజల ఆశాజ్యోతి, ప్రజాహితమే పరమార్థంగా నీతి, నిజాయితి, సేవాభావం, నైతిక విలువల పరిరక్షణ పునాదులపై గ్రామ సర్పంచ్‌స్థాయి నుండి రాష్ట్ర మంత్రి వరకు ఎదిగిన స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు జీవితం తెరిచిన పుస్తకం లాంటిది. రత్నాకరుడి ముందుచూపుతో ఉమ్మడి కరీంనగర్ జిల్లా అన్ని రంగాలలో గణనీయమైన ప్రగతిని సాధించింది. పేదసాదలు, బీదాబిక్కి జనానికి ఆయన దైవసమానులు. అహాన్ని, అధికార దర్పాన్ని తన జీవనయానంలో ప్రతిబింబింపజేయని గొప్ప మానవతావాది. కుటుంబ పాలన అంటే విముఖత చూపించే నైజం ఆయనది. రాగద్వేషాలకు, కోపతాపాలకు, ఇష్టాయిష్టాలకు అతీతంగా ప్రజాసంక్షేమం కోసం, జిల్లా ప్రగతి కోసం అహర్నిశలు శ్రమించిన పెద్దాయన. కాంగ్రెస్ పార్టీలోను, ప్రభుత్వంలోను, ప్రజాజీవనంలో వివాదరహితుడిగా తనదైన ముద్రవేసిన స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు మరణం అటు పార్టీకే కాకుండా, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజానీకానికి తీరని లోటు. సాత్విక స్వభావి, మృధుభాషి, పరోపకారగుణాన్ని నరనరాన జీర్ణించుకొన్న స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు మరణం పట్ల అఖిల భారత వెలమ సంఘ కార్యవర్గం తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసింది. వారి మరణం పట్ల ఘన నివాళులర్పించింది. స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు సుధీర్ఘ రాజకీయ ప్రస్థానంపై ప్రత్యేక కథనం.. మీకోసం...

1928 అక్టోబర్ 4వ తేదీన జగిత్యాల జిల్లా, తిమ్మాపూర్ గ్రామంలో సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు 60 ఏళ్ళ సుధీర్ఘ రాజకీయ జీవితంలో అంచెలంచెలుగా ఎదిగారు. ఎంతో ఎత్తుకు ఎదిగినా ఒదిగి ఉండగలిగే మనస్తత్వాన్ని ఆది నుండి అలవర్చుకున్నారు. ఆరడుగుల ఆజానుబాహుడైన రత్నాకర్ రావు తుదిశ్వాస విడిచే వరకు అహాన్ని, అధికార దర్పాన్ని తన దరి చేరనీయలేదు. కుటుంబ పాలనకు బద్ధ వ్యతిరేకి. ఆయన మనసు విప్పి మాట్లాడిన అనేక సందర్భాలలో కుటుంబ పాలనను వ్యతిరేకించేవారు. తన కుమారుడు శ్రీ జువ్వాడి నర్సింగ రావుకు దివంగత ముఖ్యమంత్రి డా॥ వై. ఎస్. రాజశేఖర్ రెడ్డి ఎన్నో కీలక బాధ్యతలు అప్పగించాలని చూసినా స్వర్గీయ రత్నాకర్ రావు వాటన్నింటిని సున్నితంగా తిరస్కరించడం వారి నైతిక వ్యక్తిత్వాన్ని ప్రతిబింబిస్తుంది. వివాదరహితునిగా, అజాతశత్రువుగా జీవితాంతం ప్రజాహితసేవలో తరించిన వీరి జీవితం ధన్యం. కరీంనగర్ జిల్లా సమగ్రాభివృద్ధి కోసం పరితపించిన స్వర్గీయ రత్నాకర్ రావు పరిణతిచెందిన రాజకీయవేత్తయే కాదు దూరదృష్టి కల్గిన నేత. ప్రజా సమస్యల పరిష్కారానికి నిత్యం చొరవ చూపే వారు. జిల్లాలోని ప్రజల జీవనంలో ఎదురయ్యే సమస్యల పట్ల





వారికి స్పష్టమైన అవగాహన ఉండేది. ముఖ్యంగా సాగు, తాగునీటి సమస్యలు, ప్రజారోగ్యం, విద్యుత్ సమస్యలపై రత్నాకర్ రావు తక్షణమే స్పందించేవారు. జన హృదయనేతగా ఎదిగిన వీరు ప్రజల అండదండలే నా రాజకీయ బలం. వారే నా బలగం అని చెప్తుండేవారు. రాగద్వే షాలకు, ఇష్టాయిష్టాలకు, కోపతాపాలకు అతీతంగా ప్రజాసేవ చేయడం వీరికొక్క రికే సాధ్యమైందనడంలో సందేహం లేదు. అవినీతి మచ్చలేని మహా నాయకుడు స్వర్గీయ రత్నాకర్ రావు. స్వర్గీయ పాము లపర్తి వెంకట నర్సింహారావు, స్వర్గీయ నందమూరి తారక రామారావు లాంటి వారు కూడా రత్నాకర్‌రావు ప్రజాహిత సేవను ప్రశంసించడం విశేషం. పెద్దల ఆశీర్వాదం, ప్రజా దీవెనలతో దాదాపు ఆరు దశాబ్దాల రాజకీయ జీవితాన్ని అన్ని వర్గాల వారు నచ్చి, మెచ్చే విధంగా కొన సాగించిన అరుదైన వ్యక్తిత్వం వీరిదన టంలో అతిశ యోక్తి లేదు.

90వ దశకంలో అనారోగ్యంతో నిమ్స్ లో చికిత్స పొందుతున్న సమయంలో వీరి ఆరోగ్య పరిస్థితిని ఆరా తీయడానికి వచ్చిన తెలంగాణ రాష్ట్ర ఆర్థిక శాఖా మాత్యులు శ్రీ తన్నీరు హరీష్ రావు, వైద్య ఆరోగ్య శాఖమంత్రి శ్రీ ఈటెల రాజేం దర్, మంత్రివర్యులు శ్రీ కొప్పుల ఈశ్వర్‌ల తోను ప్రజా సమస్యలపైనే చర్చించిన వీరి తీరును చూసి మంత్రులంతా అచ్చె రువొందారు. తనకు రాజకీయ వేదిక అయిన ధర్మపురి, రాజకీయ ఉన్నతి నిచ్చిన బుగ్గారం, జగిత్యాల నియోజక వర్గాల సమస్యలను మంత్రులతో చర్చిం చడం విశేషం.

**రత్నాకరుని రాజకీయ ప్రస్థానం :** తనకు జన్మనిచ్చిన తిమ్మాపూర్ గ్రామ సర్పంచ్ గా రెండుపర్యాయాలు సేవలందించిన స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు ధర్మ పురి లక్ష్మినర్సింహా స్వామి ఆలయ పాలకవర్గ అధ్యక్షునిగా పని చేశారు. 1980లో జగిత్యాల పంచాయితీ సమితి అధ్యక్షునిగా ప్రత్యక్ష ఎన్నికలలో విజయం సాధించారు. తుదిశ్వాస వరకు ధర్మపురి శ్రీ లక్ష్మినర్సింహా స్వామి సాంస్కృతాంధ్ర డిగ్రీ కళాశాల పాలకవర్గ అధ్యక్షుడిగా కొనసాగారు. బుగ్గారం అసెంబ్లీ నియో జకవర్గం నుండి మూడుసార్లు శాసన సభకు ఎన్నికై రికార్డు సృష్టించారు. 1989 లో స్వర్గీయ రత్నాకర్ రావుకు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వడానికి నిరాకరించడం తో స్వతంత్ర్య అభ్యర్థిగా ఎన్నికల బరిలో దిగి ఘన విజయం సాధించారు. రాజేంద్ర నగర్‌లోని అప్పటి ఎన్.జి. రంగా విశ్వ విద్యాలయ పాలకవర్గ సభ్యులుగా ప్రభు త్వం పక్షాన రెండుమార్లు ఇజ్రాయిల్ దేశంలో పర్యటించి అక్కడి వ్యవసాయ విధానం, డ్రిప్ ఇరిగేషన్ సిస్టంలపై అధ్య యనం చేశారు. జగిత్యాల పంచాయితీ సమితి అధ్యక్షునిగా ఐదేళ్ల పదవీ కాలాన్ని పూర్తి చేసుకొన్న సందర్భంగా వీరి నీతి, నిజాయితీ, పారదర్శక పాలనకు ప్రతి ఫలంగా సర్పంచ్‌లంతా కలిసి ఫియట్ కారును బహుకరించిన సందర్భంగా స్వర్గీయ రత్నాకర్ రావు సర్పంచ్‌లతో కారైతే కొనిచ్చారు కాని దానిలో రేపటి నుండి పెట్రోలు ఎలా పోసుకోవాలని చమత్కరించారు. వారి నిజాయితి, నైతి కత వీరి చమత్కారంలో దాగి ఉందన్నది నిర్వివాదాంశం.

రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల లోను స్వర్గీయ రత్నాకర్ రావు ముఖ్య భూమిక పోషించారు. పి.సి.సి. కార్య నిర్వాహక కార్యదర్శిగా, ఏ.ఐ.సి.సి. సభ్యులుగా పార్టీ వ్యవహారాలలో చురుకైన పాత్ర పోషించి పార్టీ పటిష్టతకు అలు పెరుగని కృషి చేశారు. కరీంనగర్ పార్ల మెంటు సభ్యులుగా విజయం సాధిం చిన అతిరథ మహారథులు స్వర్గీయ రమా పతి రావు, జువ్వాడి చొక్కారావులతో పాటు శ్రీ మెన్నేని సత్యనారాయణ రావు ల విజయంలోను రత్నాకర్‌రావు పోషిం చిన పాత్ర అనిర్వచనీయం.

**ఆడి తప్పలేదు - పలికి బొంకలేదు:** ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే వ్యక్తి త్వం స్వర్గీయ రత్నాకర్ రావు సొంతం. తన మనిషి అనుకుంటే చాలు వారికి రాజకీయ ఉన్నతినివ్వడానికి మడమ తిప్పేవారు కాదు. తాను అనుకొన్నది



సాధించడానికి ఎవ్వరినైనా ఒప్పించి, మెప్పించే నేర్పరితనం ఆయనలో కన్పించేది. తనను నమ్ముకొన్న వారిని అందలం ఎక్కించడంలో వీరిది అందెవేసిన చెయ్యి. శ్రీ కోండ్ర మల్లారెడ్డిని కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మెన్‌ను, డిసిసిబి బ్యాంకు ఛైర్మెన్‌గా శ్రీ కొండూరి రవీందర్ రావును, వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామి దేవస్థాన పాలక మండలి ఛైర్మెన్ శ్రీ ఆది శ్రీనివాస్‌ను, మార్క్‌ఫెడ్ ఛైర్మెన్‌గా శ్రీ పొన్నం ప్రభాకర్‌లను అందలం ఎక్కించిన ఘనత వీరికే దక్కుతుంది.

**దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులుగా...** దివంగత ముఖ్యమంత్రి డా॥ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి కేబినెట్‌లో 2007 ఏప్రిల్‌లో దేవాదాయ, ధర్మాదాయ శాఖామాత్యులుగా బాధ్యతలు స్వీకరించిన స్వర్గీయ రత్నాకర్ రావు ధర్మపురి పుణ్యక్షేత్రంలో భక్తుల సౌకర్యార్థం 32 గదుల నిర్మాణానికి అవసరమైన నిధులను తిరుమల తిరుపతి దేవస్థానం నుండి కోటి రూపాయలు, అన్నవరం, శ్రీశైలం, ద్వారకా తిరుమల, సింహాచలం, విజయవాడ కనకదుర్గ, భద్రాచలం, యాదగిరిగుట్ట ఆలయాల నిధుల నుండి 96 లక్షల రూపాయల విరాళాలను సాధించిన ఘనత వీరికే దక్కుతుంది. ధూపదీప నైవేద్యం పథకం క్రింద అప్పటి ఉమ్మడి రాష్ట్రంలో కడప జిల్లా మొదటి స్థానంలోను, కరీంనగర్ జిల్లా రెండవ స్థానంలో నిలిపేలా కృషి చేశారు. శాసనసభ్యునిగా సైతం వీరు జిల్లా అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. 2003లో గోదావరి పుష్కరాల సందర్భంగా అప్పటి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి శ్రీ చెన్నమనేని విద్యాసాగర్ రావును ఒప్పించి ధర్మపురి పుణ్యక్షేత్రంలో బి.ఎస్.ఎన్.ఎల్. సెల్ టవర్‌ను ఏర్పాటు చేయించారు. ధర్మపురి టెలిఫోన్ ఎక్ఛేంజీలో 30 ఛానెల్స్ స్థాయిని 90కి పెంచారు. 1991లో గోదావరి పుష్కరాలకు నిధులను మంజూరి చేయించి పావన గోదావరి తీరంలో ఘాట్ల నిర్మాణం, గోదావరి మాత విగ్రహ ఏర్పాటుకు కృషి చేశారు.

> సర్పంచ్‌లంతా కలిసి ఫియట్ కారును బహుకరించిన సందర్భంగా స్వర్గీయ రత్నాకర్ రావు సర్పంచ్‌లతో కార్లైతే కొనిచ్చారు కాని దానిలో రేపటి నుండి పెట్రోలు ఎలా పోసుకోవాలని చమత్కరించారు. వారి నిజాయితీ, నైతికత వీరి చమత్కారంలో దాగి ఉందన్నది నిర్వివాదాంశం.

**ఉమ్మడి రాష్ట్రంలో రికార్డు సాధించిన రత్నాకర్ రావు :** అప్పటి ముఖ్యమంత్రి డా॥ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిని ఒప్పించి ప్రతి మండల కేంద్రానికి ప్రభుత్వ జూనియర్ కళాశాలలను మంజూరి చేయించారు. ప్రత్యేకంగా బుగ్గారం నియోజకవర్గంలోని సారంగాపూర్ మండల కేంద్రం నైసర్గిక పరంగా గుట్టక్రింద భాగం పది గ్రామాలు, గుట్ట ఆవలివైపు 10 గ్రామాలున్నాయి. ఈ మండలంలోని ప్రజలు, ప్రజాప్రతినిధులు సారంగపూర్, బీర్‌పూర్‌లలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలను మంజూరి చేయించాలని ఒత్తిడి తెచ్చారు. దీంతో స్వర్గీయ రత్నాకర్ రావు ప్రజల ఒత్తిడిని అర్థం చేసుకొని పరిస్థితిని అప్పటి ముఖ్యమంత్రి వైఎస్సార్‌కు వివరించారు. పెద్దాయన కోరికను మన్నించిన వైఎస్ఆర్ రెండు జూనియర్ కళాశాలలను మంజూరి చేయాలని ఆదేశించారు. అయితే ఒకే మండలానికి రెండు కళాశాలలు మంజూరి చేయడం సాధ్యంకాదని, అందుకు నిబంధనలు ఒప్పుకోవని అధికారులు అప్పటి సిఎంకు చెప్పగా నథింగ్ డూయింగ్ పెద్దాయన అడిగారు ఇచ్చేయ్యాలి. ఇవ్వం



రాలు శ్రీమతి బత్తిని అరుణ, స్థానిక ప్రజా ప్రతినిధులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, బంధువులు పెద్ద ఎత్తున పాల్గొని స్వర్గీయ రత్నాకర్ రావుకు ఘన నివాళులర్పించారు.

స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు భౌతిక కాయానికి వారి పెద్ద కుమారుడు శ్రీ జె. నర్సింగరావు నిప్పంటించారు. ధర్మపురి ఆలయ వేద పండితులు బొజ్జ రమేష్‌శర్మ, అపరకర్మ నిర్వహణలో అగ్రగణ్యుడు శ్రీ సంగనబట్ల కిషోర్ శర్మ వేద మంత్రోచ్ఛారణల మధ్య హిందు సంప్రదాయం ప్రకారం అంత్యక్రియల కార్యక్రమం ముగిసింది. అంతకుముందు పోలీసులు స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావుకు గౌరవ వందనం సమర్పించి గాలిలోకి కాల్పులు జరిపి శ్రద్ధాంజలి ఘటించారు.

డంటూ అధికారులను ఆదేశించారు. దీంతో రెండు కళాశాలలను ప్రభుత్వం మంజూరి చేసింది. 1980లో ధర్మపురి పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటుకోసం నిబంధనల మేరకు ప్రభుత్వానికి కార్పస్ ఫండ్ చెల్లించాల్సి ఉండేది. దీంతో రత్నాకర్ రావు ధర్మపురి వాసులు, వర్తక, వాణిజ్యవేత్తలు, విద్యాభిమానులు, దాతల నుండి విరాళాలు సేకరించారు. ఈ డబ్బును జగిత్యాలలోని బ్యాంకులో రత్నాకర్ రావు పేరిట ఖాతా తెరిచి జమ చేశారు. దీంతో ప్రభుత్వానికి కార్పస్‌ఫండ్ చెల్లించి కళాశాలను ఏర్పాటు చేయించారు. దాదాపు 15 ఏళ్ళ తర్వాత బ్యాంకు అధికారులు స్వర్గీయ రత్నాకర్ రావును కలిసి మీ ఖాతాలో లావాదేవీలు జరగడం లేదు. అందులో వేలాది రూపాయలు ఉన్నాయని తెలిపారట. దీంతో ఆయన నాకు బ్యాంకులో ఎలాంటి ఖాతాలు లేవని ఖాతా తెరిచిన తేదీని తెలుసుకొని ఒహో ఆ డబ్బా! అది ప్రజలు విరాళాలుగా ఇచ్చినవని తెలిపి ఆ డబ్బును ప్రభుత్వానికి కార్పస్‌ఫండ్‌గా చెల్లించి ధర్మపురిలోని బాలికల ఉన్నత పాఠశాలను అప్‌గ్రేడ్ చేయించిన ఘనత వారికే దక్కుతుంది. ఈ సంఘటన వారి నిజాయితీని ప్రతిబింబిస్తుంది.

**రత్నాకరునికి కన్నీటి వీడ్కోలు.. అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు:** జన హృదయనేత జువ్వాడి రత్నాకర్ రావు అంత్యక్రియలను ప్రభుత్వం అధికారిక లాంఛనాలతో నిర్వహించింది. ఈ కార్యక్రమంలో దివంగత నేతను కడసారి చూసేందుకు జనం తండోపతండాలుగా తరలి వచ్చారు. వీరి అంత్యక్రియలను రాష్ట్ర మంత్రులు శ్రీ తన్నీరు హరీష్ రావు,శ్రీ ఈటెల రాజేందర్, శ్రీ కొప్పుల ఈశ్వర్, శాసన మండలి సభ్యులు శ్రీ తాటిపర్తి జీవన్ రెడ్డి, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు శ్రీ బోయినపల్లి వినోద్ కుమార్, శాసనసభ్యులు శ్రీ కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, శ్రీ మకునూరు సంజయ్ కుమార్‌లతో పాటు మాజీ శాసనసభ్యులు శ్రీ కటకం మృత్యుంజయం, శ్రీ సుద్దాల దేవయ్య, శ్రీ సత్యనారాయణ గౌడ్, ఆర్థిక సంఘం ఛైర్మెన్ శ్రీ రాజేశం గౌడ్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిషత్ మాజీ ఛైర్మెన్ శ్రీ అద్లూరి లక్ష్మన్ కుమార్, శ్రీమతి తుల ఉమ, పెద్దపల్లి జెడ్‌పి ఛైర్మెన్ శ్రీ పుట్ట మధు, ధర్మపురి మున్సిపల్ ఛైర్‌పర్సన్ శ్రీమతి సంగి సత్యమ్మ,మండల జెడ్‌పిటిసి సభ్యు

**జువ్వాడి రత్నాకర్ రావు మరణం జిల్లా ప్రజలకు తీరని లోటు:** స్వర్గీయ జువ్వాడి రత్నాకర్‌రావు మరణంతో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలు పెద్ద దిక్కును కోల్పోయారని ఐవా అధ్యక్షులు, శాసన మండలి సభ్యులు శ్రీ తానిపర్తి భానుప్రసాద్‌రావు, ప్రధాన కార్యదర్శి శ్రీ పూస్కూరు శ్రీకాంత్ రావు, కోశాధికారి శ్రీ తన్నీరు బాపూ రావు, మాజీ ఉపాధ్యక్షులు శ్రీ జువ్వాడి దేవీప్రసాద్. ఐవా కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీ నీలగిరి వెంకటేశ్వర్ రావు, కార్యవర్గసభ్యులు శ్రీ జువ్వాడి అశోక్ కుమార్ రావులు అన్నారు. వారి మరణం పట్ల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని తెలిపారు. స్వర్గీయ రత్నాకర్ రావు మరణం పట్ల 'ఐవా' కార్యవర్గం, కరీంనగర్ పద్మనాయక వెలమ సంఘం తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసింది. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని వ్యక్తం చేసింది. •




# గ్రంథావిష్కరణ - గ్రంథసమీక్ష

- డా॥ కరిమిండ్ల లావణ్య

'హిస్టరీ ఆఫ్ తెలుగు కింగ్‌డమ్ ఆఫ్ రాచకొండ & దేవరకొండ' గ్రంథాన్ని డా॥ పేరాల సుధాకర్ రావు వ్రాశారు. ఈ గ్రంథావిష్కరణ సభలు మార్చి ఒకటవ తేదీ, 2020 మొదలుకొని ఎనిమిదవ తేదీ వరకు హైదరాబాద్ రవీంద్ర భారతిలో, దేవరకొండలో, జగిత్యాలలో, వరంగల్‌లో జరిగాయి. ఆయా జిల్లాల్లో ఉన్న వెలమ అసోసియేషన్ ఆధ్వర్యం లోను, రవీంద్రభారతిలో అఖిల భారత వెలమ సంఘం ఆధ్వర్యంలోను గ్రంథా విష్కరణ సభలు జరిగాయి.

డా॥ పేరాల సుధాకర్ రావు వృత్తి రీత్యా డాక్టర్. ప్రవృతి రీత్యా ప్రపంచ భారత దేశం చరిత్రను అధ్యయనం చేస్తూ, తాను పుట్టిన జాతికి కూడా పాలనా చరిత్ర ఉన్నదని చరిత్ర అధ్యయనంలో భాగంగా తెలుసుకొని "హిస్టరీ ఆఫ్ తెలుగు కింగ్ డమ్ ఆఫ్ రాచకొండ & దేవరకొండ" గ్రంథాన్ని వ్రాశారు. అమెరికాలో ఉంటున్నప్పటికీ తాను పుట్టిన గడ్డను మరవకుండా తాను పుట్టిన వంశ చరిత్రను మరువకుండా చారిత్రక గ్రంథాన్ని వీరు వ్రాశారు. పద్మనాయక చరిత్రపై ఇప్పటికీ పాలనాపరమైన అంశాలతో సాంఘిక, రాజకీయ సాంస్కృతిక నేపథ్యాలతో చరిత్ర పుస్తకాలొచ్చాయి. వాటికీ ఈ గ్రంథానికి ఉన్న తేడా ఒక్కటే ఇందులో గోత్ర వంశ చరిత్రలున్నాయి.

గ్రంథకర్తను గురించి రెండు వాక్యాలు చెప్పదలచినపుడు వారి ప్రస్తావన ఇది.

Dr. Perala Sudhakar Rao graduated from Kakatiya Medical College, Warangal in 1966 and completed post graduation training in General Surgery in York in 1972. He completed Fellowship in Cancer Surgery from Roswell Park Cancer Institute in 1973. He is a Fellow of American College of Surgeons and Fellow of Royal College of Surgeons (C) and practiced general and cancer surgery in Buffalo, NY for 36 years and retired in 2010.

He had a passion for history from childhood and pursued his passion again from 1990, learning about the cultures and histories of all the continents of the world. In early 1990s got acquainted wtih late Sri Kotagiri Venkata Narasimha Satyanarayana Rao (Kotagiri Buchinayana), who wrote "Padmanayaka Charitra" in 1981. Impressed with his collection of rare manuscripts, he sponsored the publication of "Padmanayaka Vyjayanti" in 1994. He had two of his own medical articles published in medical journals of United



States in early 1970s and had few historical essays published in "Velma Vyjayanti" with in past decade.

Dr. Sudhakar Rao held responsible positions as the staff president of one of the hospitals in Buffalo, New York, served on the economics committee of Erie Country Medical Society, established Telugu Association of Buffalo and served as president of India Association Buffalo, all in 1990s. Also he served as the Joint Secretary of American Telugu Association, besides being on its Board of Trustees for several years in 1990s and later. Currently he lives in West Palm Beach, Florida with his wife Dr. Padmavathi. Golf and Tennis are his other hobbies.

గ్రంథకర్త తాతగారైన పేరాల వెంకట్రావుగారికి అంకితమిచ్చిన ఈ గ్రంథంపై అభిప్రాయం చెప్పినవారు అఖిల భారత వెలమ సంఘం అధ్యక్షులు, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శ్రీ తానిపర్తి భానుప్రసాద్ రావు. ముందుమాట మాజీ వైస్ ఛాన్సలర్ ఆఫ్ ఉస్మానియా యూనివర్సిటీ ఆచార్య శ్రీ తక్కళపల్లి తిరుపతి రావు వ్రాశారు. శ్రీ తానిపర్తి భానుప్రసాద్ రావు ఈ విధంగా గ్రంథం చరిత్రలో నిలుస్తుందని అన్నారు. "The work is glimpse of history and achievements of Padmanayaka Leaders who played a significant role in the dynasties who ruled South India of parts of it in pre in post - Kakatiya Period".

ఆచార్య శ్రీ తక్కళపల్లి తిరుపతి రావు ముందుమాట రాస్తూ ఇలా అన్నారు. "The author has made a great effort to collect information from various sources such as manuscripts, inscriptions, literacy sources, and various family traditions completed by literary figures. The unique feature of the work is that the author visited number of places where the sources are available and interacted with the persons who rendered yeoman service to the cause. He made his best efforts to collect the data available in bits and pieces".

గ్రంథ రచయిత తన రచనకు మొట్ట మొదటి ఆధార గ్రంథంగా కోటగిరి బుచ్చినాయన వ్రాసిన పద్మనాయక చరిత్రను అభివర్ణించారు. బి.ఎస్.శాస్త్రిగారి రేచర్ల పద్మనాయకులు, డా॥ చెన్నమనేని పద్మ గారి పద్మనాయకుల చరిత్ర, ప్రొఫెసర్ నీలకంఠశాస్త్రి గారి హిస్టరీ ఆఫ్ సౌత్ ఇండియా, ఇంకా చరిత్ర గ్రంథాలతో పాటు మెకాంజీ సేకరించిన రాత ప్రతులు, శాసనాలు, పద్మనాయకులు పాలించిన ప్రాంతాల్లో ఉన్న కోటలు, దుర్గాలు, సంస్కృత, తెలుగు సాహిత్యాలు ఈ గ్రంథ రచనకు తోడ్పడ్డాయన్నారు.

కాకతీయుల పరిపాలనలో ముఖ్యమైన పదవులను అలంకరించిన పద్మనాయకులు వారి పాలనానంతరం పద్మనాయకులు తమ సామ్రాజ్యాన్ని నెలకొల్పారు. పద్మనాయకులు 9,10 శతాబ్దాల్లో పాలన చేసిన పాండ్యులు, చోళులు, రాష్ట్రకూటులు, చాళుక్యుల దగ్గర సైన్యాధికారులుగా, సేనాధిపతులుగా కర్తవ్యాలను నిర్వర్తించారు.వీరంతా మల్యాల, విరియాల, రేచర్ల, పైశాల, విప్పర్ల వంశాలకు చెందినవారు.

మల్యాల పేరుతో నేడు ఉన్న ప్రాంతం




కరీంనగర్ జిల్లాలో ఉన్నది. మల్యాల వంశస్థుల గురించి వరంగల్ జిల్లాలో కొండపర్తి, నాగర్‌కర్నూలు తాలూకాలోని వద్దమాను, మహబూబ్‌నగర్ తాలూకా లోని భూత్పూర్ ప్రాంతాల్లో లభించిన శాసనాల్లో ప్రస్తావనలున్నాయి. వీరు గణపతిదేవుని పాలనాకాలంలో, రుద్రమదేవి కాలంలో సైన్యాధిపతులుగా ఉన్నారని డా॥ పేరాల సుధాకర్ రావు మల్యాల వంశ నేపథ్యం వివరించారు. విరియాల వంశం రాష్ట్రకూటుల కాలం నుండి సేనాధిపతులుగా వారి ధైర్యసాహసాలను ప్రదర్శించి,యుద్ధ విజయాలనొందారని రచయిత చారిత్రకాధారాలను చూపించారు. విరియాల ఎర్రన భార్య కామసాని తన మాన్యపు భూమిని ఇవ్వమని కాకతీయ రాజును కోరగా – ప్రస్తుత వరంగల్ జిల్లాలోని గూడూరు, రేబర్తి, ల్యాబర్తి ప్రాంతాలను ఇచ్చినట్లుగా రచయిత చెప్పారు.

విప్పర్ల బసవ దండనాయకుడు రుద్రమదేవికి చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్‌గా పనిచేశాడని, విప్పర్ల వంశస్థుడైన అశ్వారావు పేరుపై అశ్వరావుపేట వెలసిందని రచయిత చెప్పారు. రేచర్ల రుద్రసేనాని కాలంలోనే రామప్ప దేవాలయం కట్టించబడిందనేది చారిత్రక సత్యం. ఒక పేరుపై దేవాలయం కట్టించడం అరుదైన విషయం.రేచర్ల కుటుంబ చరిత్రను పద్మనాయక వైజయంతి, పద్మనాయకుల చరిత్ర గ్రంథాలసహాయంతో కొంత సేకరించినట్లుగా రచయిత చెప్పుకున్నారు.

భేతాళనాయుడు, ప్రసాదిత్యనాయుడు, వెన్నమనాయుడు, ఎర్రదాచనాయుడు, సింగమనాయుడు పాలించిన పాలనాంశాలను రచయిత ఈ గ్రంథంలో చేర్చారు. ముసునూరి ప్రోలయనాయుడు, కాపయ నాయకులు పాలన శౌర్యప్రతాపాలను, ప్రాంత వైశిష్ట్యతలను రచయిత కూలంకషంగా చర్చించారు. అనపోతనాయకుని–1 తండ్రి సింగమనాయకుడు–1 ప్రారంభించిన రాచకొండ, దేవరకొండ కోటలు అనపోతనాయకుడు పూర్తిచేశాడు. ఆ కోట ప్రాశస్త్య వైభవాలను, చారిత్రక నేపథ్యాలను శ్రీ సుధాకర్ రావు వివరించడంతో పాటు చిత్రపటాలను కూడా జతపరిచారు. వారి కాలంలో వచ్చిన సంస్కృత సాహిత్య రచనలు, తెలుగు సాహిత్య రచనల ప్రస్తావనలు చేసి సాహిత్య సేవాతత్పరులు పద్మనాయకులని శ్రీ సుధాకర్ రావు చెప్పారు.

నాటి పద్మనాయకుల పాలనలో కట్టించిన కట్టడాలు, తవ్వించిన చెరువులు, బావులు, దేవాలయ కట్టడాలు, కోటలు, నీటి రిజర్వాయర్లు, ద్వారాలు, ప్రజల సంక్షేమ కార్యక్రమాలు నేటి పాలనలో జరుగుతున్న అభివృద్ధికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయి. రుద్రధర్మ నాయకుడు పాలించిన నర్సంపేట, ములుగు, పరకాల, ఏదులాపురం, గురజాల తదితర ప్రాంతాలు చారిత్రక చిహ్నాలుగా నిలుస్తున్నాయి.

దేవరకొండను పాలించిన సింగమనాయకుని నుంచి లింగమనాయుడు–2 వరకు పరిపాలనా విశేషాలను రచయిత కన్నులకు కట్టినట్లు వివరించారు. నాలుగవ అధ్యాయంలో రేచర్ల వంశ పాలకుల పాలనాంశాలను విశ్లేషించారు. రెవెన్యూ విధానాలు, చెరువులపై కట్టించిన డ్యాంలు, కాలువల తవ్వకాలు, బావుల తవ్వకాలు, ప్రాజెక్టుల నిర్మాణాలు, గ్రామ కమిటీల విధులు, మిలిటరీ ఆర్గనైజేషన్స్, ప్రధాని చేసిన పనులు, (చీఫ్ మినిస్టర్) కోటల నిర్మాణాలు, కోర్టులు, శిక్షలు, విద్య, వృత్తి కులాలు, ఆర్థిక విధానాలు, సంస్కృతి సంప్రదాయాలు, పండుగలు, జాతరలు, వస్త్రధారణ పద్ధతులు, ఆహార పద్ధతులు, కళలు, సాహిత్యం, నాటకాలు, అంగడి తదితర ప్రజా సంక్షేమ కార్యక్రమాలను రచయిత వివరించారు.

ఆరవ అధ్యాయంలో పద్మనాయకుల గోత్ర విశేషాలను వివరించారు. రేచర్ల పద్మనాయకుల బిరుదావళిని ఆచార్య తంగెడ కిషన్‌రావు గారి సహాయంతో రచించినట్లుగా రచయిత గ్రంథంలో చూపించారు. రికార్డు చేయబడ్డ వ్రాత ప్రతులు, శాసనాలు దివాకర్ రావు గారి సహాయంతో సేకరించినట్లు రచయిత గ్రంథంలో ప్రకటించారు. పద్మనాయకులు పాలించిన సంస్థానాలైన వెంకటగిరి, జటప్రోలు, పిఠాపురం, బొబ్బిలి,



తిరువూరు, మైలవరం, పానుగల్లు పాలనాంశాలను రచయిత సూక్ష్మంగా చెప్పారు. జాతరల్లో భాగంగా కొలిచే దేవతల్లో బల్మూరి కొండలరాయుడి శౌర్యప్రతాపాన్ని ఒగ్గు కథల్లో నేడు చెబుతున్నారని అందమైన ముఖచిత్రం, కోటల రంగుల చిత్రపటాలతో చరిత ప్రింటర్స్‌లో ప్రచురణ పొందిన "హిస్టరీ ఆఫ్ తెలుగు కింగ్‌డమ్స్ ఆఫ్ రాచకొండ & దేవరకొండ" గ్రంథం రచయిత వద్ద అమెరికాలోనూ, అఖిల భారత వెలమ సంఘం హైదరాబాద్‌లోనూ, అన్ని పుస్తక విక్రయ కేంద్రాల్లో, నవోదయ బుక్ స్టోర్స్‌లో, నవచేతన బుక్‌హౌస్‌లోను లభ్యమవుతుంది.

రవీంద్రభారతిలో జరిగిన ఈ గ్రంథావిష్కరణలో పాల్గొన్న ముఖ్య అతిథి ఉపాధ్యక్షులు, రాష్ట్ర ప్రణాళిక సంఘం శ్రీ బోయినిపల్లి వినోద్‌కుమార్ గ్రంథ ప్రాముఖ్యతను చెబుతూ, నేడు పద్మనాయకులపాలనలో జరుగుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రాజెక్టుల నిర్మాణాలను గ్రంథస్థం చేయాల్సిన అవసరం ఉందన్నారు. గ్రంథావిష్కర్త రాష్ట్ర ప్రభుత్వ గౌరవ సలహాదారు డా॥ కె.వి. రమణాచారి తెలంగాణ చరిత్రలో ప్రముఖ పాలనా వ్యవస్థ కలిగినది పద్మనాయకుల చరిత్ర అన్నారు. గ్రంథంపై ప్రసంగించిన డా॥ పేరాల సుధాకర్ రావు గ్రంథకర్తగా తన అనుభవాలను వివరించారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి (రిటైర్డు) శ్రీ వి. భాస్కర్ రావు తాను పుట్టి, పెరిగిన దేవరకొండ చరిత్ర గ్రంథస్థమైనందుకు సంతోషంగా ఉందని, భావి తరాలకు ఇది దిక్సూచిగా నిలుస్తుందన్నారు. సంచాలకులు, భాషా సాంస్కృతిక శాఖ శ్రీ మామిడి హరికృష్ణ మాట్లాడుతూ తెలంగాణలోని ప్రాంత, గ్రామ ప్రాచుర్యాలు ఈ గ్రంథంలో తెలుపబడ్డాయన్నారు.

అఖిల భారత వెలమ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ పూస్కూరు శ్రీకాంత్ రావు మాట్లాడుతూ.. అన్ని గ్రంథాలయాల్లో ఈ గ్రంథం ఉండాలని, విద్యార్థులకు, పరిశోధకులకు అవసరమైన గ్రంథమిదని అన్నారు. సభాధ్యక్షత వహించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శ్రీ తానిపర్తి భానుప్రసాద్ రావు మాట్లాడుతూ.. చరిత్రను మరుస్తున్న నేటి తరానికి ఈ గ్రంథం ఉపయుక్తంగా ఉంటుందన్నారు. ఇంగ్లీషులో ప్రచురించడం వల్ల ప్రపంచ దేశాల్లో ఉన్న వారంతా చదువుకోవడానికి వీలవుతుందన్నారు.

గ్రంథావిష్కరణ సభలకు మూలకారకులు ఆచార్య తక్కళపల్లి తిరుపతి రావు. వీరు ఉస్మానియా యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్. అమెరికాలో ఉన్న డా॥ పేరాల సుధాకర్ రావు గారికి తగిన పుస్తక సామగ్రిని చేర్చడం నుంచి, గ్రంథం సమాజంలోకి వచ్చేంత వరకు మూలకారకులు, ప్రేరకులు వీరే. వీరికి తోడుగా ఆచార్య శ్రీ తంగెడ కిషన్‌రావున్నారు. వీరు ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని తెలుగు శాఖ అధ్యక్షులుగా పనిచేశారు. వీరితో పాటు 'వానా' ప్రతినిధి శ్రీ రాజాచంద్ర రంగినేని, ఐవా కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీ నీలగిరి వెంకటేశ్వర్ రావు, శ్రీశైలం వెలమ చౌల్ట్రీ సబ్ కమిటీ ఛైర్మెన్ శ్రీ పానుగోటి జనార్దన్ రావులతో పాటు పెద్ద సంఖ్యలో వెలమ బంధువులు హాజరయ్యారు.

"హిస్టరీ ఆఫ్ తెలుగు కింగ్‌డమ్స్ ఆఫ్ రాచకొండ&దేవరకొండ" గ్రంథం విద్యార్థులకు, అధ్యాపకులకు కరదీపికగా, పరిశోధకులకు ప్రామాణికంగా చరిత్రకారులకు ఉపయుక్తంగా ఉంటుందని చెప్పడం సముచితం.



# ఇకనైనా మారుదాం - ఆదర్శంగా ఉందాం..!



రేమద్దుల దివాకర్‌రావు
ఫోన్: 9391372407

తాతలు, తండ్రులు, మనం. పూర్వపు రోజులు తలుచుకుంటే మన పూర్వీకుల జీవన స్థితిగతులు, వృత్తిధర్మం, కుటుంబ వ్యవహారాలు ఏ విధంగా ఉండేవి ఇప్పటికీ జ్ఞప్తికి తెచ్చుకోవచ్చు. ఆనాడు తాము నమ్ముకున్న వృత్తికి ప్రాధాన్యత నిచ్చేవారు. కుటుంబ పోషణలో ఆదాయాన్ని బట్టి ఖర్చుల కనుగుణంగా నడుచుకునేవారు.

దశాబ్దాలు గడుస్తున్న కొలది మన జీవన సరళిలో చోటు చేసుకున్న కొత్త కొత్త పరిచయాలు, ప్రయాణాలు, అలవాట్లు అన్ని కలిపి అదే సుఖజీవనం అని అనుకోవడం జరిగింది. ఫలితంగా పిల్లలు జన్మించినప్పటి నుంచి పెళ్ళిళ్ళ వరకు అన్ని పెద్ద ఉత్సవాలే. ఏ చిన్న వేడుకనైనా పెద్ద ఉత్సవం చేస్తూ లక్షల ధనాన్ని వందల్లా ఖర్చు పెడుతున్నారు. ఫంక్షన్ హాల్‌కు, డెకరేషన్స్‌కు 10 లక్షలు అంటే ఓకే చెబుతున్నారు. ఆ తర్వాత రెండు రోజులకే వాడుకానీ, వీడుకాని నీ పేరు కూడా గుర్తు పెట్టుకోరు. అదే అందులో నుండి 2 లక్షలు మిగిల్చి మీ క్రింద పనిచేసే ఉద్యోగులకు ఆ ఉత్సవం పేరిట బోనస్‌గా ఇచ్చి చూడండి. వాళ్లు జీవితకాలం మిమ్మల్ని తలచుకుంటారు.

ఈ రోజుల్లో ఉన్నవారితో లేనివారూ ఖర్చుల్లో పోటీ పడుతున్నారు. ఫంక్షన్ హాల్స్, డెకరేషన్స్, ఫుడ్... మూడు గంటల పెళ్ళికి 30 లక్షలు అంటున్నారు. అంతా కాంట్రాక్ట్ పద్ధతి. వంటల దగ్గరగాని, వడ్డించే దగ్గర గాని మన వాళ్ళ అవసరం ఉండదు. పెళ్ళివాళ్ళను కూడా ప్రేమతో భోజనం గురించి అడిగే అవసరం ఉండదు. తెలిసిన వారూ, తెలియని వారూ ఎవరువచ్చినా సరే సంఖ్య వేలల్లో ఉందా లేదా? అన్ని రుచి చూడకపోయినా మెనూ (ఆహార పదార్థాల జాబిత)లో సంఖ్య వంద దాటిందా లేదా? ఇదే ముఖ్యం. అన్నం పరబ్రహ్మ స్వరూపం అని ఊరికే అనలేదు. దానికో అర్థం పరమార్థం ఉంది. దైవంగా భావించే దాన్ని వృథా చేయడం మంచిది కాదు. అయితే భుజించే పదార్థం ఏదైనా అన్నం క్రిందనే పరిగణించబడుతుంది. ఫంక్షన్స్‌లో ఆహార పదార్థాలు ఎంత వృథా అవుతున్నది మాత్రం ఎవరూ ఆలోచించరు. గొప్పగా చెప్పబడే పెళ్ళిల్లు, విందు భోజనాల్లో కనీసం 15-20 శాతం ఆహారం వృథా చేయబడుతుందని ఒక సర్వే సంస్థ తేల్చింది. ఆహారాన్ని వృథా చేయడం అపచారమే కాక ఎంతో మంది అన్నానికి నోచుకోని పేదవాళ్ళున్న ఈ దేశంలో నేరం కూడా. నిజానికి ఆహారాన్ని నిలబడి భుజించరాదని శాస్త్రం చెబుతుంది. దాన్ని గాలికి వదిలేసి కూర్చుని భుజించే అవకాశం లేకుండా చేశారు. కారణం సంఖ్య పెరిగిపోవడంతో వసతులు సమకూర్చ లేకపోవడం. కాబట్టి ప్లేట్స్ పట్టుకొని లైన్స్‌లో నిలబడడం, మధ్యలో మరో సారి వెళ్ళాలంటే ఎక్కడ పక్కవాడిది అంటుతుందోనన్న అనుమానంతో ఆచితూచి అడుగేయాల్సిన పరిస్థితి.

కరోనా సమయంలో లిమిటెడ్ సంఖ్యలోనే శుభకార్యాలు జరుపుకోవాలని ప్రభుత్వాలు ఆదేశించినట్లు భవిష్యత్తులో కూడా పరిమిత సంఖ్యను నిర్ణయించి చట్టం తీసుకువస్తే అందరికీ ఆమోదయోగ్యంగా ఉంటుంది. సంఖ్యను తగ్గించుకున్నట్లయితే వచ్చిన బంధువులకు టేబుల్స్ వేయించి కూర్చోబెట్టి కేవలం 10-12 వరకు రుచికరమైన పదార్థాలతో భోజనాలు పెట్టి తృప్తి పరిచి పంపించవచ్చు. వేడుక ఘనంగా చేయడమంటే అతిగా ఖర్చు కనిపింపచేసి ఆర్భాటాలు చూపెట్టి, రావాల్సిన నాయకులు వచ్చారు. అంతకంటే ఏం కావాలి అనుకోవడం కాదు. మిమ్మల్ని మీ కుటుంబ సభ్యులను గుర్తెరిగిన వారు మీరు ప్రేమతో పలుకరిస్తారని ఆశతో వస్తే.. కనీసం పలుకరింపుకు నోచుకోకుండా వెళ్ళే పరిస్థితి ఉండకూడదని అనుకోవాలి. ఒక్కోసారి వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించే సమయంలో ఎదుటివారిని వదిలేసి తర్వాత ముఖ్యమైన వారు ఎవరు వస్తున్నారా అని చూపు మరల్చిన వారిని గమనించేవారూ లేకపోలేదు. అదే సంఖ్య తక్కువున్నట్లయితే ఇలాంటి పొరపాట్లకు అవకాశం ఉండదు. ఈ మధ్యకాలంలో జరగాల్సిన పెళ్ళి గురించిన చర్చ వచ్చినప్పుడు ఖర్చులో 10 లక్షలు మిగులినందుకు పెళ్ళి కుమార్తెకు మరో 20 తులాల బంగారం కానుకగా ఇచ్చేందుకు నిర్ణయించబడినట్లు తెలిసింది. ఒకరకంగా ఇది శుభవార్తే కదా..!

కరోనా వచ్చింది. లాక్‌డౌన్ తెచ్చింది. ఈ లాక్‌డౌన్ వల్ల తెలిసిందేంటంటే "మనిషి సమాజంలో సాధారణ గౌరవాన్ని పొందుతూ జీవించడానికయ్యే ఖర్చు చాలా తక్కువ, కాని తన లైఫ్‌స్టైల్ ఎదుటివారికి చూపెట్టడానికి చేసే ఖర్చే ఎక్కువ" సింప్లిసిటీని నమ్ముకొని పెద్ద పేరుగాంచిన మహామహులెందరో చరిత్రలో నిలిచారు. అటువంటి వారిని ఆదర్శంగా తీసుకొనకపోయినా గుర్తుచేసుకుంటూ గడపడం మంచిది.

*"సర్వే జనాః సుఖినోః భవంతు"*

### కరీంనగర్ చల్మెడ వైద్య విజ్ఞాన ఆసుపత్రిలో...

# కరోనా నిర్ధారణ ల్యాబ్ ప్రారంభం



జూన్ 29వ తారీఖున తెలంగాణ రాష్ట్రంలో (హైదరాబాద్ మినహా) తెలంగాణ ప్రయివేట్ ఆసుపత్రులలో మొట్ట మొదటిగా కరీంనగర్ బొమ్మకల్‌లోని చల్మెడ ఆనంద్ రావు హాస్పిటల్‌లో 40 లక్షలతో కోవిడ్-19 కరోనా వైరస్ నిర్ధారణ ముఖ్యమైన పరీక్షలు నిర్వహించడానికి అన్ని వసతులతో రివర్స్ ట్రాన్స్‌కిప్షన్ పాలిమరేజ్ చైన్ రియాక్షన్ ల్యాబ్ ఏర్పాటు చేశారు. ఈ హాస్పిటల్‌ను కలెక్టర్ శ్రీ శశాంక, మున్సిపల్ కమీషనర్ క్రాంతి, ఐవా మాజీ అధ్యక్షులు, సంస్థ ఛైర్మెన్ శ్రీ చల్మెడ లక్ష్మినర్సింహా రావు కలిసి ప్రారంభించారు. తర్వాత ల్యాబ్‌ను పరిశీలించిన కలెక్టర్ ప్రసంగిస్తూ ఉత్తర తెలంగాణలోనే మొట్టమొదటి సారిగా అన్ని అనుమతులతో ఈ కరోనా నిర్ధారణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖ ఇచ్చిన ఆదేశాలు, అనుమతులు, నిబంధనలకు లోబడి ఈ ల్యాబ్‌ను నిర్వహిస్తారని తెలిపారు. ప్రజలకు కరోనా కేంద్రాన్ని త్వరితగతిన అందుబాటులోకి తెచ్చిన హాస్పిటల్ ఛైర్మెన్ శ్రీ చల్మెడ లక్ష్మినర్సింహా రావు అభినందనలు తెలిపారు. ఇంతకుముందు హాస్పిటల్‌లో క్వారంటైన్ నిర్వహించడానికి అవకాశం కల్పించారని, కేవలం కరీంనగర్ జిల్లాకే కాకుండా చుట్టుప్రక్కల జిల్లాల ప్రజలకు హాస్పిటల్‌లో ఆరోగ్యసేవలు అందిస్తూ, సామాన్య ప్రజలకందుబాటులో ఉంటున్న సంస్థ నిర్వాహకులు, సిబ్బందికి కలెక్టర్ కృతజ్ఞతలు తెలియజేశారు.

కెయిమ్స్ ఛైర్మెన్ శ్రీ చల్మెడ లక్ష్మినర్సింహా రావు మాట్లాడుతూ కరోనా మహమ్మారి వ్యాధి తీవ్రమవుతున్న నేపథ్యంలో ప్రభుత్వానికి సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. 2009లో డెంగ్యూ వ్యాధి విజృంభించిన సమయంలో ప్రత్యేక ల్యాబ్‌ను ఏర్పాటు చేసి సేవలందించామన్నారు. వారంలో 20 వేల మంది డెంగ్యూ బాధితులకు చికిత్స చేశామని చెప్పారు. ప్రస్తుతం కరోనా విపత్కర పరిస్థితులలో వైద్యశాలలో 80 మందిని ఐసోలేషన్ వార్డులో ఉంచి చికిత్స అందించామన్నారు. ప్రత్యేక వార్డును ఏర్పాటు చేసి 214 మందికి సరిపడు వెంటిలేషన్ సౌకర్యం కల్పించామన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరల ప్రకారం రోజుకు 160 మందికి కోవిడ్-19 పరీక్షలు జులై 2వ తారీఖు నుండి నిర్వహిస్తామని తెలిపారు. సుమారు 6 నుండి 8 గంటల్లో ఈ కోవిడ్-19 టెస్ట్ ఫలితం వస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు ఆసుపత్రిలో 214 పడకలకు ఆక్సిజన్ సరఫరాకు ఏర్పాట్లు చేశామని ప్రభుత్వం పంపించే పాజిటీవ్ కేసులను ఉచితంగా చూస్తామన్నారు. ప్రభుత్వం నుండి పిపిఇ కిట్లు, మందులు వచ్చిన తర్వాత ఇన్ పేషెంట్లను తీసుకొని సేవలందిస్తామన్నారు.

– సేకరణ: జువ్వాడి అశోక్ కుమార్ రావు
కార్యవర్గ సభ్యులు, ఐవా






# రామాంతపూర్‌లో... జువ్వాడి తెలంగాణ పిండి వంటకాలు

రామాంతపూర్ టి.వి. స్టూడియో ఎదురుగానున్న వీధిలో జువ్వాడి వారి తెలంగాణ పిండి వంటకాల 'స్టాల్'కు పిండి వంటకాల్లో ఎంతో అనుభవాన్ని గడించి పేరొందిన శ్రీమతి వంగపల్లి (సకినాల) సావిత్రమ్మ గారిచే 2020 జూన్ 11న ప్రారంభోత్సవం గావించ బడింది. నాచారంలో 'శ్రీదేవి తెలంగాణ పిండి వంటకాలు' పేరున ప్రాచుర్యాన్ని పొందిన సకినాల సావిత్రమ్మ ఈ జువ్వాడి స్టాల్‌ను ప్రారంభించి భవిష్యత్తులో ఇది కూడా అందరికీ రుచికరమైన ఫల హారాలు అందుబాటులో ఉంచి గొప్ప పేరొందాలని ఆకాంక్షించారు.

రుచికరమైన తెలంగాణ పిండి వంట కాలకు కరీంనగర్ జిల్లా పెట్టింది పేరు. అదే జిల్లాలోని ప్రస్తుతం జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం, తిమ్మాపూర్‌కు చెందిన శ్రీ జువ్వాడి అశోక్ కుమార్‌రావు గతంలో ఒక ప్రజాహిత సేవాసంస్థలో పనిచేసి ఎందరికో తన సహాయ సహకారాలు అందించి మెప్పు పొందారు. అయితే 'ఐవా'లో కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకో బడిన తర్వాత ఆ ఉద్యోగం వదులుకొని సంఘంలో చురుకైన వ్యక్తిగా తనకప్ప గించిన బాధ్యతలను నిర్వహిస్తూ, దానితో పాటు ముఖ్యంగా వివిధ ప్రాంతాల్లో నివసించే మనవారికి రుచికరమైన తెలంగాణ పిండివంటకాలు తాజాగా అందించాలన్న సదుద్ధేశంతో ఈ నిర్వహణ బాధ్యతను ఎన్నుకోవడం జరిగింది.

జువ్వాడి తెలంగాణ పిండి వంటకాల షాపువారు తెలంగాణ వాసులకు బాగా ఇష్టమైన సకినాలు, పల్లిగారెలు, పప్పు గారెలతోపాటు బెల్లంతో తయారు చేసిన తీపి పదార్థాలు మరియు సర్వ పిండి, ఉప్పుడు పిండి వంటకాలను తయారు చేస్తున్నారు. కరీంనగర్, ఆదిలాబాద్, వరంగల్ జిల్లా వాసులు ఈ సర్వపిండి, ఉప్పుడు పిండి వంటకాలను ఎక్కువగా ఇష్టపడతారని వారు జంట నగరాలలో ఎక్కువగా ఉన్నారని, వారికి ఈ రుచులు అందిస్తూ, నగరంలో మిగతా వారికి కూడా ఈ రుచులు చూపించాలని పిండి వంటకాలలో నిపుణులైన వంట వారిచే కోవిడ్-19 ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆరోగ్య నిబంధనలను పాటిస్తూ పిండి వంటకాలు తయారుచేయిస్తున్నామని యాజమాన్యం వారు చెప్పారు. ఈ పిండి వంటకాలు కావాల్సిన వారు వాట్సప్ లేదా మోబైల్ ద్వారా మినిమమ్ అయిదు కిలోలు ఆర్డర్ చేసిన వారికి హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాలలో డోర్ డెలివరీ చేస్తామన్నారు.

అలాగే విదేశాలలో ఉన్న మన తెలుగు వారికి ఆన్‌లైన్ బుకింగ్ ద్వారా సేవలందించడానికి ముఖ్యంగా అమెరికాలో మన తెలుగు వారి కోసం అక్కడ ఉన్న మన తెలుగువారి రెస్టారెంట్ యజమానులతో మాట్లాడి ఒప్పందం చేసుకున్నామని జువ్వాడి తెలంగాణ పిండి వంటకాల షాప్ నిర్వాహకులు తెలియజేశారు. ●

### 'ఐవా', 'వానా' సంయుక్తంగా నిర్వహించిన ...

# వాక్ ది టాక్ విత్ జెన్ - జెడ్



'ఐవా', వానా సంయుక్తంగా హిమాయత్‌నగర్‌లోని ఐవా ప్రాంగణంలో వాక్ ది టాక్ విత్ జెన్ - జెడ్ కార్యక్రమాన్ని మార్చి 1 ఆదివారం ఉదయం 9:30 గంటలకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెవిఆర్ బాలుర, జెబి బాలికల వసతి గృహాల విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. రెండు సెషన్లలో జరిగిన ఈ కార్యక్రమంలో వెలమ సామాజిక వర్గానికి చెందిన విద్యార్థినీ, విద్యార్థులకు వలస విధానం, ప్రపంచీకరణ నేపథ్యంలో సామాజిక సంబంధాలు, అవకాశాలు, ఆధునిక సాంకేతికతతో భవిష్యత్‌కు ఎలా సిద్ధం కావాలనే అంశాలపై దిశానిర్దేశనం చేశారు. ఈ కార్యక్రమాలలో వానాకు చెందిన శ్రీ రాజాచంద్ర రంగినేని హాజరై వివిధ అంశాలపై చర్చించారు. ముఖ్యంగా అమెరికాకు ఎలా వెళ్ళాలి, విద్యార్థి వీసా ఎఫ్1 దరఖాస్తు చేసే విధానం ఎలా ఉండాలి, అమెరికాలోని పాఠశాలలు, కళాశాలలను ఏ ప్రాతిపదికన ఎంపిక చేసుకోవాలి. కళాశాల క్యాంపస్ ఉద్యోగాలు ఎలా దక్కించుకోవాలి. సిపిటి, డిపిటి ప్రోగ్రాంల ద్వారా ఏమి చేయాలనే విషయాలను సమగ్రంగా చర్చించారు. వీసాలు, కళాశాలల ఎంపిక విషయంలో విద్యార్థులు చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు.

ఎంఎస్, పిహెచ్‌డి పూర్తయ్యాక అమెరికాలో ఉద్యోగం చేసుకోవడానికి అనుమతించే హెచ్1బి వీసాలు పొందటానికి అనుసరించాల్సిన విధానంపై విద్యార్థినీ, విద్యార్థులకు మార్గ నిర్దేశనం చేసిన శ్రీ రంగినేని రాజాచంద్ర బిజినెస్ వీసాల విషయంలో అనుసరించాల్సిన విధానాలను వివరించారు. సాంకేతిక, సివిల్, ఆర్కిటెక్చర్, ఫార్మసి, హెల్త్‌కేర్ రంగాలలో పుష్కలమైన అవకాశాలున్నాయని వారు వివరించారు.

భావితరాలకు మార్గనిర్దేశనం చేయడానికి 'వానా' ముందుంటుందని శ్రీ రాజాచంద్ర రంగినేని తెలిపారు. సామాజికంగా యువతకు చేయూతనిచ్చే అవకాశాలకు 'వానా' అత్యంత ప్రాధాన్యత నిస్తుందన్నారు. అమెరికాకు వెళ్ళే విద్యార్థులకు అన్ని విధాలుగా సహకారం అందించేందుకు జెవిఆర్ బాలుర వసతి గృహంలో ప్రత్యేకమైన డెస్క్‌ను ఏర్పాటు చేసే అంశం పరిశీలిస్తున్నామని 'ఐవా' కార్యనిర్వాహక కార్యదర్శి, జెవిఆర్ బాలుర వసతి గృహ సబ్ కమిటీ కో-ఆర్డినేటర్ శ్రీ నీలగిరి వెంకటేశ్వర్ రావు స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో శ్రీ రాజాచంద్ర రంగినేనిని 'ఐవా' సత్కరించి జ్ఞాపికను బహుకరించింది. జెబి బాలికల వసతి గృహ సబ్‌కమిటీ ఛైర్‌పర్సన్ శ్రీమతి తాళ్ళపల్లి విజయలక్ష్మి, సభ్యులు శ్రీమతి తూముల స్వాతి, జెవిఆర్ బాలుర వసతి గృహ సబ్ కమిటీ సభ్యులు శ్రీ సురభి వాసుదేవరావు, కో-ఆర్డినేటర్ శ్రీ నీలగిరి వెంకటేశ్వర్‌రావు, విద్యాధాన నిధి సబ్ కమిటీ ఛైర్మెన్ శ్రీ తాండ్ర శ్రీనివాస్ రావు, సభ్యత్వ నమోదు సబ్ కమిటీ ఛైర్మెన్ శ్రీ తూముల రవీందర్ రావులతోపాటు శ్రీ జలగం సుధీర్ పాల్గొన్నారు. ●



# స్మృతిపథంలో...



## స్వర్గీయ కాసుగంటి శ్రీనివాస్ రావు

నిజామాబాద్ జిల్లా, నందిపేట మండలం, బాద్గుణ గ్రామానికి చెందిన స్వర్గీయ కాసుగంటి శ్రీనివాస్ రావు గారు భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చాక మొదటిసారి 1952లో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో నిజామాబాద్ జిల్లా, డిచ్‌పల్లి నియోజకవర్గం నుండి పోటీచేసి శాసన సభ్యులుగా గెలిచి అక్కడి ప్రజల మన్ననలనందుకున్నారు.



స్వర్గీయ కాసుగంటి విజయ రామారావు

వారి కుమారుడు స్వర్గీయ కాసుగంటి విజయ రామారావు గారు ఆర్మూర్ సమితి ఉపాధ్యక్షులుగా సేవలందించారు. వీరు రాజకీయంగా మంచి పలుకుబడి ఉన్న నాయకుడుగా ఎదిగారు. వీరికి పలువురు నేతలతో మంచి సంబంధాలున్నాయి.

రెండు తరాల రాజకీయ వారసత్వాన్ని అందుకున్న శ్రీ కాసుగంటి కళ్యాణ్ రావు న్యాయవిద్య పట్టా చేపట్టి ప్రస్తుతం న్యూజిలాండ్ తెలంగాణ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులుగా సేవలందిస్తున్నారు.



కాసుగంటి కళ్యాణ్ రావు LLB
**Founder President**
**Newzealand Telangana Association**




హన్మకొండలో గ్రంథావిష్కరణ...

# హిస్టరీ ఆఫ్ తెలుగు కింగ్‌డమ్స్ రాచకొండ & దేవరకొండ

చరిత్ర మరుగున పడకముందే మనం తెలుసుకోవాలని మేధావులు చరిత్రను భావితరాలకు అందించాలని పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మార్చి 8 ఆదివారం హన్మకొండ హంటర్‌రోడ్‌లోని వెలమ సంక్షేమ సంఘ భవనంలో ప్రముఖ రచయిత డాక్టర్ పేరాల సుధాకర్ రావు రచించిన 'హిస్టరీ ఆఫ్ తెలుగు కింగ్‌డమ్స్ రాచకొండ&దేవరకొండ' అను చారిత్రాత్మక గ్రంథాన్ని మంత్రివర్యులు శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు,రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు శ్రీ బోయినపల్లి వినోద్ కుమార్‌లు కలిసి ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ రాచకొండ, దేవరకొండ కోటల్ని పరిరక్షించి భవిష్యత్ తరాలకు అందించాలని అన్నారు. తెలంగాణ చరిత్రకు సరైన గుర్తింపు దక్కలేదని, తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తర్వాత మరుగున పడిన చరిత్ర వెలుగులోకి వస్తున్నదని వారన్నారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నాయకుడు కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని అన్నారు. పూర్వీకుల నుండి వస్తున్న వారసత్వ సంపదను కాపాడుకోవడానికి ఇలాంటి చారిత్రక గ్రంథాలు ఉపయోగపడుతాయని తెలిపారు. రచనలు చేయాలంటే చాలా ఓపికతో పాటు నేర్పు కూడా అవసరమని అభిప్రాయపడ్డారు. రచన ఒక సృజనాత్మకమైన కల అని ఇలాంటి చరిత్ర వెతికి తీసి రాసే తెలివితేటలు, శక్తియుక్తులు శ్రీ పేరాల సుధాకర్ రావు గారికి ఉన్నవి కాబట్టే ఇది సాధ్యమైందని రచయితను అభినందించారు.

భారత ఉపఖండాన్ని పాలించిన తొలి మహిళ 'రుద్రమదేవే'నని అయితే అప్పటి చరిత్రకారులు ఆ రాజులకను కూలంగా ఉత్తర భారతదేశాన్ని పాలించిన రజియా సుల్తానానే మొదటి మహిళా పాలకురాలని వక్రీకరించారని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు శ్రీ బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. ఈ సభలో విశిష్ట అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కాకతీయుల రాజ్యం ముగింపు తర్వాత వివిధ దండయాత్రల వల్ల భారతదేశ చరిత్ర ఆధారాలు పూర్తిగా దెబ్బతిన్నాయని గుర్తుచేశారు. భారత ఉపఖండంలో తొలి రాజ్యపాలనచేసిన రుద్రమదేవిని అందిం






చిన కాకతీయగడ్డపై అంతర్జాతీయ మహిళాదినోత్సవం సందర్భంగా ఆమెను గుర్తు చేసుకుంటూ డాక్టర్ పేరాల సుధాకర్ రావు రాసిన ఈ గ్రంథావిష్కరణ జరగడం విశేషమని పేర్కొన్నారు.

రాసిన వారిదే చరిత్ర అన్నట్లు రజియా సుల్తానాను మొదటి మహిళా పాలకురాలుగా చూపెట్టి మన చరిత్రను మరుగున పడేశారని తన ఆవేదనను వ్యక్తపరిచారు. ప్రజాస్వామ్యం పుట్టింది తమ దేశంలోనే అని గొప్పలు చెప్పుకునే అమెరికాలో 1930లో ఓటు హక్కు వస్తే, అంతకుముందు 800 సంవత్సరాలకు ముందే కాకతీయ గడ్డమీద రుద్రమ సుస్థిర పాలన అందించిన ఘనత తెలంగాణ ప్రాంతానిదేనని ఆయన వివరించారు. 150 సంవత్సరాలు పరిపాలించిన రాచకొండ, దేవరకొండ చరిత్ర ఈ తరానికి పెద్దగా తెలియదని, కాకతీయుల పరిపాలనలో వారి దగ్గర సేనానాయకులుగా పనిచేసిన వారి నుంచి రాచకొండ, దేవరకొండ కోటల్ని నిర్మించి పాలించిన వైనాన్ని సాక్షాధారాలతో గ్రంథస్థం చేయడం చాలా గొప్ప విషయమన్నారు. దేశ స్వాతంత్ర్యానికి పూర్వం ఇక్కడ వేయి స్థంబాల గుడి, వరంగల్ పోర్టులను కూల్చివేసిన సంగతి గుర్తు చేస్తూ, గత ప్రభుత్వాలు పట్టించుకోకపోయినా ఇప్పుడు రాచకొండ, దేవరకొండ కోటలను పరిరక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందని దానికి తాను కూడా కృషి చేస్తానన్నారు. చరిత్రను ఏవరైనా రాయొచ్చని,అయితే దానికి ఋజువులు ముఖ్యమని, డాక్టర్ సుధాకర్ రావు ఈ గ్రంథాన్ని అన్ని ఋజువులు, ఆధారాలతో పొందుపరిచారని, అందుకు ఆయన పొందుపరిచన శాసనాలు ఆధారాలుగా, నిదర్శనాలుగా నిలిచాయని అన్నారు.

*భారత ఉపఖండాన్ని పాలించిన తొలి మహిళ 'రుద్రమదేవే'నని అయితే అప్పటి చరిత్రకారులు ఆ రాజులకనుకూలంగా ఉత్తర భారతదేశాన్ని పాలించిన రజియా సుల్తానానే మొదటి మహిళా పాలకురాలని వక్రీకరించారని, రాసిన వారిదే చరిత్ర అన్నట్లు రజియా సుల్తానాను మొదటి మహిళా పాలకురాలుగా చూపెట్టి మన చరిత్రను మరుగున పడేశారని తన ఆవేదనను వ్యక్తపరిచారు. ప్రజాస్వామ్యం పుట్టింది తమ దేశంలోనే అని గొప్పలు చెప్పుకునే అమెరికాలో 1930లో ఓటు హక్కు వస్తే, అంతకుముందు 800 సంవత్సరాలకు ముందే కాకతీయ గడ్డ మీద రుద్రమ సుస్థిర పాలన అందించిన ఘనత తెలంగాణ ప్రాంతానిదేనని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు శ్రీ బోయినిపల్లి వినోద్ కుమార్ వివరించారు.*

డిసిసిబి ఛైర్మెన్ శ్రీ మర్నేని రవీందర్ రావు మాట్లాడుతూ ఐనవోలు కట్టడాలు చారిత్రాత్మకతకు నిదర్శనమని, అక్కడి మల్లిఖార్జున స్వామి పవిత్రతను వివరించారు. పుస్తక రచయిత డా॥ పేరాల సుధాకర్ రావు ఈ గ్రంథం రాయడానికి గల నేపథ్యాన్ని, అందుకు జరిగిన అధ్యయన అంశాలను సుదీర్ఘంగా వివరించారు.

ఈ కార్యక్రమంలో టి.ఎస్.ఎన్.పి.డి.సి.ఎల్ సిఎండీ శ్రీ గోపాల్ రావు, భూపాలపల్లి జెడ్పీ వైస్ ఛైర్మెన్ శ్రీమతి కె. శోభ, వెలమ సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు శ్రీ పూస్కూరు మోహన్ రావు, మాజీ శాసన సభ్యులు శ్రీ తక్కళపల్లి రాజేశ్వర్ రావు, శ్రీ మార్తినేని ధర్మారావు, శ్రీ ఎన్.సుధాకర్ రావు, వెలమ సంక్షేమ సంఘం అధ్యక్షులు శ్రీ పేరాల మధుసూదన్ రావు, ప్రధాన కార్యదర్శి శ్రీ బి. వెంకట్ రావు, కోశాధికారి శ్రీ కాకుల మర్రి ప్రవీణ్ కుమార్, సంఘ సభ్యులు మరియు హైదరాబాద్ నుండి ప్రొ॥ తంగెడ కిషన్ రావు, వెలమ వైజయంతి దివాకర్ రావు పాల్గొన్నారు.

అనంతరం పుస్తక రచయిత డా॥ పేరాల సుధాకర్ రావును, ఇటీవల డిసిసిబి ఛైర్మెన్‌గా ఎన్నికైన రవీందర్ రావు గార్లను అతిథులు, వేదికపైనున్న పెద్దలు సన్మానించారు.



జగిత్యాలలో గ్రంథావిష్కరణ...

# హిస్టరీ ఆఫ్ తెలుగు కింగ్‌డమ్స్
## రాచకొండ & దేవరకొండ

పూర్వం వెలమలు రాజ్యపాలనలకు అద్దం పట్టిన చారిత్రాత్మక గ్రంథం 'హిస్టరీ ఆఫ్ తెలుగు కింగ్‌డమ్స్' ఇంగ్లీషు గ్రంథాన్ని స్వాతంత్ర్య సమర యోధుడు శ్రీ గంద్ర రాఘవేందర్ రావు ఆవిష్కరించారు. మార్చి 6వ తేదీన జగిత్యాల పద్మనాయక కళ్యాణ మండపంలో వెలమ సంక్షేమ మండలి అధ్యక్షులు శ్రీ వొద్దినేని పురుషోత్తమ రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గ్రంథావిష్కరణ అనంతరం మాట్లాడిన శ్రీ రాఘవేందర్ రావు అమెరికాలో వైద్యునిగా పని చేస్తూ ఉన్నా డా॥ పేరాల సుధాకర్ రావు ఎంతో శ్రమతో చరిత్రకు సంబంధించిన ఇక్కడి వివరాలను సేకరించి గ్రంథరూపంలో తీసుకురావడం గొప్ప విషయంగా పేర్కొన్నారు. ఆనాటి అతిథి ప్రముఖ సాహితీ వేత్త శ్రీ గంద్ర లక్ష్మణ్ రావు ప్రసంగిస్తూ పూర్వపు వెలమల పరిపాలన ఏఏ ప్రాంతాల్లో ఎలా ఉండేదో అందులో వారి సాహిత్యపోషణ, కళా వైభవం ఎలా గౌరవింపబడిందో వివరించారు.

మరో అతిథిగా వచ్చిన వెలమ వైజయంతి దివాకర్ రావు రచయిత డా॥ పేరాల సుధాకర్ రావుగారిని సభకు పరిచయం చేస్తూ ఈ గ్రంథ రూపకల్పనలో వారి కుటుంబ సభ్యుల పాత్రను కూడా వివరించారు. గ్రంథ రచయిత డా॥ సుధాకర్ రావు పేరాల మాట్లాడుతూ తాను ఈ గ్రంథాన్ని తీసుకురావడానికి చేసిన కృషి, గతంలో వచ్చిన పుస్తకాల్లో కాకుండా జరిగిన సంఘటనలకు ఆధారాలను సేకరించడంతోపాటు, చరిత్రకు సంబంధించిన వెలమ రాజుల పాలనను, ఆనాటి స్థితిగతులను సుదీర్ఘంగా వివరించారు.

వెలమ సంక్షేమ సంఘ అధ్యక్షులు శ్రీ వొద్దినేని పురుషోత్తమ రావు అధ్యక్షోపన్యాసం చేస్తూ పుస్తక రచయిత అమెరికాలో స్థిరపడి ఉన్నా మాతృజాతిపై ఉన్న అభిమానంతో చరిత్రపై అధ్యయనం చేసి, వివిధ ప్రాంతాలు తిరిగి





సంబంధించిన శాసనాలతో, చిత్రాలతో ఈ గ్రంథాన్ని ముద్రింపజేసి దేశ విదేశాల్లోని మన భావితరాలకు అందజేస్తున్నందుకు రచయితను సభాముఖంగా అభినందిస్తూ అంతటి గొప్ప గ్రంథాన్ని తమ సన్నిధిలో ఆవిష్కరింపజేసే అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ బోయినపల్లి ఆనంద్ రావు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో ఆలస్యమైనా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసినందుకు ప్రత్యేకంగా అభినందిస్తూ, సహకరించిన వారందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

ఆనాటి కార్యక్రమంలో ఇంకా సంఘ ఉపాధ్యక్షులు శ్రీ రవికుమార్, శ్రీ రామారావు, కోశాధికారి శ్రీ రవీందర్ రావు, సంఘటన కార్యదర్శులు శ్రీ శ్రీధర్‌రావు, శ్రీ దివాకర్ రావు, కార్యవర్గ సభ్యులు శ్రీ శ్రీనివాస రావు, శ్రీ హరికృష్ణా రావు, శ్రీ కరుణాకర్ రావు, శ్రీ రాజేందర్ రావు, శ్రీ రవికుమార్, శ్రీమతి వినిత, శ్రీమతి మంజుల, మాజీ అధ్యక్షులు శ్రీ రాజేశ్వర్ రావులతో పాటు పెద్ద సంఖ్యలో సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. •

# ఐఐఎమ్‌లో ఎంబిఏ సీటు సాధించిన గోన ప్రణుతి



చిన్ననాటి నుండి చదువుల్లో తానను కున్న ఫలితాలు సాధిస్తున్న కుమారి గోన ప్రణుతి హర్యానాలోని ప్రతిష్టాత్మక రోహ్తక్ ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ కళాశాలలో ప్రవేశం పొంది నల్గొండ వెలమల్లో మరో ఆణి ముత్యం అనిపించుకుంది. నల్గొండ జిల్లా తాస్కానిగూడెంకు చెందిన శ్రీ గోన కమలాకర్ రావు పిల్లల చదువులకై నల్గొండకు వచ్చి అక్కడ ఒక జిరాక్స్, స్టేషనరీ బిజినెస్‌లో ఉంటూ స్థానిక వెలమ సంఘంలో చురుకైన సభ్యునిగా పాల్గొంటూ సేవలందిస్తున్నారు. వీరి సతీమణి శ్రీమతి నరేంద్రమ్మ ప్రభుత్వ ఉపాధ్యాయురాలుగా చేస్తూ పిల్లల చదువుల్లో తగిన శ్రద్ధ తీసుకోవడం వలన కుమారుడు భరద్వాజ్ అమెరికాలో ఎంఎస్ చేసి ఉద్యోగంలో ఉన్నాడు. కుమార్తె ప్రణుతి ఎస్‌ఎస్‌సి వరకు నల్గొండలోనే చదివి అందులో 9.7లో నిలిచింది. ఇంటర్మీడియెట్ శ్రీ చైతన్య కళాశాల మాదాపూర్‌లో చదివి 97% తెచ్చుకుంది. ఎంసెట్ వ్రాసి 650వ ర్యాంకులో నిలబడి హైదరాబాద్‌లోని జెఎన్‌టియూ యూనివర్సిటీలో ప్రవేశించి కంప్యూటర్ సైన్స్‌తో ఇంజనీరింగ్ చేసింది. అందులో క్యాంపస్ సెలక్షన్ ద్వారా 'క్లొడిజిన్'లో జాబ్ రావడంతో అందులో చేరింది.

అయినా దానితో తృప్తి చెందని ప్రణుతి ఐఐఎంలో చదవాలన్న పట్టుదలతో 'క్యాట్' వ్రాసి 98.55% సాధించి ఎంబిఏలో ప్రవేశం పొందగలిగింది. ఇటువంటి ఆత్మవిశ్వాసం కలిగి ఉన్న ఈ ప్రణుతికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఆశించవచ్చు. •





## దేవరకొండలో గ్రంథావిష్కరణ...

# హిస్టరీ ఆఫ్ తెలుగు కింగ్‌డమ్స్ రాచకొండ & దేవరకొండ

చరిత్రను గ్రంథస్తం చేయడం అభినందనీయమన్నారు దేవరకొండ శాసన సభ్యులు శ్రీ రమావత్ రవీంద్ర కుమార్. మార్చి 2వ తేదీన స్థానిక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో డా॥ పేరాల సుధాకర్ రావు రచించిన "హిస్టరీ ఆఫ్ తెలుగు కింగ్‌డమ్స్ రాచకొండ, దేవరకొండ" అన్న గ్రంథాన్ని ఆయన ముఖ్య అతిథిగా వచ్చి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేవరకొండ ఖిల్లా చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని దీని అభివృద్ధికి తన శాయశక్తులా కృసి చేస్తానని అన్నారు. వెలమ రాజులు పాలించిన సుదీర్ఘ చరిత్ర ఉన్న ఈ ఖిల్లాను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడానికి తన ప్రయత్నంగా గతంలో రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీపుకువెళ్ళినట్లు గుర్తు చేస్తూ, దానికి కొన్ని నిధులు కూడా విడుదల చేయించి కొన్ని పనులు చేయించినట్టు చెప్తూ, త్వరలోనే మరోసారి ముఖ్యమంత్రి శ్రీ కెసిఆర్ గారిని కలిసి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని విన్నవిస్తానన్నారు.

మరో అతిథిగా విచ్చేసిన ఆలంపల్లి నర్సింహ మాట్లాడుతూ స్థానికంగా శ్రీ పొనుగోటి జనార్ధన్ రావు అధ్యక్షతననున్న దేవరకొండఖిల్లా పరిరక్షణ కమిటి ఎప్పటికప్పుడు దీనిని పర్యవేక్షిస్తూ కాపాడుకుంటూ వస్తున్నందుకు ఆ కమిటీ సభ్యుల్ని అభినందిస్తూ ఈ విషయంలో స్థానిక మున్సిపల్ ఛైర్మెన్‌గా తనకు వీలైనన్ని నిధులను, సహకారాన్ని అందించగలనని హామీ ఇచ్చారు.

ప్రారంభంలో దేవరకొండ ఖిల్లా పరిరక్షణ కమిటీ ప్రధానకార్యదర్శి శ్రీ వనం చంద్రమౌళి అతిథులకు ఆహ్వానం పలికి వేదికపైకి ఆహ్వానించి దేవరకొండ ఖిల్లా గురించి క్లుప్తంగా వివరించారు. ఆ తర్వాత వెలమ వైజయంతి దివాకర్ రావు పుస్తక రచయితను సభకు పరిచయం చేశారు.

ఈ సందర్భంగా రచయిత డా॥ పేరాల సుధాకర్ రావు రాచకొండ,






దేవరకొండ గురించి మాత్రమే కాకుండా ఆయా ప్రాంతాలను, రాజ్యాలు తాను ప్రత్యక్షంగా దర్శించి సేకరించిన శాసనాలు ఇతర ఆధారాలను ఇందులో పొందుపర్చగలిగానని వివరించారు.

మరో అతిథిగా విచ్చేసిన ఉస్మానియా యూనివర్సిటీ తెలుగు శాఖ పూర్వాధ్యక్షులు ప్రొ॥ తంగెడ కిషన్‌రావు మాట్లాడుతూ తాను గతంలో కూడా దేవరకొండ ఖిల్లాను పలుమార్లు దర్శించగలిగానని, దానికి సంబంధించిన సమావేశాల్లో కూడా పాల్గొన్నది గుర్తుచేస్తూ దీనిని పర్యాటక కేంద్రంగా చేయాల్సిన ఆవశ్యకతను గురించి చెప్పారు. ఇంకా ఆనాటి కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ కమీషనర్ శ్రీ పూర్ణచందర్, ఉస్మానియా యూనివర్సిటీ పూర్వ వైస్ చాన్స్‌లర్ శ్రీ తక్కళ్ళపల్లి తిరుపతి రావు, డిండి ఎంపిపి శ్రీమతి మాధవరం సునితా జనార్ధన్ రావు, విశ్రాంత ఉద్యోగుల అధ్యక్షులు శ్రీ టి. నర్సింహా, శ్రీ పి.లింగయ్య, సామాజికహితులు శ్రీ సముద్రాల ధనుంజయ, హైదరాబాద్ ఈస్ట్ వెలమ సంఘం అధ్యక్షులు శ్రీ జకిలేటి గోపాల్‌రావు, స్థానిక వెలమ సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ రావు క్రిష్ణకిషోర్ రావు, సభ్యులు శ్రీ ఉజ్జిని సురేందర్ రావు, శ్రీ ఆకునూరి వెంకటేశ్వర్ రావు, శ్రీ అవిరినేని శ్రీపతి రావు, శ్రీ మాధవరం నరేందర్ రావు, శ్రీ మాధవరం జనార్ధన్ రావు తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ పరిరక్షణ సమితి అధ్యక్షులే కాకుండా స్థానిక వెలమ సంఘం అధ్యక్షులైన శ్రీ పొనుగోటి జనార్ధన్ రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో అతిథులను ఘనంగా సత్కరించారు. చివరగా శ్రీ పులిగిల్ల గోవర్ధన్ రావు వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

AIVA వారు నిర్మించిన
పాలెపు ఆండాళమ్మ - రాజేశ్వర్ రావు
వెలమ చౌల్ట్రీ, వేములవాడలో
A/C మరియు
NON A/C రూముల
వసతి సౌకర్యం
అందుబాటులో ఉంది.
సంప్రదించాల్సిన నెం: 9154253137, 9948638373, 9989121234
అఖిల భారత వెలమ సంఘం
హిమాయత్‌నగర్, హైదరాబాద్, ఫోన్ నెం : 040-27637694





# స్మృతిపథంలో...



## స్వర్గీయ గండ్ర రాధమ్మ గారు

జననం: 1915

మరణం: 27-03-2020

**స్వగ్రామంలో మంచిని పంచిన మార్గ దర్శకురాలు**
**కుటుంబంలో వాత్సల్య వెలుగులు నింపిన జీవనజ్యోతి**

అనురాగ స్మృతిలో...

భర్త: శ్రీ గండ్ర రాఘవేందర్ రావు

**కొడుకు-కోడలు**
గండ్ర మోహన్ రావు - గీత

**మనువడు, మనువరాలు**
డా॥ అభినవ్, అనూష,

**కూతుళ్ళు- అళ్ళుల్లు**
చెన్నమనేని జయప్రద - కిషన్ రావు
నీలగిరి విజయ - కిషన్ రావు
నాగినేని పద్మ - రవీందర్ రావు

**మనువళ్ళు, మనువరాళ్ళు**
హర్షిత్, డా॥ ఇమాణి
వంశీ - మెహర్
సందీప్ - శ్రావ్య

# గండ్ర రాధమ్మ జీవితం ఆధ్యాత్మికం.. ఆదర్శం



*ప్రేమ, సేవాభావం, భక్తి, దానధర్మాలు అన్నీ కలిపి ఒకటిగా చేసి తనలో కనిపింపజేసుకున్న ఆదర్శ గృహిణి 85 ఏళ్ళ గండ్ర రాధమ్మ మార్చి 27న స్వర్గస్తులయ్యారు. జగిత్యాల జిల్లా, మాల్యాల మండలం, మానాల గ్రామ వాస్తవ్యులైన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు శ్రీ గండ్ర రాఘవేందర్ రావుగారి సతీమణి అయిన గండ్ర రాధమ్మ ఉధార స్వభావుడైన తన భర్త పాలుపంచుకునే సామాజిక సేవలకు చేయూతనిచ్చి ప్రోత్సహించేది.*

రాధమ్మగారి బాల్యం 5గురు అక్కా చెల్లెళ్ళు, ముగ్గురు అన్నదమ్ముల మధ్య గారాబంగా గడిచిపోయింది. శ్రీమతి రాధమ్మగారు ఆదర్శ భావాలు కలిగిన వ్యక్తి. దైవ భక్తి పరాయణురాలు. తమ స్వగ్రామమైన మానాలలో శ్రీ లక్ష్మి నర్సింహ స్వామి గుడి, శ్రీ అంజనేయ స్వామి గుడి కట్టించారు. భక్తిభావమే కాదు, సామాజిక స్పృహ కలిగిన వ్యక్తి కూడా. విద్య యొక్క ఆవశ్యకతను గుర్తించి మానాలలో పాఠశాలకు స్థలాన్ని విరాళంగా ఇచ్చారు. పేద పిల్లల చదువులకు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఆర్థికంగా వెనుకబడిన దగ్గర బంధువుల అమ్మాయిల పెళ్ళీళ్లకు తాను ఆర్థిక సహాయం అందించడమే కాదు తానే చొరవ తీసుకొని దగ్గర బంధువుల ద్వారా ఆర్థిక సహాయాన్ని కూడా అందజేసి దగ్గరుండి పెళ్ళిళ్లు జరిపించారు.

జగిత్యాలలో పద్మనాయక వెలమ సంక్షేమ మండలికి తనవంతు సహాయాన్ని అందించారు. అంతటి విశాల హృదయం కల వ్యక్తి శ్రీమతి గండ్ర రాధమ్మ గారు. వారి సోదరులు ప్రముఖ న్యాయవాది, మాజీ మంత్రివర్యులు శ్రీ చల్మెడ ఆనంద్ రావు గారు. ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు శ్రీ గండ్ర రాఘవేంద్ర రావు గారితో వివాహం జరిగింది. ఇటు పుట్టినింట, అటు మెట్టినింట కూడా నీతి, నిజాయితీలు, ధైర్య సాహసాలు, దేశభక్తి కలిగిన వాతావరణంలో ఉండటం వలన సహజంగానే రాధమ్మ గారికి కూడా అవే లక్షణాలు అలవడినవి. ఏదైనా సమస్య వచ్చినప్పుడు కృంగిపోకుండా ధైర్యంగా నిలబడడం, బుద్ధి కుశలతతో పరిష్కరించడం వారి నైజం. మధ్య తరగతి కుటుంబంలో భర్తకు చేదోడు వాదోడుగా ఉంటూ, ఆర్థికంగా కుటుంబానికి చేయూత నివ్వాలనే సదుద్దేశంతో తన స్వంత సొమ్ముతో వ్యాపారాన్ని స్వతంత్ర్యంగా నిర్వహిస్తూ భర్తకు అండగా ఉంటూ ఆత్మ విశ్వాసంతో కుటుంబాన్ని ముందుకు నడిపించారు. పిల్లలందరికీ హైదరాబాద్‌లో ప్లాట్లు కొనిచ్చారు. ఇలా అన్ని విధాలుగా కుటుంబాన్ని ముందుకు నడిపించిన శ్రీమతి రాధమ్మగారు ఆదర్శ గృహిణి. రాధమ్మ గారికి ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు. అమ్మాయిలు జయ, విజయ, పద్మ. అల్లుళ్లు కిషన్ రావు, కిషన్ రావు, రవీంద్ర రావు గార్లు. కుమారుడు మోహన్ రావు, కోడలు గీత. సాటివారికి సాయపడటంలోనే మానవ జన్మ సార్ధకత ఉందని, పెద్దలను గౌరవించాలి, వారికి సేవ చేయడం పిల్లల బాధ్యత అని పిల్లలకు తరుచు చెప్పుతుండేవారు. వారి అమ్మాయి విజయ తన అత్తగారి సేవ చేసుకుంటూ "మా అమ్మగారు పెద్దలకు సేవ చేయాలి" అని చెప్పారు. అది గుర్తు పెట్టుకున్నాను అని తల్లిగారిని గుర్తు చేసుకున్నారు. అల్లుడు కిషన్ రావుగారు తమ అత్తగారి ఆప్యాయతను గుర్తు చేసుకుంటూ వారి అల్లుడు కావడం నా అదృష్టంగా భావిస్తాను అన్నారు. ఇద్దరివీ కరీంనగర్‌లో పక్కపక్క ఇల్లులు కావడం వలన తరచుగా కలుస్తుండేవారు.

కుమారుడు మోహన్ రావు గారు హైకోర్టులో ప్రముఖ న్యాయవాది. హైకోర్టు న్యాయవాదుల సంఘానికి అధ్యక్షునిగా సేవలందించారు. తెలంగాణ ఉధ్యమ సమయంలో చురుగ్గా పాల్గొనటం మాత్రమే కాకుండా తమ న్యాయపరమైన సేవలను కూడా అందించారు. శ్రీ మోహన్ రావుగారు తల్లి సేవా నిరతిని ధైర్య సాహసాలను పుణికిపుచ్చుకున్న వ్యక్తి. తల్లిదండ్రులను ఎంతో ప్రేమగా చూసుకునేవారు. వారి శ్రీమతి గీత కూడా అత్తమామలను ఎంతో

ప్రేమగా కంటికి రెప్పలా చూసుకునే వారు. ముఖ్యంగా రాధమ్మగారి అనారోగ్య సమయంలో మోహన్‌రావు, గీత చేసిన సేవలు ప్రశంసనీయం. రాధమ్మ-రాఘవేంద్ర రావు గార్లది అన్యోన్య దాంపత్యం. ఇరువురిది ఒకేమాట, ఒకే బాట. రాఘవేంద్ర రావుగారికి భార్య అంటే అమితమైన ప్రేమ మాత్రమే కాదు. అమె పైన ఒక నమ్మకం. ఒక గౌరవం. నా కోపాన్ని కూడా ఆమె తన ప్రేమతో జయించిన ప్రేమమూర్తి అని రాఘవేంద్ర రావుగారు అన్నారు తన భార్యను తల్చుకుంటూ. రాధమ్మగారు అనారోగ్యంతో ఉన్నప్పుడు రాఘవేంద్ర రావు గారు ఆమెను ఒక పసిబిడ్డ లాగే సాకారు. ఇది వారి అనురాగానికి ఒక ఉదాహరణ మాత్రమే.

మానవ జన్మను సార్థకం చేస్తూ ఆదర్శ గృహిణిగా, మాతృమూర్తి, సమాజ సేవా తత్పరురాలిగా రాధమ్మగారు ధన్యురాలు. వారి ఆత్మకు శాంతి కలగాలని బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, ఐవా కార్యవర్గం ఆ భగవంతున్ని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నది. •

### కొత్తపేట ప్రైమరి స్కూల్ ఎస్.జి.టి.గా బాధ్యతలు నిర్వర్తించిన...

# ఎన్నమనేని సునంద పదవీ విరమణ



జూన్ 6, 2020నాడు శ్రీమతి ఎన్నమనేని సునంద జగిత్యాల్ జిల్లాలోని, రాయికల్ మండలం కొత్తపేట ప్రభుత్వ పాఠశాలలో సెకండరి గ్రేడ్ టీచర్‌గా పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ శాసన మండలి సభ్యులు శ్రీ కూర రఘోత్తమరెడ్డి, పిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీ శ్రీపాల్ రెడ్డి, కమలాకర్ రావులు శ్రీమతి సునందను ఘనంగా సన్మానించారు.

శ్రీమతి సునంద జూన్ 2, 1962 లో మేడిపల్లి మండలం,కాచారం గ్రామ వాస్తవ్యులైన శ్రీ ఎన్నమనేని రాజేశ్వర్ రావు-సుజాత దంపతులకు జన్మించారు. శ్రీమతి సునంద అక్టోబర్ 27, 1998 లో సారంగపూర్ మండలం నగునూరు లచ్చక్కపేటలో సెకండరీ గ్రేడ్ టీచర్‌గా నియమించబడి అనంతరం హైదరపల్లి, బాలపెల్లి, పోరండ్ల, రామన్నపేటలో బాధ్యతలు నిర్వర్తించి కొత్తపేటలో పదవీ విరమణ చేశారు. వీరి భర్త శ్రీ యాచమనేని వెంకట రామారావు పంచాయితీ రాజ్ శాఖలో అసిస్టెంట్ ఇంజనీర్‌గా పదవీ విరమణ చేశారు.

శ్రీమతి సునంద తండ్రి శ్రీ ఎన్నమనేని రాజేశ్వర్ రావు ఎస్ఆర్ఎస్‌పిలో డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్‌గా పదవీ విరమణ చేశారు. వీరు వెలమ సంక్షేమ మండలి జగిత్యాల వ్యవస్థాపకులుగా ఉండి మొదటి అధ్యక్షులుగానే కాకుండా వరుసగా మూడు పర్యాయాలు అధ్యక్షులుగా తమ సేవలందించారు.

శ్రీమతి సునంద దంపతులకు ఇద్దరు కుమారులు శ్రీ సుమన్-మాళవిక, శ్రీ భార్గవ కృష్ణ-డా॥ భరణిలున్నారు. వీరిద్దరు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా ఆస్ట్రేలియా లో స్థిరపడ్డారు.

ఈ కార్యక్రమంలో పిఆర్‌టియూ స్టేట్ అసోసియేట్ ప్రెసిడెంట్ శ్రీ బోయినిపల్లి ఆనంద్ రావు, రాష్ట్ర కార్యదర్శి శ్రీ దన్నపునేని వేణుగోపాల్ రావులతో పాటు బంధుమిత్రులు పాల్గొన్నారు. •

# శ్రద్ధాంజలి



## స్వర్గీయ జలగం గంగన్న గారు

జననం: 1938 మరణం: 17-06-2020

మా ఉన్నతిని సదా కాంక్షించిన మా మార్గదర్శికి
అశృనివాళి అర్పిస్తూ... మీ

కొడుకులు - కోడళ్లు

**జలగం సంజయ్ కుమార్ - శ్రీదేవి**

**జలగం నవనీత్ రావు - అర్చన**

కూతుర్లు - అల్లుళ్లు

**నెమ్మాని సుజాత-ప్రమోద్**

**ఇర్పాని మీనాక్షి-మాధవరావు**

**నెమ్మాని శుభాంగి-రవి**

మనవళ్ళు, మనవరాళ్ళు మరియు బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు..

# చిరస్మరణీయులు శ్రీ జలగం గంగన్నగారు



ప్రజాహిత సేవకులు శ్రీ జలగం గంగన్న 17 జూన్ 2020న హార్ట్ అటాక్ తో అకస్మికంగా పరమపదించారు. కుటుంబ సభ్యులతోనే కాకుండా బంధువులు, గ్రామ ప్రజలతో ఎంతో కలివిడిగా, స్నేహంగా ఉండే గంగన్న మరణం ఆ కుటుంబానికి మరియు గ్రామానికి తీరని లోటు.

స్వర్గీయ గంగన్న ఆదిలాబాద్ జిల్లా, గిమ్మ గ్రామవాస్తవ్యులైన స్వర్గీయ జలగం రాములు-చెన్నమ్మ పుణ్యదంపతులకు 1938లో జన్మించారు. వీరి సతీమణి శాంతమూర్తియైన శ్రీమతి వత్సల. వీరిది ఆదర్శవంతమైన అనోన్య దాంపత్యం. వీరు ఎల్లప్పుడు సన్నిహితుల సమస్యలు పరిష్కరించడంలో, సహాయం చేయడంలో, సలహాలిచ్చి మంచి దారిని చూపెట్టడంలో ముందుండేవారు. ఎల్లప్పుడు ప్రజల శ్రేయస్సు గురించి పరితపించే స్వర్గీయ గంగన్న గారు ఫంక్షన్ హాల్,కళ్యాణమండపం నిర్మాణం కొరకు గిమ్మ గ్రామంలోని అత్యంత విలువైన రెండు ఎకరాల భూమిని విరాళంగా ఇచ్చి తన దాతృత్వ హృదయాన్ని చాటుకున్నారు. అలాగే సామాజిక, సేవా కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొని హితోధికంగా సహకరించేవారు. అంకితభావం, దైవభక్తి గల శ్రీ గంగన్న వత్సల దంపతులు ప్రతిఏటా తీర్థయాత్రలు చేస్తూ తమ వెంట సహచర బృంధాన్ని కూడా తీసుకువెళ్ళేవారు.

ఈ దంపతులకు ముగ్గురు కుమార్తెలు, ఇద్దరు కుమారులున్నారు. పెద్ద కుమార్తె శ్రీమతి నెమ్మాని సుజాత-ప్రసాద్ రావు. శ్రీ ప్రసాద్ రావుగారు ప్రముఖ వ్యాపారవేత్త. వీరికి ముగ్గురు సంతానం శ్రీమతి శృతి-డా॥అమర్ రావు, శ్రీమతి ప్రియాంక-లక్ష్మికాంత్, శ్రీ ప్రితీష్ రావు-శృతికలున్నారు.

స్వర్గీయ గంగన్నగారి ద్వితీయ కుమార్తె శ్రీమతి ఇర్వని మీనాక్షి-మాధవ రావు. శ్రీ మాధవ రావుగారు గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్. వీరికి ఇద్దరు సంతానం డా॥ మౌనికరావు-హర్షరావు, డా॥ సోహన్ రావులున్నారు.

స్వర్గీయ గంగన్నగారి మూడవ కుమార్తె శ్రీమతి నెమ్మాని శుభాంగి-రవి.శ్రీ నెమ్మాని రవి ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌లో సివిల్ ఇంజనీర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. వీరి సంతానం శ్రీమతి షామిలి-ఆకాశ్ రావులున్నారు.

స్వర్గీయ గంగన్నగారి పుత్రుడు శ్రీ జలగం సంజయ్ కుమార్ - శ్రీదేవి. వీరు టెక్నిక్స్ సాఫ్ట్‌వేర్ కంపెనీ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. వీరి సంతానం సోనాలి, మేఘనలున్నారు.

స్వర్గీయ గంగన్నగారి చిన్న పుత్రుడు శ్రీ జలగం నవనీత్ రావు-అర్చన. వీరు అమెరికాలోని సనోఫి ఫార్మ కం.లో సీనియర్ మేనేజర్‌గా ఉన్నారు. వీరి సంతానం అన్విత, జాన్విలున్నారు. వీరంతా అమెరికాలో స్థిరపడ్డారు.

స్వర్గీయ గంగన్నగారి ఆత్మకు శాంతి చేకూరాలని ఐవా కార్యవర్గం ప్రార్థిస్తుంది. అలాగే వారి కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు తమ ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని వ్యక్తపరుస్తుంది.

teamtegra
DIGITAL PRINTING & FINISHING

- BUSINESS CARDS (on Textured, Metalic and Nontearable Papers)
- LETTER HEADS • BROCHURES
- ID CARDS • POSTERS
- PHOTO BOOKS
- WEDDING INVITATIONS (Personalised of Regular & Special Papers)
- MARKETING COLLATERALS • MENU CARDS
- ADVERTISING PROOFS • BOX MAKING
- CUSTOMIZED PRINTING ETC.

Opp. Karvy, Road No. 10, Lane Beside Bank of Baroda, Banjara Hills, Hyderabad - 500034, Contact No: +91 83095 02344
marketing@tegradigital.com | www.tegradigital.com

RAM MOHAN RAO DHARANIPATHI

# చెప్పండి నాకు ఎందుకో?

**('టెల్ మి వై' అను కవితకు అనుసృజన)**

ఒకనాడు నా కలలో
పిల్లలంతా ఒక పాట పాడారు
వారికి వర్తించే ప్రేమ పాట.

"ఆకాశమంతా నీలి నీలిగా ఉంది,
పొలాలు పచ్చపచ్చగా ఉన్నాయి,
ప్రపంచ భాషంతా నవ్వులే నవ్వులు"యని.

ఇంతలో మెలుకువొచ్చింది నాకు.

అపుడు ఈ ప్రపంచమంతా
నాకు అదేదో అంగలారుస్తూ, అర్థిస్తూ కనబడింది.

చెప్పండి నాకు,
ఎందుకు అది అలా ఉందో, దాని గురించి.

చెప్పండి నాకు,
ఇంతవరకు నాకేదో తెలియనట్లు,
కనుమరుగయినట్లు
నేనేదో పోడగొట్టుకున్నట్లుంది.
అదేమిటో చెప్పండి నాకు.

చెప్పండి నాకు,
నాకెందుకో అర్థం కావడం లేదు.
ఎప్పుడైతే అంతమంది అలా
ఆవురావురుమని ఆర్థిస్తున్నారో
ఎందుకు వారికి ఎవరూ చేయూతనివ్వడం లేదో,
దాని గురించి.

చెప్పండి నాకు,
ఎందుకు నేను ప్రతిరోజూ నను నేనే
మనిషిని కావడానికి నేనేమి చేయాలని
కనుక్కోవాలో?
ఎందుకు నేను యుద్ధం చేయాలని?

ఎందుకు నేను నేనూ మనిషినేనని
సంజాయిషీ ఇచ్చుకోవాలో?
నా ఈ జీవితం యుద్ధంతో పరివ్యాప్తి చెందిన
ఈ ప్రపంచంలో
ఇలా వృథా చేసుకోవడానికేనా
ఇవ్వబడింది యని అడగాలో?

చెప్పండి నాకు,
ఎందుకు మనం కరవళ్లు మ్రోగిస్తామో?
ఎందుకు మ్రోగించిన వాటినుండి
పాఠాలు నేర్చుకోమో?

ఎందుకు వనాలు దగ్ధమౌతుంటే
చూస్తూ ఊరుకుంటామో?
ఎందుకు ఎన్నో పట్టించుకోవలసినవి
పట్టించుకుంటామని అంటూ కూడా
పట్టించుకోకుండా ఉంటామో?

ఎందుకు డాల్ఫిన్లు ఏడుస్తాయో?
ఎందుకు సముద్రాన్ని కూడా విడువక
సన్నబడగొడుతామో?
వాటి గురించి.

చెప్పండినాకు,
మనమంతా ఒకటే అయితే
ఎందుకు ఒకరినొకరం నిందించుకుంటామో?

చెప్పండి నాకు,
మనమంతా ఒకటే అయితే
ఎందుకు ఒకరినొకరం నిందించుకుంటామో?

చెప్పండి నాకు,
ఎందుకు ఇదంతా ఎప్పటికీ అంతం కాదో,
ఎందుకు మనం మిత్రుత్వాన్ని పెంచుకోమో,
మిత్రులము కామో,
ఎందుకో? ఎందుకో?

(ఒక పిల్లవాడు ఒక పెద్ద మనిషితో అడుగుతాడు ఇలా..)

- డాక్టర్ కొండల్ రావు వెల్చాల
పూర్వ సంచాలకులు, తెలుగు అకాడమి
ఫోన్: 9848195959, 9100443876

# కరోనా ..! ఓ కరోనా...!

కరోనా! కరోనా! కరోనా!
ఏ టీవి పెట్టినా
ఏ నోట విన్నా,
ఏ చోటు కేగినా,
ఏ మూల దాగినా,
అంతటా నువ్వే!
అంతటా నీ మాటే!

ఏ శక్తి ధారిణివో
ఏ మహామ్మారివో
ఎరుక లేకున్నా!

మాంసకృత్తితో నువ్వు
కొవ్వుపొరలో దాగి,
అసమాన శక్తితో
అతి సూక్ష్మక్రిమిగా
రూపు దాల్చావు!

ఏ కంటికీ కనపడని
అదృశ్య రక్కసివి!
ఎవరినీ వదలని
ఎనలేని శక్తివి!

నీ పుట్టుకే తెలియని
గట్టి పిండానివి!
గుట్టు చప్పుడు గాక
మట్టిలో దాగుండు
పుట్ట నాగువు నీవు!

ఇదేమి చిత్రమో
ఇంతింతై వటుడింతైనట్లు
విశ్వమంతా నేడు
వ్యాపించినావు!

మానవాళికి నేడు
నీ నామ జపమే
ఉచ్ఛ్వాస నిశ్వాసలై
ఊరూర వినిపించ,

నీ సృష్టి వైనం
నీ సృష్టి కారణం
విశ్వమంతా నేడు
ఎదురు చూస్తోంది!

నీ పుణ్యమా అని
మా జీవన గమనం
అయోమయం!
ఆర్థిక ప్రగతి
అధోగతి!

ఈనాడు మాకంతా
ఎడబాటుతో బాటు
ముక్కుపై ముసుగు
వీడని బంధమయ్యె!

కరోనా! ఓ కరోనా..!
నరసంహారానికి
నడుము కట్టానని
మురిసి పోవద్దు!

'బ్రహ్మాస్త్ర' సాధనకు
శాస్త్రజ్ఞులెందరో
అహర్నిశలు శ్రమిస్తూ
నీ పుట్టుక ఛేధించి
నీ అంతం చూచేరు!
కాచుకో కరోనా! కాచుకో..!!

- బలుమూరు విజయగోపాల్
*ఫోన్: 9177999681*

# వేములవాడ చౌల్ట్రీ నిర్మాణ దాతలు

ప్రసిద్ధ శైవక్షేత్రం శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి సన్నిధానంలోని వెలమ చౌల్ట్రీ నిర్మాణంలో ఎందరో దాతలు తమ దాతృత్వాన్ని చాటుకోవడం అభినందనీయమని, సంఘం తలపెట్టే ఎలాంటి సంక్షేమాభివృద్ధి కార్యక్రమమైనా దాతల సహాయ సహకారాలు లేనిదే పూర్తి కాదని తెలియజేశారు ఐవా ప్రధాన కార్యదర్శి శ్రీ పూస్కూరు శ్రీకాంత్ రావు. చౌల్ట్రీ నిర్మాణంలో భాగస్వాములైన దాతల్లో ఐవా మాజీ అధ్యక్షులు శ్రీ చల్మెడ లక్ష్మినర్సింహా రావు, ప్రతిమ వైద్య విజ్ఞాన సంస్థకు చెందిన శ్రీ బోయినపల్లి శ్రీనివాస్ రావు, కోరుట్లపేటకు చెందిన శ్రీ గంద్ర యాదగిరి రావు, కొదురుపాకకు చెందిన శ్రీ జోగినిపల్లి శ్రీనివాస రావు, స్పెన్సర్స్ గ్రూప్‌కు చెందిన శ్రీ శ్రీనివాస రావు, కోరెం గ్రామానికి చెందిన శ్రీ ఎం. కొండల్ రావు, నోబుల్ గ్రానైట్ అధినేత శ్రీ నడిపెల్లి శ్రీరంగా రావు, కరీంనగర్ ఎస్‌విజి గ్రానెట్ అధినేత శ్రీ తక్కళ్ళపల్లి రవీందర్ రావులున్నారని శ్రీ శ్రీకాంత్ రావు తెలిపారు.

వారందరికీ ఐవా కార్యవర్గం తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నా నన్నారు. •

# కరోనా కాలంలో మానవ మనుగడ గురించిన గేయం

ఓ బాటసారీ! ఇదియే జీవన రహదారి, 2020 రాదారి (2)
మలుపు తిరిగినా...అ...అ....ఆ!
మలుపు తిరిగిన ఈ దారీ, లాక్‌డౌన్‌లో వేసిన దారి ॥ఓ బాటసారీ॥

దారిలో ఏదో ఉందంట, దయ్యమై భయపెడుతుందంట (2)
తప్పించుకునీ...ఈ...ఈ...ఈ!
తప్పించుకునీ పోదామన్నా కంటికి అసలే కనపడదంటా ॥ఓ బాటసారీ॥

కట్టుబాట్లతో నవడమన్నది, కాదంటే అది కాటేస్తాన్నది (2)
మూతికి బట్టా...అ...అ...ఆ!
మూతికి బట్టా కట్టమన్నది, చేతులు సబ్బుతో కడుగమన్నది. ॥ఓ బాటసారీ॥

సాటి మనిషిని దూరంపెట్టే సంస్కృతి ఒకటి దూసుకువచ్చే (2)
మనుషులనంటీ..ఈ...ఈ...ఈ!
మనుషులనంటీ తిరిగావంటే, మనుగడకే ముప్పనిచెప్పే. ॥ఓ బాటసారీ॥

సంపాదనే ముఖ్యమనుకొని సమయాన్నంతా గడిపితివి. (2)
చేసే పనులూ...ఊ...ఊ...ఊ!
చేసే పనులూ నిలిచిపోయెను, రావాల్సింది రాకపాయెను. ॥ఓ బాటసారీ॥

జేబులో డబ్బా ఉన్నాగానీ ఖర్చుపెట్టే అవకాశం అరుదు (2)
ఆశలు ఎన్నో...ఓ...ఓ...ఓ!
ఆశలు ఎన్నో పెంచుకొంటివీ, కోరికలేమో తీరనులేదు. ॥ఓ బాటసారీ॥

మాయదారి ఈ మహమ్మారికి దేశాలన్ని వణికాయంట. (2)
పసుపూ నిమ్మా...అ...అ...అ
పసుపూ నిమ్మా అల్లం వెల్లుల్లి వేడినీటికి అదియే వణికేను. ॥ఓ బాటసారీ॥

అడుగు అడుగునా అనుమానాలు పెనుభూతాలై బెదిరిస్తున్నవి (2)
ఎప్పటి దాకా...అ...అ...ఆ!
ఎప్పటిదాకా ఈ పయనం జవాబు దొరకని ప్రశ్నాయె ॥ఓ బాటసారీ॥

*కరోనా వైరస్ సంక్రమణ రోజురోజుకు ఎక్కువవుతుంది. ఈ వైరస్ ఎక్కడ ఏ పరిస్థితుల్లో ఉందో మనకు తెలియదు. తెలిసో తెలియకో మనకు సోకే ప్రమాదముంది. అందుకే కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే దీని బారిన పడకుండా ఉండవచ్చన్నది నిపుణుల సూచన. ప్రతిరోజు ఎండలో వ్యాయామం, యోగా చేయడం, నిత్యం గోరువెచ్చని నీరు మాత్రమే త్రాగడం, అల్లం, వెల్లుల్లి, మిరియాలు, శొంఠి, పసుపు, లవంగం, మిరి యాలతో కషాయం చేసుకొని త్రాగడం, రాత్రి పడుకునే ముందు పాలలో చిటికెడు పసుపు కలుపుకొని త్రాగటం వంటివి చేయడంతో పాటు నిత్యం చేతులను శుభ్రంగా కడుక్కోవడం, సానిటైజర్స్ వాడటం, సామాజిక దూరం పాటించడం వంటివి చేయడం వల్ల కరోనా సోకకుండా జాగ్రత్త పడవచ్చు.*

**– రేదిరా**



## కరోనా మహమ్మారికి బలైన పారేపల్లి నర్సింహారావు

# అశ్రునివాళి

- దేవీప్రసాద్ జువ్వాడి
98499 96099

సుధాకర్ ఆధార నామం నరసింహరావు
అతడెందరికో బంధువు, కొందరికి ఆత్మ బంధువు
మరెందరికో స్నేహబంధువు
అతనితో స్నేహం సుమదురం
అతని సాంగత్యం-సంతోషం, సంతృప్తి
ముఖంపై చెరుగని చిరునవ్వు
పలుకులో మృధుస్వభావం, పిలుపులో ఆప్యాయ పలకరింత
అతని వ్యక్తిత్వానికి వన్నె తెచ్చిన మచ్చుతునకలు
ఆ మనిషి నిలువెత్తు మానవత్వానికి నిదర్శనం

ఉన్నట్టుండి ఆకస్మాత్తుగా విలయ తాండవం చేస్తూ
ఉప్పెనలా వచ్చి కరాళ స్పర్శతో అతన్ని తడుతూ
కరోనా రాసిన మరణశాసనం ఒక చేదునిజం
పొద్దున్నే వార్త వినగానే ఎందరిలోనో విభ్రాంతి, విషాదం
అందరిలోనూ నైరాశ్యం, వైరాగ్యం, నిశ్శబ్ద ఘోష
'జాతస్య మరణం ధృవం' పుట్టిన ప్రతి మనిషీ మరణించక తప్పదు
జీవిత చరమాంకం ఎలా ఉన్నా స్వీకరించవలసిందే
కాని నాలుగు దశాబ్దాల పరిచయం, బంధుత్వం
అన్నీ మరచిపోయి చెప్పకుండా ఎలా వెళ్ళిపోయావు మిత్రమా!
ఇల్లు వదిలిపోయినంత సులభంగా ఈ లోకాన్ని వదిలి వెళ్ళి పోయావు
అందరూ చూస్తుండగానే
కళ్ళముందునుండే కలలా, అలలా మటుమాయమయ్యావు
కరోనా రాక్షసికి బలైపోయావు, కాలగర్భంలో కలిసిపోయావు

కరోనా ఆంక్షల్లో...
అంతిమ యాత్రలో ఆప్తులు ఆఖరి చూపుకు నోచుకోకున్నా
వారు నిశ్శబ్దంగా రాల్చిన అశ్రుబిందువులు
అతని కుటుంబ సభ్యులకు ఓదార్పులు
అతని జ్ఞాపకాలు చెదరిపోవు, అనుబంధాలు అణిగిపోవు
అభిమానాలు అలసిపోవు, మమకారాలు మాసిపోవు
అతనొక మరణం లేని మనిషి
ఇవిగో నీ కోసం నా రెండు కన్నీటి చుక్కలు
ఇవే నేను నీకు సమర్పించే పుష్పగుచ్ఛాలు

(26 జూన్ 2020న కరోనా మహమ్మారికి బలైన సంఘ సీనియర్ సభ్యులు, ఆలిండియా బిల్డర్స్ అసోసియేషన్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పారేపల్లి నర్సింహారావు. చివ్వెంల గ్రామం, సూర్యాపేట మండలం గారికి నివాళి) •

**గమనిక:** వెలమ వైజయంతి ద్వైమాస పత్రిక చూడముచ్చటగా ముద్రించబడి మీ తలుపుతడుతున్న విషయం మీకందరికీ తెలిసిందే. వెలమ సామాజిక వర్గంలో ఎందరో ప్రముఖ వ్యాపార, వాణిజ్యవేత్తలు ఉన్నారు. మీ వాణిజ్య మరియు వివాహాది శుభకార్యాల ప్రకటనలు వెలమ వైజయంతి పత్రికలో ఇచ్చి పత్రిక ఆర్థిక పరిపుష్టికి సహకరించగలరని మనవి చేస్తున్నాము. అలాగే వెలమలో ఎందరో కవులు, రచయితలు, ఔత్సాహికులు ఉన్నారు. వారు వారి రచనలను వెలమ వైజయంతికి పంపి పత్రిక సకాలంలో ముద్రించుటకు సహకరించగలరని ప్రార్థిస్తున్నాము. **- సంపాదక మండలి**

## నందనం కర్షక సహకార సంఘం ఛైర్మెన్‌గా...

# ఏకగ్రీవంగా ఎన్నికైన మర్నేని రవీందర్ రావు



నిరాడంబర కర్షకప్రియులు, నిస్వార్థ నవతర నాయకులు, ఆధ్యాత్మిక సేవా తత్పరులు, ప్రజాసేవనే పరమార్థంగా భావించే పరోపకార స్పూర్తి ప్రధాత దాదాపు మూడు దశాబ్దాల పైగా ప్రజా సేవలోనున్న శ్రీ మర్నేని రవీందర్ రావు ఇటీవల జరిగిన నందనం కర్షక సహకారసంఘం ఎన్నికల్లో ఏకగ్రీవంగా చైర్మె న్‌గా ఎన్నుకోబడి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా వెలమ వైజయంతి సంపాదక మండలి వారికి శుభాభినందనలు తెలియజేస్తున్నది

వరంగల్ జిల్లా ఐనవోలు గ్రామ వాస్తవ్యులైన ప్రముఖ స్వాతంత్ర్యసమరయోధులు స్వర్గీయ మార్నేని మాధవ రావు, శ్రీమతి ప్రమీలగార్లకు 1963 నవంబర్ 27న జన్మించిన రవీందర్ రావు తన తండ్రిని స్పూర్తిగా తీసుకొని విద్యార్థిదశలోనే కొంత వరకు నాయకత్వ లక్షణాలు పుణికి పుచ్చుకున్నారు. అయితే ప్రస్తుత పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖామాత్యులు శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు గారికి అత్యంత సన్నిహితులు కావడంచేత రాజకీయ రంగంలో వారి ప్రోత్సాహమే తనను ప్రజా సేవలో నిమగ్నం చేసిందంటున్న రవీందర్ రావు గ్ర్యాడ్యుయేట్ అనిపించుకున్న తర్వాత 1987లో మొట్టమొదట తన స్వగ్రామంలోని పిఎసిఎస్ సొసైటీ ఛైర్మెన్ గా ఎన్నుకోబడినారు.

ఐనవోలు శ్రీ మల్లిఖార్జున స్వామి దేవస్థానానికి ప్రసిద్ధిగాంచిన శైవక్షేత్రంగా పేరుంది. ఈ ఆలయానికి వీరి పూర్వీకులే ధర్మకర్తలుగా బాధ్యత వహించే వారు. అందువలన రవీందర్ రావు సేవా తత్పరతను గుర్తించిన భక్తజనుల కోరిక మేరకు 1995లో ఛైర్మెన్ బాధ్యతలు చేపట్టారు. ఆనాటి నుండి 2003 వరకు అంటే 9 సంవత్సరాలు దేవస్థానం ఛైర్మెన్‌గా ఎంతో అభివృద్ధిని సాధించారు. దేవాలయ అభివృద్ధి కొరకు ముఖ్యమంత్రి నిధుల నుండి కొంత ఇతర సంస్థల నుండి ఇంకొంత మొత్తం దాదాపు 6 కోట్లు వరకు వెచ్చించి ఎంతో అభివృద్ధితో పాటు ఆలయ ప్రాంగణంలో పలు కార్యక్రమాలు ఎళ్ళవేలలా జరిగేలా చర్యలు చేపట్టారు. 2004-2006 వరకు వరంగల్ జిల్లా టిడిపి అధికార ప్రతినిధిగా కొనసాగారు. 2006లో వర్ధన్నపేట జెడ్‌పిటిసి పోటీలో ప్రముఖ కాంగ్రెస్ అభ్యర్థిపై విజయం సాధించి, జిల్లా పరిషత్‌లో టిడిపి ఫ్లోర్ లీడర్‌గా ఎప్పటికప్పుడు తన గళాన్ని వినిపించేవారు. ఆ తర్వాత ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకత ఎంతైనా ఉందని భావించి తన గ్రామంలోనే ఉద్యమనేత శ్రీ కెసిఆర్ సమక్షంలోనే టిఆర్‌ఎస్ పార్టీలో చేరారు. 2014-2019 కాలపరిమితికి గాను వర్ధన్నపేట ఎంపిపిగా సేవలందించారు. అంతేకాకుండా 2009 నుండి ఇప్పటికి ఉమ్మడి వరంగల్ జిల్లా టిఆర్‌ఎస్ పార్టీ రైతు విభాగం అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. అయితే ఈ మధ్య



జరిగిన ప్రాంతీయ సహకార సంఘాల ఎన్నికలలో గెలుపొందిన వారిలో రెడ్డి వర్గానిది అధిక సంఖ్య అయినా రవీందర్ రావు కార్యదీక్షాదక్షతను గుర్తించిన అధిష్టానం ఏకగ్రీవంగా డిసిసిబి ఛైర్మెన్‌గా అవకాశం కల్పించింది.

ఇక వీరి కుటుంబ విషయానికొస్తే వీరి అర్ధాంగి శ్రీమతి మధుమతి ధర్మారం మండలం ఖిలా వనపర్తికి చెందిన శ్రీ మెట్‌పల్లి వెంకట రామారావు, శ్రీమతి జయప్రదల కుమార్తె. శ్రీమతి జయప్రద గారి పుట్టినిల్లు కూడా రాజకీయ అనుభవాన్ని గడించినవారే కనుక వీరు రవీందర్ రావు గారి బాధ్యతల్లో పాలుపంచుకొంటూ ప్రోత్సహించడం చేత వారిని ప్రస్తుతం ఐనవోలు ఎంపిపి పదవి వరించింది. ఈ విధంగా చాలా అరుదుగా లభించే ఈ అవకాశం వీరికి లభించడం హర్షణీయం. వీరి ఏకైక కుమార్తె రిషిత బిబిఏ పూర్తి చేసి ఉన్నత చదువులపై దృష్టి సారించింది. •

## బౌరంపేటలోని విఎన్‌ఆర్ సీనియర్ సిటీజెన్స్ హోమ్‌లో

# స్వర్గీయ వడ్డేపల్లి నర్సింగ రావు జయంతి వేడుకలు



దుండిగల్ గండి మైసమ్మ మండల పరిధిలోని బౌరంపేటలో ప్రకృతి రమణీయత మధ్య ఉన్న వి.ఎన్.ఆర్ సీనియర్ సిటీజెన్స్ హోంలో స్వర్గీయ వడ్డేపల్లి నర్సింగ రావు 68వ జయంతి వేడుకలను కన్నుల పండుగగా నిర్వహించినట్లు ఐవా సీనియర్ ఉపాధ్యక్షులు, విఎన్ఆర్ సీనియర్ సిటీజెన్స్ హోం సబ్ కమిటీ కో–ఆర్డినేటర్ శ్రీమతి జువ్వాడి ఇందిరా రావు తెలిపారు.

స్వర్గీయ వడ్డేపల్లి నర్సింగ రావు కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. వారి త్యాగమయమైన జీవనయానంలోని మధుర జ్ఞాపకాలను వారి కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు, శ్రేయోభిలాషులు నెమరు వేసుకున్నారు. నాటి ఆంధ్రప్రదేశ్ వెలమ అసోసియేషన్‌కు మూడు దఫాలుగా అధ్యక్షులుగా ఉన్న కాలంలో స్వర్గీయ వడ్డేపల్లి నర్సింగ రావు సంఘ అభివృద్ధికి విశేష కృషి చేశారని, వారి కాలాన్ని స్వర్ణ యుగంగా చెప్పక తప్పదని శ్రీమతి జువ్వాడి ఇందిరా రావు చెప్పారు.

ఈ కార్యక్రమంలో ఐవా సీనియర్ ఉపాధ్యక్షులు, విఎన్ఆర్ హోం సీనియర్ సిటీజెన్స్ హోం సబ్ కమిటీ కో–ఆర్డినేటర్ శ్రీమతి జువ్వాడి ఇందిరా రావు, స్వర్గీయ వడ్డేపల్లి నర్సింగ రావు తనయులు శ్రీ వడ్డేపల్లి రాజేశ్వర్ రావు, శ్రీ వడ్డేపల్లి దామోదర్ రావు, శ్రీ సుధాకర్ రావు, శ్రీ వెన్నమనేని వెంకటేశ్వర్ రావు, శ్రీ చెన్నమనేని జగన్‌మోహన్ రావులతోపాటు సబ్‌కమిటీ, కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

ప్రతి ఏటా స్వర్గీయ వడ్డేపల్లి నర్సింగ రావు జయంతి, వర్ధంతి వేడుకలను బౌరంపేటలోని విఎన్ఆర్ సీనియర్ సిటీజెన్స్ హోంలో కన్నుల పండుగగా నిర్వహిస్తున్నట్లు శ్రీమతి జువ్వాడి ఇందిరా రావు తెలిపారు. •



### కరీంనగర్‌లో 97వ జయంతి వేడుకలు ...

# మచ్చలేని మహానాయకుడు జువ్వాడి చొక్కారావు



స్వర్గీయ జువ్వాడి చొక్కారావు 97వ జయంతి సందర్భంగా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు శ్రీ జువ్వాడి నిఖిల్ చక్రవర్తి ఆధ్వర్యంలో స్వర్గీయ చొక్కారావుగారి కాంస్య విగ్రహానికి పూల మాల వేసి వారికి ఘన నివాళులర్పించారు. కార్కానగడ్డలోని వృద్ధులు, వికలాంగుల ఆశ్రమంలో పండ్లు పంపిణీ చేశారు. అలాగే ఇరుకుల్లలోని పద్మనాయక వృద్ధాశ్రమంలో గ్రామ మాజీ సర్పంచి శ్రీ జువ్వాడి మారుతిరావు, శ్రీ నిఖిల్ చక్రవర్తిల ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు.

కరీంనగర్ మండల పరిధిలోని ఇరుకుల్ల గ్రామంలో 1923 ఆగష్టు 19న జన్మించిన స్వర్గీయ జువ్వాడి చొక్కారావు మూడుసార్లు శాసన సభ్యునిగా, మూడుసార్లు పార్లమెంటు సభ్యునిగా రాష్ట్ర, దేశ ప్రజల సేవలో తరించారు. అన్నదాత ఆప్తునిగా, అజాతశత్రువుగా వీరికి పేరుంది. కుండబద్దలు కొట్టినట్లు మాట్లాడే స్వర్గీయ జువ్వాడి చొక్కారావుకు యధార్థవాదిగా పేరుంది.

30 ఏళ్ళ వయస్సులోనే రాజకీయ ఆరంగేట్రం చేసిన వీరు విద్యార్థి నాయకుడుగా, ఆర్యసమాజ్ సారథిగా, హైదరాబాద్ రాష్ట్ర విమోచనోద్యమంలో కీలక పాత్ర పోషించారు. రాష్ట్ర సహకార ఉద్యమానికి నూతన జవసత్వాలను ఒసంగిన ఘనత 'జువ్వాడి'కే దక్కుతుంది. 1957, 1967, 1972లో శాసన సభ్యులుగా ఎన్నికైన వీరు రవాణా,వ్యవసాయం, చక్కెర పరిశ్రమ, దేవాదాయ ధర్మాదాయ, పరిశ్రమల శాఖామంత్రిగా సమర్థవంతమైన బాధ్యతలు నిర్వర్తించారు. 1984లో 8వ లోక్‌సభకు, 1989లో 9వ లోక్‌సభకు, 1991లో 10వ లోక్‌సభకు కరీంనగర్ పార్లమెంటు నియోజక వర్గం నుండి ఎన్నికయ్యారు.

వ్యవసాయ రంగంపై వేసిన జాయింట్ పార్లమెంటరీ కమిటి ఛైర్మెన్‌గా కేంద్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించారు. 8వ లోకసభలో పబ్లిక్ అకౌంట్స్ కమిటి సభ్యునిగా, 9వ లోక్ సభలో అంచనాల కమిటీ సభ్యుడిగా ఉన్నారు. పార్టీపరంగా కరీంనగర్ డిసిసి అధ్యక్షునిగా, పిసిసి కార్యవర్గ సభ్యునిగా, ప్రధాన కార్యదర్శిగా, ఉపాధ్యక్షునిగా, ఎన్నికల కమిటి సభ్యునిగా, రీజినల్ కమిటీ ఛైర్మెన్‌గా పార్టీ ప్రతిష్టతను ఇనుమడింపజేశారు. ఏఐసిసి సభ్యునిగా కూడా పార్టీకి సేవ లందించారు.

కరీంనగర్ జిల్లా పరిషత్ ఛైర్మెన్‌గా జిల్లా సమగ్రాభివృద్ధికి విశేష కృషి చేశారు. మహదేవ్‌పూర్ మండలం కాళేశ్వర క్షేత్రాభివృద్ధికి స్వర్గీయ జువ్వాడి చొక్కారావు చేసిన కృషి చిరస్మరణీయం. ఆధ్యాత్మిక చింతనాపరుడైన స్వర్గీయ చొక్కారావు మానస సరోవరాన్ని సందర్శించారు. నిజాయితీ, నిబద్ధతలకు నిలువుటద్దం, ఆధ్యాత్మిక చింతనాపరులైన స్వర్గీయ జువ్వాడి చొక్కారావుకు ముగ్గురు కుమారులు, ఇద్దరు కూతుళ్ళున్నారు.

1996లో జరిగిన ఎన్నికల అనంతరం క్రియాశీల రాజకీయాలకు దూరమయ్యారు. స్వర్గీయ జువ్వాడి చొక్కారావు జయంతి సందర్భంగా ఐవా కార్యవర్గం, వెలమ వైజయంతి ఘన నివాళులర్పిస్తుంది. •






### 'ఐవా' తో 'వానా' విడదీయులేని బంధం ...

# అడాప్ట్ ది స్టూడెంట్, ఉపకార వేతనాలకు 'వానా' వితరణ

అమెరికాలోని ప్రవాస పద్మనాయక వెలమలు స్థాపించిన 'వానా' ఐవాకు అనుబంధంగా ఉంటూ నిరుపేద వెలమ విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపుతుంది. అడాప్ట్ ది స్టూడెంట్ కార్యక్రమానికి అండగా నిలిచిన 'వానా' పేద విద్యార్థులను దత్తత తీసుకొని వారిని మంచి ప్రయోజకులుగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తుంది. ప్రతి ఏటా నిరుపేద వెలమ విద్యార్థులకిచ్చే ఉపకార వేతనాల కార్యక్రమంలోను 'వానా' తన వంతు సహకారం అందిస్తున్నట్లు 'వానా' అధ్యక్షులు శ్రీ పర్వతనేని నర్సింగ రావు తెలిపారు. మానవతా హృదయంతో దాతృత్వ స్వభావం కల్గిన దాతలెందరో 'వానా'కు అండగా ఉన్నారని ఆయన తెలిపారు. 'వానా' కార్యక్రమాలకు, చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలకు సహకరిస్తున్న దాతల వివరాలను ఆయన ప్రకటించారు. వీరిలో శ్రీ విరియాల సుధాకర్ రావు, శ్రీ నీలగిరి వెంకట రామకృష్ణా రావు, శ్రీ జలగం శ్రీకాంత్, శ్రీ పొట్లపల్లి అశ్విన్, శ్రీ మాధవరం అమిత్, శ్రీ దొంతినేని వరప్రసాద్, శ్రీ నాగినేని సతీష్, శ్రీమతి గునుగంటి వెంకట హరిత, శ్రీ దొంతినేని లక్ష్మికాంత్, శ్రీ వేనేపల్లి భాస్కర్ రావు, శ్రీ గన్నమనేని అరుణ్, శ్రీ పొట్లపల్లి యశోవర్ధన్, శ్రీ తాళ్ళపల్లి కిషన్, శ్రీ యాచమనేని విష్ణు, శ్రీ రంగినేని రాజాచంద్ర, శ్రీ ఎర్రబెల్లి ప్రసాద్, శ్రీ తాండ్ర వెంకట్, శ్రీ మెన్నేని రమణ, శ్రీ బియ్యాల శ్రీరంగ, శ్రీ పొల్సాని అమర్, శ్రీ అభి, శ్రీ శ్రీకాంత్, శ్రీ మహేందర్, శ్రీ సురభి శ్రవణ్, శ్రీ ఇను




గంటి శ్యామ్, శ్రీ బీరెల్లి రామకృష్ణా రావు, శ్రీ వాల కమల్, శ్రీ మాధవనేని శ్రీకర్ రావు, శ్రీమతి తక్కళ్ళపల్లి అర్పిత, శ్రీ గండ్ర కృష్ణ, శ్రీమతి బుద్ధినేని మమత, శ్రీమతి మెట్టపల్లి అనుపమ, శ్రీమతి బోయినిపల్లి రోహిణి, శ్రీమతి హరిత, శ్రీమతి అన్నమనేని అర్చన లున్నారని వీరిందరికీ 'వానా' ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తుందని, ఈ సహకారాన్ని ఎల్లప్పుడూ కొనసాగించాలని 'వానా' అధ్యక్షులు శ్రీ పర్వతనేని నర్సింగ రావు విజ్ఞప్తి చేశారు.

వానా, ఐవా చేపట్టే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలలో భాగస్వామ్యం వహిస్తుందని స్పష్టం చేశారు.

వానా స్కాలర్‌షిప్ టీమ్ సభ్యులు శ్రీ రంగినేని రాజాచంద్ర, శ్రీ దొంతినేని లక్ష్మీకాంత్, శ్రీ కలకుంట్ల అను, శ్రీ ధరణీపతి రవి, శ్రీ వాల కమల్,శ్రీ తాళ్ళపల్లి కిషన్ రావు, శ్రీ మాధవనేని శ్రీకర్ రావులు నిధుల సమీకరణ దరఖాస్తుల పరిశీలనలో అందిస్తున్న సేవలను ఆయన ప్రశంసించారు.

'ఐవా' అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు గత ఎన్నో ఏళ్ళ నుండి భారీ మొత్తంలో విరాళాలు ఇస్తున్న శ్రీ విరియాల సుధాకర్ రావు, శ్రీ ఎర్రబెల్లి ప్రసాద్‌రావులకు వానా అధ్యక్షులు శ్రీ పర్వతనేని నర్సింగ రావు, ఐవా ప్రధాన కార్యదర్శి శ్రీ పూస్కూరు శ్రీకాంత్ రావులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వీరి సహకారం చేయూత భవిష్యత్తులో కూడా కొనసాగుతుందన్న ఆశాభావాన్ని వారు వ్యక్తం చేశారు.

'ఐవా', 'వానా' సంయుక్తంగా నిర్వహించే కార్యక్రమాలకు సంపూర్ణ సహకారమందిస్తున్న వానా ఉపాధ్యక్షులు శ్రీ తాండ్ర వెంకట్, శ్రీ ఇనగంటి శ్యామ్, శ్రీ విరియాల కిషన్ రావు, శ్రీ ఎర్రబెల్లి ప్రసాద్ రావు, శ్రీ కలకుంట్ల అనులు అందిస్తున్న సహకారానికి 'వానా' అధ్యక్షులు కృతజ్ఞతలు తెలిపారు. •



*జీవితమనేది గౌరవం కోసం ప్రతి రోజు చేసే ఓ తేలికపాటి సమరం. ఎదుటి వాళ్ళ నుండి మనం తీసుకొనేటప్పుడు కంటే ఎదుటి వాళ్ళకి మనం ఇచ్చేటప్పుడే వందరెట్లు వేగంగా పెరుగుతుంది. ఈ కోవకు చెందినవారే శ్రీ గండ్ర యాదగిరి రావు. ఎంత సంపాదించామన్నది ముఖ్యం కాదు సాటి మనిషికి ఏ రీతిన సాయపడ్డామన్నదే ముఖ్యమని భావిస్తారు. దాతృత్వ స్వభావం కలిగి, పరోపకార గుణాన్ని నరనరాన జీర్ణించుకొన్న శ్రీ గండ్ర యాదగిరి రావు నిరాడంబర వ్యక్తిత్వం, మాటల్లోని గాంభీర్యం, హుందాతనం, నీతి, నిజాయితి ఆయన ఎంచుకున్న రంగంలో కీర్తి ప్రతిష్టలను ఆపాదించిపెట్టాయి.*

## భావితరాలకు స్ఫూర్తి ప్రధాత...

# శ్రీ గండ్ర యాదగిరి రావు

నిత్యం క్షణం తీరిక లేకున్నా 70 ఏళ్ళ వయస్సులోనూ సమాజం పట్ల తాను నిర్వర్తించాల్సిన బాధ్యతలను నెమరువేస్తూనే ఉంటారు. 'ఐవా' కార్యవర్గంలో 2001-2003 వరకు సభ్యునిగా,2003-2005 వరకు కార్యనిర్వాహక కార్యదర్శిగా వెలమ బంధువులకు సేవలందించిన వీరు హకీంపేట దేవరయాంజల్ గ్రామ పరిధిలోని జూపల్లి బాలమ్మ కళ్యాణ మండప నిర్మాణం, దుండిగల్ గండిమైసమ్మ మండల పరిధిలోని విఎన్ఆర్ సీనియర్ సిటీజెన్స్ హోం నిర్మాణంలోను కీలకపాత్ర పోషించారు. 'ఐవా' సీనియర్ సభ్యులైన వీరు సామాజిక సేవా తత్పరులు. వెలమ సంఘం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఇతోధిక విరాళాలు ఇచ్చిన మానవతావాది. నవతేజ్ ఇన్‌ఫ్రాస్ట్రక్షర్ ప్రై. లి. సంస్థను స్థాపించి జగిత్యాల, రాజన్న సిరిసిల్లా జిల్లాలలో కోట్లాది రూపాయల పనులను చేపట్టి పూర్తి చేశారు. అహాన్ని, అధికార దర్పాన్ని దరి చేరనీయని శ్రీ గండ్ర యాదగిరి రావుకు మంచి స్నేహశీలి, మృధు స్వభావం, మితభాషి, సౌమ్యునిగా గుర్తింపు ఉంది. వీరికి సహధర్మచారిణి శ్రీమతి సౌందర్య ఇద్దరు ఆణిముత్యాల్లాంటి కుమారులున్నారు. రాజన్న సిరిసిల్లా జిల్లా ఎల్లారెడ్డిపేట మండల పరిధిలోని కోరుట్లపేటలో 1950జూన్ 16న స్వర్గీయ గండ్ర కిషన్‌రావు, శ్రీమతి గండ్ర నర్సమ్మ దంపతులకు జన్మించిన శ్రీ యాదగిరి రావు ప్రాథమిక విధ్యాభ్యాసాన్ని ఎల్లారెడ్డిపేట జిల్లా పరిషత్ పాఠశాలలో పూర్తి చేశారు. కామారెడ్డిలో ప్రియూనివర్సిటీ కోర్సు పూర్తి చేసిన వీరు కరీంనగర్ శ్రీ రాజరాజేశ్వర డిగ్రీ కళాశాలలో డిగ్రీ పూర్తి చేశారు. 1975 నుండి 1997వరకు ఆంధ్రప్రదేశ్ మార్క్‌ఫెడ్ ఉద్యోగుల సంఘంలో వివిధ హోదాలలో పని చేశారు. ఆరేళ్ళపాటు ఉద్యోగుల సంఘం అధ్యక్షులుగా సేవలందించారు. తన స్వగ్రామం కోరుట్లపేటలో రక్షిత మంచినీటి పథకానికి భవన సముదాయాన్ని సమకూర్చారు. మినరల్ వాటర్ ప్లాంట్ ద్వారా గ్రామస్తులకు స్వచ్ఛమైన తాగునీటి వసతిని కల్పించారు. గ్రామంలోని సీతారామాంజనేయ స్వామి దేవాలయ పునర్నిర్మాణ కార్యక్రమానికి శ్రీ గండ్ర యాదగిరి రావు ఆర్థిక చేయూత నందించారు. గ్రామ దేవత గుడికి వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం విరాళమందించారు.

'ఐవా' చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు ఉదారంగా విరాళాలు ఇచ్చి సంఘ పురోభివృద్ధికి సహకరించారు.

వేములవాడ వెలమ చౌల్ట్రీ, శ్రీశైలం వెలమ చౌల్ట్రీలకు విరాళాలు ఇవ్వడమే కాకుండా సిరిసిల్లలో నిర్మాణంలో ఉన్న వెలమ వసతి గృహానికి సైతం తనవంతు విరాళాలిచ్చారు. జగిత్యాల వెలమ సంక్షేమ సంఘానికి ఆర్థిక చేయూతనందించారు. కరీంనగర్‌లోని పద్మనాయక కళ్యాణ మండపంలో నిర్మించిన ఏ.సి. హాలుకు ఒక లక్ష రూపాయలు విరాళమిచ్చారు.







పెద్ద కుమారుడు గంద్ర ప్రమోద్ కుమార్ కర్నాటక రాష్ట్రం దావణగేరె లోని బాపూజీ సెంట్రల్ డెంటల్ కళాశాలలో బిడిఎస్ పూర్తి చేశారు. చెన్నైలోని మీనాక్షి అమ్మల్ డెంటల్ కళాశాలలో ఎండిఎస్ పూర్తి చేశారు. ప్రస్తుతం వీరు భాస్కర డెంటల్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. వీరు డెంటల్ కౌన్సిల్‌కు తెలంగాణ రాష్ట్రం నుండి సభ్యులుగాను, ఆల్ ఇండియా డెంటల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యునిగా ఉన్నారు. వీరి సహధర్మచారిణి శ్రీమతి అర్మిత్ కౌర్ అమెరికాలో పబ్లిక్ హెల్త్‌లోచేరి తర్వాత అపోలో టెలిమెడిసిన్ విభాగంలో సీనియర్ మెడికల్ ఆఫీసర్‌గా పని చేస్తున్నారు. శ్రీ ప్రమోద్ కుమార్ దంపతులకు ఒక కుమార్తె, కుమారుడున్నారు. కూతురు చి. నిత్యాశ్రీ పదవ తరగతి చదువుతుండగా, కుమారుడు గంద్ర హర్ష్ 5వ తరగతి చదువుతున్నాడు. నిత్యాశ్రీ ఆంగ్ల నినాదాలు ఇచ్చిన సందర్భంగా తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ఇన్‌కంటాక్స్ కమీషనర్‌ల నుండి అవార్డు నందుకొన్నారు.

శ్రీ యాదగిరి రావు రెండవ కుమారుడు గంద్ర పవన్‌కుమార్ దశాబ్ద కాలం పాటు ఆస్ట్రేలియాలో ఉండి స్వదేశానికి తిరిగి వచ్చారు. ప్రస్తుతం వీరు తండ్రి స్థాపించిన ప్రతిష్ఠాత్మక కంపెనీలో ఎగిక్యూటీవ్ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. వీరి సహధర్మచారిణి శ్రీమతి సంహిత ఇంజనీరింగ్ పట్టభద్రురాలు. వీరు సాఫ్ట్‌వేర్ ప్రోగ్రాం ఆఫీసర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. వీరికి ఒక కూతురు, కుమారుడు ఉన్నారు. కూతురు శ్రీనిధి పదవ తరగతి చదువుతుండగా కుమారుడు సమర్థ్ 4వ తరగతి చదువుతున్నాడు.

శ్రీ గంద్ర యాదగిరి రావు దాతృత్వ స్వభావాన్ని 'ఐవా' కార్యవర్గం, వెలమ వైజయంతి అభినందించింది. •

# ముఖ్యమంత్రి సహాయనిధికి కరోనా నియంత్రణకు ప్రముఖుల విరాళాలు




తెలంగాణ రాష్ట్రంలో కరోనా మహమ్మారిని నియంత్రించి కరోనా బాధితులకు మెరుగైన వైద్య సహాయం అందించేందుకు మానవత్వం పరిమళించిన దాతలెందరో ముందుకు వచ్చారు. వీరి కోవలో పద్మనాయక వెలమ జాతి ఆణిముత్యాలు, దాతృత్వం మూర్తీభవించిన మానవతావాదులు శ్రీ రామడుగు రాందేవ్ రావు 25 లక్షలు, శ్రీ పొల్కంపల్లి రాందేవ్ రావు 25 లక్షలు, శ్రీ జూకంటి హన్మంత రావు 25 లక్షలు, శ్రీ బండారి సుధాకర్ రావు లోటస్ 15 లక్షలు, శ్రీ నీలగిరి దివాకర్ రావు 10 లక్షలు, ప్రియదర్శి శ్రీ ఎన్. రాంమోహన్ రావు 5 లక్షలు, శాసన మండలి సభ్యులు శ్రీ కూర్మయ్యగారి నవీన్ రావు 25 లక్షలు, శ్రీ గంద్ర యాదగిరి రావు 10 లక్షలు, కిమ్స్ విద్యా సంస్థల అధినేత శ్రీ పేరాల రవీందర్ రావు 2 లక్షలు, శ్రీమతి ఐల్నేని దీపికా రావు లక్ష రూపాయలు, సంఘ మాజీ అధ్యక్షులు, శాసన మండలి మాజీ సభ్యులు శ్రీ చెన్నాడి సుధాకర్ రావు 10 లక్షల రూపాయలను విరాళాలుగా అందించి వారి దాతృత్వాన్ని, గొప్ప మనవతవాదాన్ని చాటుకొన్నారు. వీరితో పాటు కరీంనగర్ ఎస్‌విజి గ్రానైట్స్ అధినేత శ్రీ తక్కళ్ళపెల్లి రవీందర్ రావు 10 లక్షలు, పాలమూరు గ్రిల్ శ్రీ రాజేశ్వర్ రావు 5 లక్షలు, శ్రీ మాధవరం రంగారావు 10 లక్షల రూపాయలు విరాళాలను ముఖ్యమంత్రి సహాయనిధికి అందించారు. వీరంతా ఐవా సభ్యులే వీరి దాతృత్వ స్వభావాన్ని 'ఐవా' కార్యవర్గం అభినందించింది. •

### కరీంనగర్ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు డైరెక్టర్‌గా...

# ముప్పాళ్ళ రాంచందర్ రావు ఎన్నిక



ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు డైరెక్టర్‌గా బీర్‌పూర్ సింగిల్ విండో ఛైర్మెన్ శ్రీ ముప్పాళ్ళ రాంచందర్ రావు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

శ్రీ రాంచందర్ రావు మార్చి 5, 1953న జగిత్యాల్ జిల్లా, బీర్‌పూర్ గ్రామంలో జన్మించారు. మొదటిసారి 1987-1994 వరకు బీర్‌పూర్ గ్రామ సర్పంచ్‌గా, సారంగపూర్ మండల ఉపాధ్యక్షులుగా పని చేశారు. 1995 నుండి 2000 వరకు సారంగపూర్ మండల ప్రజా పరిషత్ అధ్యక్షులుగా పని చేశారు. 1981 నుండి 2020 వరకు ఐదు సార్లు బీర్‌పూర్ సింగిల్ విండో ఛైర్మెన్‌గా ఎన్నికైనారు. 1992 నుండి 1995 జిల్లా కోపరేటీవ్ మార్కెటింగ్ సొసైటీ డైరెక్టర్‌గా పని చేశారు. వీరు జగిత్యాల్ వెలమ సంక్షేమ మండలి అధ్యక్షులుగా 2012-2014, 2014-2016 వరకు రెండు పర్యాయాలు సేవలందించారు.

శ్రీ ముప్పాళ్ళ రాంచందర్ రావు సతీమణి శ్రీమతి జలజ సారంగపూర్ జెడ్పీటీసిగా 2001 నుండి 2016 వరకు పని చేశారు. వీరి కుమారుడు శ్రీ సునీల్ కుమార్ లండన్‌లో వ్యాపార రీత్యా స్థిరపడ్డారు. •

## జగిత్యాల జిల్లా వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు

| పేరు | గ్రామం | మండలం |
|---|---|---|
| శ్రీ అయిల్నేని జగన్మోహన్ రావు | పైడిమడుగు | కోరుట్ల |
| శ్రీ మెన్నేని రవీందర్ రావు | వల్లంపల్లి | మేడిపల్లి |
| శ్రీ జోగినిపల్లి సందీప్ రావు | కల్లెడ | జగిత్యాల |
| శ్రీ అయిల్నేని సాగర్ రావు | పోతారం | మల్యాల |
| శ్రీ బోయినిపల్లి మధుసూదన్ రావు | నూకపెల్లి | మల్యాల |
| శ్రీ మెన్నేని రాజానర్సింగ రావు | కొడిమ్యాల | కొడిమ్యాల |
| శ్రీ ముప్పాళ్ళ రాంచందర్ రావు | బీర్‌పూర్ | బీర్‌పూర్ |
| శ్రీ వోరుగంటి వెంకట రమణారావు | పెగడపల్లి | పెగడపల్లి |
| శ్రీ సుంకిశాల రాజా సుమన్ రావు | గొల్లపెల్లి | గొల్లపెల్లి |
| శ్రీ పోల్సాని నవీన్ రావు | కొల్వాయి | బీర్‌పూర్ |

## జగిత్యాల జిల్లా పురపాలక సంఘం

| పేరు | హోదా | పట్టణం |
|---|---|---|
| శ్రీమతి గంద్ర రమాదేవి | ఉపాధ్యక్షులు | రాయికల్ |
| శ్రీ బోయినిపల్లి చంద్రశేఖర్ రావు | కౌన్సిలర్ | కోరుట్ల |
| శ్రీమతి వొద్ది శ్రీలత రామ్మోహన్ రావు | కౌన్సిలర్ | జగిత్యాల |

# వలస కూలీల గోస చూడలేక తల్లడిల్లిన పసి హృదయం




తెలంగాణ రాష్ట్రంలో కరోనా మహమ్మారి చాపక్రింద నీరులా విస్తరించడంతో వైరస్ వ్యాప్తి నియంత్రణ కోసం రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు రెండు నెలలపాటు లాక్‌డౌన్ ప్రకటించింది. దీంతో రెక్కాడితేగాని డొక్కాడని వలస కూలీల జీవనం దుర్భరమైపోయింది. తినడానికి తిండికోసం ఎదురుచూసే పరిస్థితులు తలెత్తాయి. దీంతో మానవతావాదులు, దాతృత్వ స్వభావం కల్గినవారు, స్వచ్ఛంద సంస్థలు.. ఇలా ఎంతో మంది వారి కడుపులు నింపే ప్రయత్నం చేశారు. తోచిన విధంగా నిత్యావసర సరుకుల కిట్లను లక్షలాదిగా పేదలు, వలస కూలీలకు అందించి వారి మానవతావాదాన్ని చాటుకున్నారు. ఈ కరోనా కరాళ నృత్యానికి చలించిన 11 ఏళ్ళ పసి హృదయం చలించి పోయింది. ఇంటర్నేషనల్ స్కూల్‌లో 6వ గ్రేడు చదువుతున్న చిన్నారి నెమల్ల రిధి తన కుటుంబ సభ్యులు, మిత్రుల వద్ద దాదాపు లక్షా 20 వేల రూపాయల విరాళం సేకరించింది. ఈ డబ్బుతో దాదాపు 200 నిత్యావసర సరుకుల కిట్లను కుటుంబ సభ్యుల సహకారంతో తయారు చేయించి స్థానిక పోలీసుల ద్వారా శేరిలింగంపల్లి ప్రాంతంలోని వలస కూలీలకు అందించింది. అయితే ఇంతటితోనే తన కర్తవ్యం పూర్తయ్యిందని భావించక దాతల దాతృత్వం కోసం ఒక వెబ్‌సైట్‌ను రూపొందించింది. పసి హృదయ స్పందనకు చలించిన దాతలెందరో ముందుకు వచ్చారు. దీంతో దాదాపు 11లక్షల 20 వేల రూపాయలను సేకరించి కరోనా నిత్యావసర సరుకుల కిట్లను తయారు చేయించి సైబరాబాద్ డిసిపి శ్రీ వెంకటేశ్వర్ రావుకు అందించింది. 650 రూపాయల విలువైన 5కిలోల బియ్యం, కిలో ఉప్పు, కారం, కిలో వంటనూనె, రెండు సబ్బులతో 2250 ప్రత్యేక కరోనా నిత్యావసర కిట్లను కుటుంబ సభ్యుల సహకారంతో తయారు చేయించింది.

రిధి వయస్సులో చిన్నదైనా మనస్సు మాత్రం దొడ్డదని నిరూపించింది. శ్రీమతి వంగపల్లి శిల్ప, శ్రీ నెమల్ల రాంకుమార్ దంపతుల ముద్దుల కూతురైన రిధి లక్సెట్టిపేట శాసన సభ మాజీ సభ్యులు శ్రీ మురళీమనోహార్ రావు మనవరాలు. రిధి హృదయస్పందనకు ఐవా కార్యవర్గం ధన్యవాదాలు తెలిపి చిన్నారిని ఆశీర్వదించింది. •

# కరీంనగర్ నగర మేయర్‌కు నెల జీతం విరాళం



కరీంనగర్‌కు చెందిన మాజీ మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ నడిపెల్లి అశోక్ రావు కూతురు కుమారి నడిపెల్లి అక్షిత హైదరాబాద్‌లోని డెలాయిట్ కంపెనీలో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తున్నది. తన నెల జీతం 60 వేల రూపాయలను విరాళంగా కరీంనగర్ నగర పాలక సంస్థ మేయర్ శ్రీ యాదగిరి సునీల్ రావుకు అందించింది. కుమారి నడిపెల్లి అక్షిత దాతృత్వాన్ని మేయర్ శ్రీ సునీల్‌రావుతో పాటు ఐవా కార్యవర్గం అభినందించింది. •

# పారేపల్లి నర్సింహా రావు అకాల మరణం



జీవితంలో అందివచ్చిన అవకాశాలతో పెద్ద పెద్ద బ్రిడ్జ్‌ల నిర్మాణం, రైల్వే ప్రాజెక్టులలో పలు రాష్ట్రాల్లో కాంట్రాక్టర్‌గా ప్రముఖ స్థానం సంపాదించిన పారేపల్లి నర్సింహా రావు 26 జూన్ 2020 నాడు న్యుమోనియా, కరోనాతో బాధపడుతూ మృతి చెందారు. నర్సింహా రావు ఇటీవలే ఆల్ ఇండియా బిల్డర్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్రశాఖ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైనారు. స్నేహంగా నవ్వుతూ, నలుగురిని ఆప్యాయంగా పలుకరిస్తూ మన కమ్యూనిటీలోనే కాకుండా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో మంచి పేరు తెచ్చుకున్న నర్సింహా రావు అకాలమరణం ఎందరినో దిగ్భ్రాంతికి గురి చేసింది.

తెలంగాణలో ఒక చిన్న గ్రామంలో జన్మించి, ఏదో సాధించి ఉన్నత స్థాయికి చేరుకునేందుకు సుమారు 4 దశాబ్దాల క్రితం పి. నర్సింహా రావు అండ్ కంపెనీ స్థాపించి ప్రస్థానం ప్రారంభించిన నర్సింహారావు జీవితం ఎందరికో ఆదర్శం. సాధారణ మార్గదర్శక సూత్రాలతో, త్రికరణ శుద్ధిగా అడుగులు వేసి రోడ్లు, బ్రిడ్జ్‌లు, రైల్వే ప్రాజెక్టులలో కాంట్రాక్టరుగా మన కమ్యూనిటీలో ఒక విజేతగా నిలిచిన మనిషి నర్సింహా రావు.

**కుటుంబ నేపథ్యం:** సన్నిహిత కుటుంబ సభ్యులలో ముద్దుగా సుధాకర్‌గా పిలువబడే నర్సింహా రావు ఉమ్మడి నల్గొండ జిల్లాలో సూర్యపేట ప్రక్కన చివ్వెంల గ్రామంలో 14 జులై 1949లో జన్మించారు. వారి తల్లిదండ్రులు దివంగత సుశీల, శ్రీనివాస్ రావులు. వీరికి ముగ్గురు సోదరీమణులు విజయ, వినోద, విమలలు, ఒక సోదరుడు యాదగిరి రావు స్వగ్రామంలో మరియు సూర్యపేటలో ప్రాథమిక విద్య పూర్తిచేసిన తర్వాత, తాత జానయ్యగారు గారాబంగా పెంచుతుండడంతో చదువు పై శ్రద్ధ చూపడు అని భావించి నర్సింహా రావును హైదరాబాదులో వారి మేనత్త మేడవరం సీతారామమ్మ గారి ఇంటికి పంపించారు. వారు హైదర్‌గూడలో వారి మేనత్త ఇంట్లో ఉంటూ హైస్కూలు చదువు మరియు నానక్‌రామ్ భగవాన్ దాస్ కాలేజీలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. ఆ రోజుల్లో వారికి ఉస్మానియా యూనివర్సిటి విద్యార్థి నాయకులతో, ఉద్యమాలతో సన్నిహిత సంబంధాలు ఉండేవి. ఆనాటి ఉస్మానియా యూనివర్సిటి ఎన్నికల్లో ప్రియ స్నేహితుడు వద్దేపల్లికి చెందిన మణికొండ వాసుదేవ రావుకు బాసటగా నిలిచి యూనివర్సిటి జాయింట్ సెక్రటరీగా ఎన్నిక కావడానికి తోడ్పడ్డారు. మాజీ ఎమ్మెల్సీ యాదగిరి రెడ్డి నర్సింహా రావుకు ఆనాటి సహచరుడే.

డిగ్రీ పూర్తి చేసిన తర్వాత అగ్రికల్చర్ కో-ఆపరేటివ్ బ్యాంక్‌లో ఉద్యోగం వచ్చినా వ్యవసాయంపై మక్కువతో






స్వగ్రామానికి తిరిగి వచ్చి కొన్ని సంవత్సరాలు వ్యవసాయం చేశారు. గ్రామంలో మంచి పేరు సంపాదించారు. ఆ నేపథ్యంలో సోదరసోదరీమణుల బాగోగులు చూసుకొని వారి వివాహాలు జరిపించారు. నర్సింహా రావు భార్య విజయ భర్తను ప్రోత్సహిస్తూ జీవితంలో విజేతగా నిలపడానికి కష్టపడిన ఇల్లాలు. వారి పెద్ద కుమార్తె మమత కూకట్‌పల్లి నివాసి శ్రీ మెన్నేని భూమారావు – రత్నమాల గార్ల కుమారుడు ప్రవీణ్‌కుమార్‌ను వివాహం చేసుకొని, అమెరికాలో చాలా సంవత్సరాలు పనిచేసి రెండు సంవత్సరాల క్రితం ఇండియా వచ్చి స్థిరపడ్డారు. వీరి పిల్లలు మేధ, రోణిత్ – వీరి రెండవ కుమార్తె సమత గజసింగవరానికి చెందిన కొండూరు గాంధీ–రమణాదేవిగార్ల కుమారుడు విశాల్ రావును వివాహం చేసుకొని కొంత కాలం ఇంగ్లాండ్‌లో పనిచేసి ప్రస్తుతం హైదరాబాద్‌లో స్థిరపడ్డారు. వీరి పిల్లలు హయవర్ధన్, నీలిమ, పూర్ణానంద్. నర్సింహా రావు కుమారుడు జగన్‌మోహన్ రావు భార్య దివ్య కూకట్‌పల్లి నివాసి చౌదరి వెంకట్‌రావు–వెంకటలక్ష్మిగార్ల కుమార్తె. జగన్ గత 15 సంవత్సరాలుగా తండ్రికి చేదోడు వాదోడుగా ఉంటూ కాంట్రాక్ట్ పనుల్లో చురుకుగా ఉన్నారు. జగన్ కుమారుడు నిహాల్, కుమార్తె తేజస్వి. హైదరాబాద్‌లో ప్రముఖ నేత్ర వైద్యులుగా పేరొందిన డా॥ పారేపల్లి వెంకటేశ్వర్ రావు, నర్సింహా రావు చిన్నాన్న.

**వ్యాపార నేపథ్యం:** ప్రతి వ్యక్తికి ఊపిరి తీసుకోవడం ఎంతో సహజమో, జీవితంలో సమస్యలు ఎదుర్కోవడం అంతే సహజం. గ్రామంలో కుటుంబ భారంతో వ్యవసాయం చేస్తూ క్రమంగా అది గిట్టుబాటు కాకపోవడంతో భార్య నగలు అమ్మి ఏదైనా వ్యాపారం ప్రారంభించాలని సూర్యాపేటకు మకాం మార్చారు. ఆ క్రమంలో ఎల్లారిగూడెంకు చెందిన రామడుగు వెంకటేశ్వర్ రావు అనే రైల్వే కాంట్రాక్టర్‌తో చిన్న భాగస్వామ్యం కుదుర్చుకొని రైల్వే కాంట్రాక్టుల మెలకువలు నేర్చుకున్నాడు. తదనంతరం ఇంకా పెద్ద ప్రాజెక్టులు చేపట్టాలని సుమారు మూడు దశాబ్దాల క్రితం హైదరాబాద్‌కు మకాం మార్చారు. కాంట్రాక్ట్ రంగంలో అలుపెరుగని వీరుడుగా పేరొందుతూ ఎన్నో ప్రతిష్ఠాత్మకమైన బ్రిడ్జల నిర్మాణం చేపట్టారు. కాంట్రాక్ట్ రంగంలో పెరుగుతున్న సాంకేతికతను, అవకాశాలను అందిపుచ్చుకొని ప్రముఖ కాంట్రాక్టర్‌గా పేరు సంపాదించి ఈ రంగంలో సరికొత్త పోకడల్ని సృష్టించారు. ఆదిలాబాద్ జిల్లా బాదనకుర్తి వద్ద గోదావరి నదిపై వంతెన నిర్మాణం, గోదావరి నదిపై బీర్పూర్–కలమడుగు రోడ్డు వద్ద వంతెన నిర్మాణం, సూర్యపేట జిల్లాలో మట్టపల్లి వద్ద కృష్ణానదిపై వంతెన నిర్మాణం అతని సాంకేతిక పరిజ్ఞానానికి మచ్చుతునకలు. ఇంతేకాకుండా పి. నర్సింహా రావు అండ్ కంపెనీ ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర, గోవాలాంటి రాష్ట్రాల్లో ఎన్నో ప్రతిష్ఠాత్మక బ్రిడ్జిలు, రైల్వే ప్రాజెక్టులు పూర్తి చేసింది. పి. నర్సింహారావు అండ్ కంపెనీ దక్షిణ భారతదేశంలోనే ఇనుము–కాంక్రీట్‌ల వంతెనల నిర్మాణంలో ప్రత్యేకత సంపాదించింది.

ఒక వ్యక్తి ప్రవర్తన, మాట తీరు అతని వ్యక్తిత్వానికి అద్దం పడుతాయి. అలాంటి వ్యక్తికి పదవులు వాటంతట అవే వస్తాయి. నర్సింహా రావు నిరాడంబరత్వం, కార్యదక్షత చూసి అతన్ని ఇటీవలనే ఆలిండియా బిల్డర్స్ అసోసియేషన్, తెలంగాణ రాష్ట్ర శాఖ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కరోనా సమయంలో కూడా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అసోసియేషన్ పనులు నిర్వహించేవారు. నర్సింహా రావు నిగర్వి, మృధు స్వభావి, స్నేహశీలి. ఎవరినీ నొప్పించే రకం కాదు. అసలు కోపం తెలియని వ్యక్తి. నర్సింహారావు అకాల మరణాన్ని జీర్ణించుకోవడం కుటుంబ సభ్యులకే కాదు, ఎంతోమంది మిత్రులకు, శ్రేయోభిలాషులకూ కష్టసాధ్యమే. అతని కుటుంబ సభ్యులకు ఆలిండియా వెలమ అసోసియేషన్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శ్రీ తానిపర్తి భానుప్రసాద్ రావు, ప్రధాన కార్యదర్శి శ్రీ పూస్కూరు శ్రీకాంత్ రావు, కార్యవర్గం ప్రగాఢ సంతాపం తెలుపుతుంది.

– దేవీప్రసాద్ జువ్వాడి

### భావితరాలకు ఆదర్శం ...

# కొండపల్లి రాధాదేవి జీవితం



పద్మనాయక వెలమ జాతి గర్వించ తగిన మహిళా మణిపూస స్వర్గీయ కొండపల్లి రాధాదేవి. 2020 ఫిబ్రవరి 4న తన తుది శ్వాస విడిచి ఆత్మీయులు, శ్రేయోభిలాషులు, కుటుంబ సభ్యులు, బంధువులందరినీ శోకసంద్రంలో ముంచెత్తించింది. జననానికి మరణానికి మధ్య జీవిత గమనం మనిషి వ్యక్తిత్వాన్ని ప్రతిబింబింప జేస్తుందని పెద్దలంటారు. జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం, వెల్గొండ గ్రామానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధులు, పిడబ్ల్యూడి కాంట్రాక్టర్ శ్రీ కొండపల్లి సంజీవ రావు, కొండపల్లి కమల దంపతుల గారాల పుత్రిక కొండపల్లి రాధాదేవి.

ప్రముఖ రచయిత, స్వాతంత్ర్య సమరయోధులు శ్రీ వెలిచాల కేశవరావు కుమారుడు, క్లాస్1 కాంట్రాక్టర్ అయిన శ్రీ వెలిచాల కరణ్‌చందర్ రావుతో పరిణయమైంది. ఈ దంపతులకు ఇద్దరు కూతుళ్ళున్నారు. వీరిలో శ్రీమతి స్రవంతి భర్త శ్రీ జనగామ వంశీధర్ రావు అమెరికాలో సాప్ కన్సల్టెంట్‌గా పని చేస్తున్నారు. శ్రీమతి లక్ష్మి భర్త డా॥ పొల్సాని వెంకట్ అమెరికాలోని అట్లాంటాలో కార్డియాలజిస్ట్‌గా ఉన్నారు. వీరి వియ్యంకులు శ్రీ జనగామ మురళీధర్‌రావు జీవిత భీమ సంస్థ డెవలప్‌మెంట్ ఆఫీసర్‌గా పదవీ విరమణ చేశారు. శ్రీ పొల్సాని లింగా రావు రహదారులు భవనాల శాఖలో సూపరింటెండెంట్ ఇంజనీర్‌గా పదవీ విరమణ చేశారు.

స్వర్గీయ వెలిచాల రాధమ్మ మరణం పట్ల ఐవా కార్యవర్గం ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేసింది. వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతున్ని ప్రార్థించింది.

### దానగుణం, దయాగుణం, ఉదారస్వభావంతో ...

# దాతృత్వాన్ని చాటిన ఆణిముత్యాలు



కరోనా నియంత్రణ కోసం గౌరవ ముఖ్యమంత్రి సహాయనిధికి 3 కోట్ల రూపాయలను విరాళంగా అందించిన మైహోం గ్రూఫ్ ఆఫ్ కంపెనీస్ ఛైర్మెన్ శ్రీ జూపల్లి రామేశ్వర్ రావు తనయులు.



కరోనా నియంత్రణ కోసం ముఖ్యమంత్రి సహాయ నిధికి 1 కోటి రూపాయల విరాళాన్ని మంత్రి శ్రీ కల్వకుంట్ల తారక రామారావు గారికి అందించిన రహేజ కార్పోరేషన్ సి.ఇ.ఓ శ్రీ గోనె శ్రవణ్ రావు.




# నందెల్లి సత్యనారాయణ రావు పదవీ విరమణ

సహకార సంఘ వ్యవస్థకు, కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకుకు 1986 నుండి తన అత్యున్నత సేవలతో పదుగురి మన్ననలను పొంది 34 ఏళ్ళ సుదీర్ఘ పదవీ బాధ్యతలనంతరం జూన్ 30, 2020న పదవి విరమణ పొందారు శ్రీ నందెల్లి సత్యనారాయణ రావు.

కరీంనగర్ జిల్లా గంగాధర మండలంలోని సర్వారెడ్డిపల్లెకు చెందిన శ్రీ నందెల్లి లక్ష్మన్ రావు, శ్రీమతి సత్యమ్మ దంపతుల 3వ సంతానంగా శ్రీ నందెల్లి సత్యనారాయణ రావు జన్మించారు. వీరి విద్యాభ్యాసం మల్యాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రారంభమై ఇంటర్ విద్య కరీంనగర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేశారు. ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ కళాశాలలో డిగ్రీ పూర్తి చేసి ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పిజి పూర్తి చేశారు. కామర్స్ సబ్జెక్ట్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచే వీరు డిగ్రీలో టాపర్‌గా ఉత్తీర్ణులవ్వడమే కాకుండా, కామర్స్ మాస్టర్ డిగ్రీలో బంగారు పతకం సాధించారు.

శ్రీ నందెల్లి సత్యనారాయణ రావు ఉద్యోగాన్వేషణ ప్రారంభించిన తొలి ప్రయత్నంలోనే బ్యాంకింగ్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ వారు నిర్వహించిన పరీక్షలో ఉత్తీర్ణులై కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకులో సూపర్‌వైజర్‌గా బాధ్యతలు స్వీకరించారు. తదనంతరం శ్రీ వెన్నమనేని శ్రీనివాస్‌రావు, శ్రీమతి హేమలత దంపతుల పుత్రిక అయిన మంజులను వివాహం చేసుకున్నారు. శ్రీమతి మంజుల ప్రభుత్వ ఉపాధ్యాయురాలుగా పని చేస్తున్నారు. ఈ దంపతులకు ఒక కుమార్తె శ్రీమతి దుగ్యాల మౌనిక. అల్లుడు శ్రీ నరేందర్ రావు ఐసిఐసిఐ బ్యాంకులో డిప్యూటీ మేనేజర్‌గా పని చేస్తున్నారు.

శ్రీ నందెల్లి సత్యనారాయణ రావు ఒకవైపు ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తూనే మరోవైపు న్యాయశాస్త్రపట్టా, సర్టిఫైడ్ అసోసియెట్ ఆఫ్ ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పట్టా పుచ్చుకున్నారు. 2008లో మేనేజర్‌గా, 2011లో అసిస్టెంట్ జనరల్ మెనేజర్‌గా, 2013లో డిప్యూటి జనరల్ మేనేజర్‌గా సేవలందిస్తూ 2014లో అత్యున్నత పదవియైన జనరల్ మెనేజర్‌గా పదోన్నతినొంది పదవి విరమణ పొందే వరకు కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ముఖ్య కార్యనిర్వాహణాధికారిగా బాధ్యతలు నిర్వర్తించారు. చదువు పట్లనే కాకుండా ఉద్యోగంలో కూడా తన అసమాన ప్రతిభను కనబరిచి ఈ బ్యాంకును 373 జిల్లా సహకార బ్యాంకులన్నింటిలో కెల్లా ఉత్తమ బ్యాంకుగా తీర్చిదిద్ది జాతీయ స్థాయి అవార్డులందుకొన్నారు.

శ్రీ సత్యనారాయణ రావు సీనియర్ మేనేజ్‌మెంట్ స్థాయి బాధ్యతలు నిర్వహించటకు పూర్వం నష్టాలలో కూరుకుపోయిన కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకును వివిధ రకాల ప్రణాళికలు, పట్టుదలతో శ్రమించి వాణిజ్య బ్యాంకులకు దీటుగా తీర్చిదిద్ది నికర లాభాలను అర్జించేలా తీర్చిదిద్దారు.




వ్యాపారాభివృద్ధికి అవసరమైన బ్యాంకు శాఖల విస్తరణ, కొత్త సిబ్బంది నియామకం, కంప్యూటరీకరణ మొదలైనవి చేపట్టి విజయవంతంగా పూర్తి చేశారు. టెస్కాబ్ అధ్యక్షులు శ్రీ కొండూరి రవీందర్ రావు ప్రోత్సహం, వృత్తిపరమైన సహాయ సహకారాలతో బ్యాంకును లాభాల బాట పట్టించారు. ఈ బ్యాంకు పనితీరును అధ్యయనం చేయడానికి దేశ విదేశాల నుండి ప్రతినిధుల బృంధాలు వచ్చి బ్యాంకు పురోభివృద్ధికి శ్రీ సత్యనారాయణ రావు అందించిన సేవలను కొనియాడేవారు. సహకార రంగ వ్యవస్థ యొక్క అత్యున్నత సంస్థ 'నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ స్టేట్ కోపరేటీవ్ బ్యాంక్స్ వారు వరుసగా 3సార్లు కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకును జాతీయస్థాయి అవార్డులతో సత్కరించారు. వీరి ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి. చొప్పదండి భారతదేశంలోని 93500 సహకార సంఘాలందు అత్యుత్తమ సంఘంగా నాఫ్‌స్కాబ్ నుండి అవార్డు పొందింది.

కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు జనరల్ మేనేజర్‌గా విశిష్ట సేవలందించి ఆ సంస్థకు నూతన ఒరవడిని తెచ్చిన శ్రీ నందెల్లి సత్యనారాయణ రావుకు పదవీ విరమణ శుభాకాంక్షలు తెలుపుతూ, వారి శేషజీవితం ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తుంది ఐవా కార్యవర్గం.

**- జువ్వాడి అశోక్ కుమార్ రావు**

---



### నాగర్‌కర్నూల్ మున్సిపల్ వైస్‌చైర్మెన్‌గా ఎన్నికైన...

## సుంచిరాల భాస్కర్ రావు

నాగర్‌కర్నూల్ వాస్తవ్యులైన శ్రీ సుంచిరాల లింగారావు సుభద్రమ్మల జ్యేష్ట పుత్రునిగా 1968లో జన్మించిన శ్రీ సుంచిరాల భాస్కర్ రావు (బాబూరావు) ఇటీవల జరిగిన పట్టణ పాలక సంస్థయైన మున్సిపల్ ఎలక్షన్స్‌లో గెలుపొంది పదవీ బాధ్యతలు చేపట్టారు. విద్యార్థి దశలోనే కమ్యూనిస్టు సిద్ధాంతలకు ఆకర్శితుడై కళాశాలలో ఎస్ఎఫ్ఐ నాయకుడుగా గుర్తింపు పొందిన ఇతను కళాశాలలోని సమస్యలను పరిష్కరింప చేయడంలో కీలక పాత్ర పోషించేవారు. ఆ తర్వాత కూడా అదే వామపక్ష భావజాలాన్ని వదులుకోలేక ఎంతో కాలం నుంచి నాగర్‌కర్నూల్ పట్టణంలో పలు ప్రజాహిత కార్యక్రమాల్లో పాలుపంచుకుంటూ ఉండడం తన బాధ్యతగా భావించారు. స్థానికంగా ఒక లాడ్జింగ్ బిజినెస్‌లో ఉన్న శ్రీ భాస్కర్ రావు నిబద్ధతను గుర్తించిన టిఆర్ఎస్ పార్టీ ఆహ్వానం మేరకు అందులో చేరడం, వైస్ ఛైర్మెన్‌గా గెలుపొంది బాధ్యతలు చేపట్టడం జరిగింది.

శ్రీ భాస్కర్ రావు సతీమణి శ్రీమతి నాగమణి స్థానిక పద్మనాయక వెలమ సంఘంలో ఉపాధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. వారి కుమారుడు గౌతమ్ రావు ఆస్ట్రేలియాలో ఎంఎస్‌లో ఉండగా, కుమార్తె జ్యోత్స్న బిఇ చదువుతున్నది. శ్రీ భాస్కర్ రావు సోదరుడు శ్రీ సుంచిరాల సురేష్ రావు గత 20 సంవత్సరాలుగా స్థానిక పత్రికా విలేకరిగా అనుభవాన్ని గడిస్తూ అందరి మన్ననలను పొందగలిగారు. భవిష్యత్తులో శ్రీ భాస్కర్ రావు(బాబురావు) రాజకీయంగా మరో ఉన్నత పదవిని పొందాలని స్థానిక వెలమ సంఘం ఆశిస్తున్నది. •

# అర్శనపల్లి సరితారావుకు ఉమెన్ లీడర్‌షిప్ అవార్డు





అంతర్జాతీయ ప్రమాణాలతో నెలకొల్పిన అక్షర ఇంటర్నేషనల్ స్కూల్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ శ్రీమతి అర్శనపల్లి సరితారావుకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మార్చి 8న న్యూఢిల్లీలోని వివంత్ తాజ్ హోటల్‌లో జరిగిన కార్యక్రమంలో ఉమెన్ లీడర్‌షిప్ అవార్డును ప్రధానం చేశారు.

సంగారెడ్డి జిల్లా వడ్డెపల్లి గ్రామానికి చెందిన శ్రీమతి సరితారావు వ్యాపారవేత్తల కుటుంబంలో జన్మించింది. తండ్రి శ్రీ వెంకట్రావు ప్రముఖ వ్యాపారవేత్త కాగా తల్లి శ్రీమతి దేవికా రాణి ఆదర్శ గృహిణి. వీరు అక్షర ఇంటర్నేషనల్ స్కూల్స్ వ్యవస్థాపకులు, పారిశ్రామికవేత్త అయిన శ్రీ అర్శనపల్లి జగన్‌మోహన్ రావును పరిణయమాడారు. భర్త ప్రోత్సాహంతో ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి పిజి చేసి టాపర్‌గా నిలిచింది. విద్యా రంగంలో మంచి గుర్తింపు పొంది తన కలలను సాకారం చేసుకొంది. తన ప్రభావం సమాజంపై ఉండాలని తపించింది. విద్యా రంగంలో పరిపాలన, బోధనా విభాగాలలో రెండు దశాబ్దాల అనుభవాన్ని రంగరించి తెలంగాణ రాష్ట్రానికి తలమానికంగా అక్షర ఇంటర్నేషనల్ స్కూల్స్‌ని తీర్చిదిద్దింది. బోధనా ప్రణాళికలు రూపొందించడం, పరిశోధన, అభివృద్ధి రంగాలపై ప్రత్యేక దృష్టి సారించింది. 8 వేల మంది విద్యార్థులు 17 వందల మంది సిబ్బందితో అక్షర ఇంటర్నేషనల్ స్కూల్స్‌ని భాగ్యనగరం లోని కూకట్‌పల్లి, చింతల్, ఎల్‌బినగర్, ఏఎస్‌రావు నగర్‌లతోపాటు కరీంనగర్‌లో నిర్వహిస్తున్నారు.

ప్రణాళికాబద్ధమైన వ్యూహం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, విషయ పరిజ్ఞానం కల్గిన నిపుణుల బృందంతో అక్షర ఇంటర్నేషనల్ స్కూల్స్‌ని బలమైన పునాదులపై నిర్మించడంలో శ్రీమతి సరితారావు దృఢదీక్ష, పట్టుదల ఎంతో ఉంది.

మహిళలకు అధిక ప్రాధాన్యం ఇవ్వడం. సామాజిక సమస్యల పరిష్కారం నేపథ్యంలో తాను చేసిన కృషికి గుర్తింపుగా ఉమెన్ లీడర్‌షిప్ అవార్డు లభించిందని శ్రీమతి సరితారావు వెలమవైజయంతికి తెలిపింది. 2018 ఆగష్టు 10వ తేదీన న్యూఢిల్లీలోని లీలాప్యాలెస్ హోటల్‌లో జరిగిన కార్యక్రమంలో తమ విద్యాసంస్థలకు బెస్ట్ స్కూల్ అవార్డు లభించిందని తెలిపారు.

తాను ఒకపక్క విద్యా సంస్థల నిర్వహణ భారాన్ని మోస్తూనే ఇండ్‌వెల్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్‌గా, ఆసరా ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్‌గా సమర్ధవంతమైన బాధ్యతలు నిర్వర్తిస్తున్నానని తెలిపారు. ఉమెన్ లీడర్ షిప్ అవార్డు పొందిన శ్రీమతి సరితారావును 'ఐవా' కార్యవర్గం, వెలమ వైజయంతి అభినందించింది.



## సింగిల్ విండో ఛైర్మెన్‌గా శ్రీ రేగులపాటి కృష్ణదేవరావు

రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రవరం సింగిల్ విండో ఛైర్మెన్‌గా శ్రీ రేగులపాటి కృష్ణదేవరావు ఎన్నికై రైతాంగసేవలో తరిస్తున్నారు. సేవాభావమే ఊపిరిగా, నీతి, నిజాయితి, పారదర్శకతతో కూడిన పాలన అందిస్తున్న శ్రీ కృష్ణదేవ రావు వేములవాడ మండలం రుద్రవరం గ్రామ సర్పంచ్‌గా 1989-1995 వరకు, తర్వాత 2001 నుండి 2006 వరకు ప్రజాసేవలో తరించారు. వీరి తండ్రి శ్రీ రేగులపాటి పాపారావు సమితి అధ్యక్షులుగా, తెలంగాణ రాష్ట్ర సమితి మొట్టమొదటి శాసనసభ్యునిగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా సమగ్రాభివృద్ధిలో కీలకపాత్ర పోషించారు. సింగిల్‌విండో ఛైర్మెన్‌గా సేవలందిస్తున్న శ్రీ రేగులపాటి కృష్ణదేవరావును ఐవా కార్యవర్గం అభినందించింది.

# నిజామాబాద్ జిల్లా వెలమ సంఘం నూతన కార్యవర్గం



2020-2023కు నిజామాబాద్ జిల్లా వెలమ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

నూతన కార్యవర్గం రానున్న కాలంలో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టనున్నామని నూతన కార్యవర్గ అధ్యక్షులు శ్రీ డి.ఆర్. రాంకిషన్ రావు తెలిపారు. 4 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో కన్వెన్షన్ హాల్ నిర్మాణం జరుగుతుందన్నారు. పెండింగ్ పనులను త్వరిత గతిన పూర్తి చేయడానికి నూతన కార్యవర్గం కృషి చేస్తుందన్నారు. అలాగే సంఘ సేవలను గ్రామీణ ప్రాంతాలకు విస్తరించి, సంక్షేమాభివృద్ధిలో సభ్యులందరిని భాగస్వాములుగా చేస్తామన్నారు. నూతన కార్యవర్గానికి 'ఐవా' అభినందనలు తెలియజేస్తుంది.

నిజామాబాద్ వెలమ అసోసియేషన్ అధ్యక్షులుగా శ్రీ డి.ఆర్.రాంకిషన్ రావు, ఉపాధ్యక్షులుగా శ్రీ బీరెల్లి రమణారావు, శ్రీ కిష్టగారి మంజిత్ రావు, శ్రీమతి బి. గోదాదేవి, ప్రధాన కార్యదర్శిగా శ్రీ మర్నేని కృష్ణమోహన్ రావు, సంయుక్త కార్యదర్శులుగా శ్రీ కె. శ్రీనివాస్ రావు, శ్రీ బి. దయాకర్ రావు, శ్రీమతి వాల సుమ, కోశాధికారి శ్రీ కొడకంటి శ్రీనివాస్ రావు, కార్యవర్గ సభ్యులుగా శ్రీ డి. కరుణాకర్ రావు, శ్రీ పి. వీరేందర్ రావు, శ్రీ శంకర్ మనోహర్ రావు, శ్రీ బి. కాంతారావు, శ్రీ టి. మధుసూదన్ రావు, శ్రీ కె. నాగారావు, శ్రీ బి. శ్రీనివాస్ రావు, శ్రీ కె. రాజేశ్వర్ రావు, శ్రీ బి. భగవంత రావు, శ్రీ పి. వెంకట రమణా రావు, శ్రీ ఎన్. రాజేశ్వర్ రావు, శ్రీ బి.సంజీవ్ రావు, శ్రీ ఎం.మనోజ్ రావు, శ్రీ ఎం.కాంతారావు, శ్రీమతి బి. సమంత, శ్రీ ఏ.హన్మంత రావు, శ్రీ ఇ. ప్రభాకర్ రావు, శ్రీ కె. వినాయక్ రావులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. •

### జగిత్యాల్ మార్కెట్ కమిటీ అధ్యక్షుడుగా...

## శ్రీ కొలుగూరి దామోదర్ రావు నియామకం



జగిత్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడిగా శ్రీ కొలుగూరి దామోదర్ రావును నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జగిత్యాల అర్బన్ మండలం ధరూర్‌కు చెందిన శ్రీ దామోదర్ రావు ఇదివరకు ఓ పర్యాయం జగిత్యాల మార్కెట్ కమిటీ అధ్యక్షుడిగా, జగిత్యాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడిగానూ పని చేశారు. మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడిగా శ్రీ మహ్మద్ అబ్దుల్ మోసిన్, సభ్యులుగా శ్రీ చిర్ర నరేశ్, శ్రీ పురిపటి లక్ష్మి, శ్రీ పుల్లె మల్లయ్య, శ్రీ చెక్కపల్లి మోహన్ రెడ్డి, శ్రీ చెట్లపల్లి మోహన్ రెడ్డి, శ్రీ బండారి విజయ రామకృష్ణ, శ్రీ పాపనుక రవి, శ్రీ బట్టు అశోక్ నియమితులయ్యారు.

జగిత్యాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు, జిల్లా మార్కెటింగ్ అధికారి, వ్యవసాయ శాఖ జగిత్యాల డివిజన్ సహాయ సంచాలకులు, జగిత్యాల మున్సిపల్ ఛైర్మన్‌లు మార్కెట్ కమిటీలో సభ్యులుగా కొనసాగుతారు. •

# జగిత్యాల వెలమ సంక్షేమ మండలి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాలు




**స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు గారి సంస్మరణ సభ:** జగిత్యాల్ పద్మనాయక వెలమ సంక్షేమ మండలి ఆధ్వర్యంలో అధ్యక్షులు శ్రీ వొద్దినేని పురుషోత్తమ రావు, ప్రధాన కార్యదర్శి శ్రీ బోయిని పల్లి ఆనంద్ రావు నిర్వహణలో దివంగత మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు సంస్మరణ, సంతాప సభ నిర్వహించారు. ముందుగా ఆహుతులుగా హాజరైన నాయకులు స్వర్గీయ రత్నాకర్ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

ఆ సందర్భంగా జగిత్యాల్ శాసన సభ్యులు శ్రీ సంజయ్ కుమార్ మాట్లాడుతూ స్వర్గీయ రత్నాకర్ రావుకు తమ తండ్రి న్యాయవాది హన్మంతరావు కుటుంబంతో ఉన్న సంబంధ బాంధవ్యాలు విడదీయరానివన్నారు. ఆయనతో గల అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఒక్క ధర్మపురికే కాక జిల్లాలో ఏ గ్రామాన్ని చూసినా ఆయన పేరుగల అభివృద్ధికి సాక్ష్యాలైన శిలఫలకాలు దర్శనమిస్తాయన్నారు. కోరుట్ల వద్ద నాటి ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డిని ఒప్పించి, పశువైద్య కళాశాల తేవడం, మారుమూల గ్రామాల దాహార్తి మరియు సాగునీరు అందించేందుకు 40 ఏళ్ళ క్రితం రాజుల చెరువును రోళ్ళ వాగు ప్రాజెక్టుగా, ఎస్సారెస్పీ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌గా మార్చారన్నారు. ఈ ఘనత ఖచ్చితంగా జువ్వాడిదే అన్నారు. ఏ పని అయినా సాధించడంలో, రాజకీయ కురువృద్ధుడు శ్రీ రత్నాకర్ రావు చూపిన పట్టుదల ఎవరికి సాధ్యం కాదని, ఆయన మృతి తెలంగాణకు తీరని లోటని అన్నారు.

ఈ కార్యక్రమంలో జగిత్యాల్ జెడ్పి వైస్ ఛైర్మెన్ శ్రీ హరిచరణ్ రావు, స్వర్గీయ రత్నాకర్ రావు తనయులు శ్రీ నర్సింగ రావు, శ్రీ కృష్ణారావు, శ్రీ చంద్రశేఖర్ రావు, సలహా కమిటి సభ్యులు శ్రీ రాజేశ్వర్ రావు, శ్రీ రమణా రావు, శ్రీ దామోదర్ రావు, మండలి ఉపాధ్యక్షులు శ్రీ రవీందర్ రావు, శ్రీ రామారావు, కోశాధికారి శ్రీ రవీందర్ రావు, సంయుక్త కార్యదర్శులు శ్రీ దివాకర్ రావు, శ్రీ శ్రీధర్ రావు, కార్యవర్గ సభ్యులు శ్రీ శ్రీనివాస్ రావు, శ్రీ రాజేందర్ రావు, శ్రీ కరుణాకర్ రావు, శ్రీమతి వినిత, శ్రీమతి మంజుల తదితరులు దివంగత మహానేత సేవలను కొనియాడారు.

చివరిగా స్వర్గీయ రత్నాకర్ రావు ప్రియమిత్రులు అయిన ప్రముఖ న్యాయవాది హనుమంత రావు రత్నాకర్ రావు గారి చిత్రపటానికి పుష్పాంజలి అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు.

**ప్రమాదబీమా చెక్కు పంపిణీ :** గత నవంబర్ మాసంలో పెగడపల్లి గ్రామానికి చెందిన శ్రీ గంద్ర రమేష్



రావు రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది. వెలమ సంక్షేమ మండలి జగిత్యాల్ సభ్యులందరికీ యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ ప్రమాద బీమ చేయించడం జరిగింది. ప్రమాదంలో మరణించిన శ్రీ గంద్ర రమేష్ రావు భార్య శ్రీమతి విజయకు ఒక లక్ష రూపాయల చెక్కును యునైటెడ్ ఇండియా ఇన్సురెన్స్ జగిత్యాల్ బ్రాంచ్ మేనేజర్ శ్రీ ఎం. గంగాధర్ ఇన్సురెన్స్ ఏజెంట్ శ్రీరంగారావు, వెలమ సంక్షేమ మండలి జగిత్యాల్ అధ్యక్షులు శ్రీ వొద్దినేని పురుషోత్తమ రావు, ప్రధాన కార్యదర్శి శ్రీ బోయినిపల్లి ఆనంద్ రావు అందజేశారు.

ఈ కార్యక్రమంలో కోశాధికారి శ్రీ రవీందర్ రావు, ఉపాధ్యక్షులు శ్రీ రవి కుమార్, శ్రీ రామారావు, సంయుక్త కార్యదర్శులు శ్రీ శ్రీధర్ రావు, శ్రీ దివాకర్ రావు, కార్యవర్గ సభ్యులు శ్రీ ఎం. శ్రీనివాస్ రావు, శ్రీ వి. శ్రీనివాస్ రావు, శ్రీ హరికృష్ణ రావు, శ్రీ కరుణాకర్ రావు, శ్రీ రాజేందర్ రావు, శ్రీ రవికుమార్, శ్రీమతి వినిత, శ్రీమతి మంజుల తదితరులు పాల్గొన్నారు.

అనంతరం దేశంకోసం అమరుడైన కల్నల్ సంతోష్ బాబుకు సంతాపంగా మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు.



## మున్సిపల్ కార్మికులకు విరాళం :

'కరోనా' వైరస్ మరణాలు భయాందోళనలకు గురి చేస్తున్నా తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ప్రతి రోజు పారిశుధ్య పనులు చేసి జగిత్యాల్ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి మున్సిపల్ పారిశుధ్య కార్మికులు చేస్తున్న సేవ గొప్పదని వారిలో మనో నిబ్బరాన్ని నింపడానికి వారి ఆరోగ్య జాగ్రత్తలకు అవసరమయ్యే సామాగ్రి కొనుగోలు నిమిత్తం 25 వేల రూపాయలను మున్సిపల్ కమిషనర్ శ్రీ జయంత్ కుమార్ రెడ్డికి జగిత్యాల శాసన సభ్యులు శ్రీ సంజయ్ కుమార్ చేతుల మీదుగా వెలమ సంక్షేమ మండలి జగిత్యాల ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. కార్మికులకు మజ్జిగ ప్యాకెట్లను కూడా ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో వెలమ సంక్షేమ మండలి అధ్యక్షులు శ్రీ వొద్దినేని పురుషోత్తమ రావు, ప్రధాన కార్యదర్శి శ్రీ బోయినిపల్లి ఆనంద్ రావు, కోశాధికారి శ్రీ అయిల్నేని రవీందర్ రావు, ఉపాధ్యక్షులు శ్రీ చిట్నేని రవికుమార్, శ్రీ సాగి రామారావు, సంయుక్త కార్యదర్శులు శ్రీ సాగి శ్రీధర్ రావు, శ్రీ బందారి దివాకర్ రావులతో పాటు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. •

## రాజకీయ ప్రస్థానంలో అంచెలంచెలుగా ఎదిగిన శ్రీ శ్రవణ్ రావు



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండల పరిధిలోని కొల్వాయ్ గ్రామానికి చెందిన స్వర్గీయ రామడుగు రామారావు తనయుడు శ్రీ రామడుగు శ్రవణ్ రావు 2005లో రాజకీయ రంగప్రవేశం చేశారు. మెదక్‌జిల్లా ఎన్ఎస్‌యూఐ ఉపాధ్యక్షులుగా విద్యార్థి సమస్యలపై ఉద్యమించారు. 2007లో మెదక్ జిల్లా అధ్యక్షులుగా నియమితులయ్యారు. 2011 నుండి 2014 వరకు ఎన్ఎస్‌యుఐ జాతీయ సభ్యులుగా పని చేశారు. 2014 నుండి 2016 వరకు జాతీయ కార్యదర్శిగా సేవలందించారు. 2016 నుండి 2017 వరకు తెలంగాణ యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శిగా సేవలందించారు. 2019నుండి యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శిగా సేవలందిస్తూ మహారాష్ట్ర, ముంబాయిల ఇంచార్జీగా ఉన్నారు. రాజకీయాలలో వీరు మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఐవా ఆకాంక్షిస్తుంది. •

### ఖమ్మం జిల్లా పద్మనాయక వెలమ అసోసియేషన్ ఆధ్వర్యంలో...

# నిర్వహించిన కార్యక్రమాల సమాహారం




**అంతర్జాతీయ మహిళా దినోత్సవం:**

ఖమ్మం జిల్లా పద్మనాయక వెలమ అసోసియేషన్ ఆధ్వర్యంలో 2020 మార్చి 8వ తేదీన సాయంత్రం 5 గం॥ లకు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని సంఘ కార్యాలయం జలగం వెంగళరావు భవన్‌లో ఘనంగా నిర్వహించుట జరిగినది. స్వాగతవచనాలలో భాగంగా శ్రీ చెలికాని హనుమంతరావు మాట్లాడుతూ ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రతిసారి పట్టు వదలక తెగువ చూపిన సోదరీమణులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ, ప్రతి మార్పు మహిళా సోదరీమణుల నుండే సాధ్యమవుతుందని ప్రకృతి నమ్మకం అంటూ కావున సోదరీ మణులంతా వారు సాధించిన ఘనతలను గుర్తు చేసుకొనుటకు మరియు మరింత గుర్తింపు పొందేందుకు ఈ మహిళా దినోత్సవం ఒక గొప్ప అవకాశం అని తెలియజేశారు. అన్ని బాధ్యతలను నిర్వహిస్తూనే మరింత ప్రతిభను ప్రదర్శించేందుకు ఈ వేడుక స్ఫూర్తి నింపుతుంది అని తెలిపారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సభాధ్యక్షులుగా ఖమ్మం అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ సాగి వెంకటేశ్వర్ రావు మరియు ఇతర పెద్దలను వేదికపైకి ఆహ్వానించడం జరిగింది. సభాధ్యక్షులు శ్రీ సాగి వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ తల్లిగా, చెల్లిగా, ఆలిగా ఇలా మహిళలు మన కుటుంబం, సమాజంలో ముఖ్యభూమిక పోషిస్తున్నారని, అయినా 2020లో కూడా స్త్రీకి స్వేచ్ఛ, సమానత్వం, సాధికారత లభించలేదని చెప్పవచ్చుని, సమానత్వ సాధనకు మనమంతా కృషి చేయవలసిన అవసరాన్ని తెలియజేశారు. స్త్రీ లేనిదే మానవజన్మ లేదు అనేది నిజమైన నానుడి. ప్రతి మనిషికి ఎల్లవేళలా ఒక స్త్రీ తోడుగా ఉంటుంది. అది దేవాలయమైనా, దినచర్య అయినా, జీవిత గమనమైనా స్త్రీ ప్రాముఖ్యత చాలా ఉన్నది అని తెలియజేస్తూ స్త్రీలందరికీ ధన్యవాదాలు తెలిపారు.

ఐవా కార్యవర్గ సభ్యులు శ్రీమతి గోన శ్రీలత మాట్లాడుతూ మహిళలు నేటికీ వెనుకబడి ఉన్నారని, మిగిలిన సామాజిక వర్గాలలో మహిళలు ఎంతో ముందుకు పోతుంటే మన మహిళలు కొంత వెనుకబడి ఉన్నారని మనమంతా ఆ దిశగా కృషి చేయాలని చెప్పారు. మహిళలు పురుషుల కంటే బాధ్యతగా వ్యవహరిస్తారని కుటుంబ వ్యవహారాలతోపాటు, ఆర్థిక వ్యవహారాలలో కూడా తమదైన శైలితో ఎంతో ముందుచూపుతో వ్యవహరిస్తారని తెలిపారు.

ఖమ్మం వెలమ సంఘం మహిళా అధ్యక్షురాలు శ్రీమతి చింతల ఉదయశ్రీ మాట్లాడుతూ నేటి సమాజంలో తగు ప్రోత్సాహమిస్తే పురుషులకంటే స్త్రీలు ముందంజలో దూసుకుపోతారని, మెరుగ్గా రాణిస్తారని తెలిపారు.

ఖమ్మం వెలమ సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీమతి పులిగుండ్ల స్వర్ణలత మాట్లాడుతూ సోదరీమణులంతా వివక్ష చూపకుండా పిల్లలందరికీ సమాన అవకాశాలు కల్పించి అన్ని విధాలా ప్రోత్స




హించినప్పుడే సమానత్వం, స్వావలంభన సాధించుటకు అవకాశమున్నదని తెలిపారు. అదే విధంగా సోదరీమణులు ఆత్మన్యూనతా భావాన్ని విడనాడి, ఆత్మ విశ్వాసంతో ప్రయత్నిస్తే గెలుపుమనదే అని ఆ దిశగా కృషి చేయాలని తెలిపారు.

సంఘ మాజీ అధ్యక్షులు శ్రీ పులిగుండ్ల సురేష్ బాబు మాట్లాడుతూ మన సంస్కృతి సంప్రదాయాలను తెలుపుతూ అందరికీ సమభావంతో చూసే విధానాన్ని చిన్నతనం నుంచే పిల్లలకు మంచి నడవడిక నేర్పాలి అని తెలిపారు. సోదరీమణులు తాము అభివృద్ధి చెందుతూ తమతోటి వారిని ఆ దిశగా పైకి తెచ్చుటకు ప్రయత్నించాలని తెలిపారు.

ఈ కార్యక్రమానికి సోదరీమణులు అత్యధిక సంఖ్యలో వెలమ మహిళా మణులతో పాటు శ్రీ పైడిమర్రి వెంకటేశ్వర్ రావు, శ్రీ పేరాల సత్యనారాయణ రావు, శ్రీ గుండపునేని రామ్మోహన్ రావు, శ్రీ శెట్టిపల్లి శ్రీనివాస రావు, శ్రీ రాంపెల్లి రంగారావు, శ్రీ కడారు ధర్మారావులు మరియు ఇతర పెద్దలు హాజరైనారు.

శ్రీమతి పేరాల రాణి వందన సమర్పణతో ఈ కార్యక్రమం ముగించటం జరిగింది.

## జలగం వెంగళ రావుగారి జయంతి:

ఖమ్మం జిల్లా పద్మనాయక వెలమ అసోసియేషన్ ఆధ్వర్యంలో 4 మే 2020 ఉదయం 11:30 నిమిషాలకు సంఘ కార్యాలయం జలగం వెంగళ రావు భవన్ నందు స్వర్గీయ జలగం వెంగళ రావు గారి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుట జరిగినది.

కార్యక్రమానికి విచ్చేసిన పెద్దలంతా ఉమ్మడి ఆంధ్ర సారధి, వెలమ కులమున వెలసిన తెగువగల వ్యక్తి, మాజీ ముఖ్యమంత్రి, సర్దార్ స్వర్గీయ జలగం వెంగళ రావు గారి 98వ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించుట జరిగినది.

ఖమ్మం జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ సాగి వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా ముద్దుబిడ్డ ముఖ్యమంత్రిగా మరియు కేంద్రమంత్రిగా సర్వతోముఖాభివృద్ధికి అలుపెరుగని కృషి చేసి, పరిపాలనాధ్యక్షునిగా మంచి పేరు తెచ్చుకున్నారని, అదేవిధంగా వెలమ బంధువులందరికీ సమాజంలో మంచి గుర్తింపు తెచ్చి వెలమ సంఘం పటిష్టతకు ఎంతో కృషిచేశారని వారి సేవలను ఘనంగా గుర్తుచేశారు.

ఐవా కార్యవర్గ సభ్యులు శ్రీమతి గోన శ్రీలత మాట్లాడుతూ స్వర్గీయ జలగం వెంగళ రావు గారు రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి అలుపెరుగని కృషి చేసిన మంచి పరిపాలనాధ్యక్షుడని, అన్ని వర్గాలకు ఆదరణీయులని, ప్రధానంగా పద్మనాయక వెలమల ఆత్మగౌరవాన్ని సభ్యసమాజానికి చాటి, మనందరికీ మంచి గుర్తింపు గౌరవాన్ని సంపాదించిపెట్టిన మహోన్నత వ్యక్తి అని తెలిపారు.

జిల్లా అసోసియేషన్ మాజీ అధ్యక్షులు శ్రీ పులిగుండ్ల సురేష్‌బాబు మాట్లాడుతూ స్వర్గీయ వెంగళ రావు గారు మంచి పరిపాలనాధ్యక్షులని సంఖ్యాపరంగా తక్కువ ఉన్న మన సామాజిక





వర్గానికి మొదటగా సభ్యసమాజంలో మంచి గౌరవాన్ని, గుర్తింపును తెచ్చి పెట్టిన మహోన్నత వ్యక్తి వెంగళరావు గారని తెలిపారు. వారి సేవలకు గుర్తింపుగానే మన సంఘ కార్యాలయానికి వారి పేరు పెట్టుకొనుట జరిగినదని గుర్తు చేసుకొనుట జరిగినది.

ఇంకా ఈ కార్యక్రమంలో శ్రీ గుండపునేని రామ్మోహన్ రావు, శ్రీ పయిడిమర్రి వెంకటేశ్వర్ రావు, శ్రీ శెట్టిపల్లి శ్రీనివాసరావు, శ్రీ కడారు ధర్మారావు, శ్రీ పేరాల సత్యనారాయణరావు, శ్రీమతి గోన శ్రీలత, శ్రీమతి పంచినేని శిరీష తదితరులంతా పాల్గొని వారి సేవలను కొనియాడుట జరిగినది.

శ్రీ శెట్టిపల్లి శ్రీనివాసరావు వందన సమర్పణతో కార్యక్రమం ముగించటం జరిగింది.

**జలగం శిరీషగారి జన్మదిన వేడుక:** ఖమ్మం జిల్లా పద్మనాయక వెలమ అసోసియేషన్ ఆధ్వర్యంలో 2 జూన్ 2020న ఉదయం 11 గంటలకు సంఘ కార్యాలయం జలగం వెంగళ రావు భవన్‌నందు కెప్టెన్ జలగం రామారావు గారి సతీమణి స్వర్గీయ జలగం శిరీషగారి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు శ్రీ సాగి వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ స్వర్గీయ జలగం శిరీషగారు ఎంతో ఉదార స్వభావులని, వెలమ సోదరీమణులు బాగా చదువుకొని అన్ని రంగాలలో ముందుకు రావాలని అభిలషించే వారని, వారి భావాలకు అనుగుణంగానే కెప్టెన్ రామారావు గారు ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేపడుతున్నారని వారి సేవలకు ధన్యవాదాలని తెలిపారు. ఈ రోజు మనందరికి ఎంతో సుదినమని యాదృచ్ఛికంగా వారి జన్మదినం నాడే మన రాష్ట్రం ఏర్పాటు జరిగిందని తెలియజేశారు.

ఐవా కార్యవర్గ సభ్యులు శ్రీమతి గోన శ్రీలత మాట్లాడుతూ కెప్టెన్ జలగం రామారావు గారి శ్రీమతి స్వర్గీయ శిరీష గారి పేరుమీద ఎన్నో మంచి కార్యక్రమాలు చేపడుతూ మన సామాజిక వర్గ అభివృద్ధికి పాటుపడుతున్నారని, వారు ఆయురారోగ్యాలతో ఉంటూ, ఇంకా ఎన్నో కార్యక్రమాలను నిర్వహించాలని కోరుతూ ప్రార్థిస్తున్నాని తెలిపారు.

ఇంకా ఈ కార్యక్రమంలో శ్రీమతి పేరాల రాణి, శ్రీమతి పంచినేని శిరీష, శ్రీమతి గుడిపుడి విజిత, శ్రీమతి చింతల ఉదయశ్రీ, శ్రీ పులిగుండ్ల సురేష్‌బాబు, శ్రీ గుండపునేని రామ్మోహన్ రావు, శ్రీ శెట్టిపల్లి శ్రీనివాసరావు, శ్రీ కడారు ధర్మారావు, శ్రీ పయిడిమర్రి వెంకటేశ్వర్ రావు తదితరులు పాల్గొని వారి సేవలను కొనియాడారు.

శ్రీమతి గుడిపుడి విజిత వందన సమర్పణతో ఈ కార్యక్రమం ముగించడం జరిగింది.

**స్వర్గీయ జలగం వెంగళ రావుగారి వర్ధంతి :** ఖమ్మం జిల్లా పద్మనాయక వెలమ అసోసియేషన్ ఆధ్వర్యంలో 12 జూన్ 2020న సాయంత్రం 5 గంటలకు సంఘ కార్యాలయం జలగం వెంగళరావు భవన్‌నందు స్వర్గీయ వెంగళ రావు వర్ధంతిని నిర్వహించటం జరిగింది.

ఈ కార్యక్రమానికి హాజరైన వెలమ






బంధువులంతా స్వర్గీయజలగం వెంగళ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా వెలమ సంఘం అధ్యక్షులు శ్రీ సాగి వెంకటేశ్వర్ రావు, మాజీ అధ్యక్షులు శ్రీ పులిగుండ్ల సురేష్ బాబు వారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు వారు అందించిన సేవలను కొనియాడుతూ, రాష్ట్ర పురోభివృద్ధికి వారు చేసిన కృషి, పట్టుదలను స్మరించుకొన్నారు.

ఇంకా ఈ కార్యక్రమంలో శ్రీ పయిడిమఱ్రి వెంకటేశ్వర్ రావు, శ్రీ పేరాల సత్యనారాయణ రావు, శ్రీ గుండపునేని రామ్మోహన్ రావు, శ్రీ శెట్టిపల్లి శ్రీనివాస రావు, శ్రీ కడారు ధర్మారావు, శ్రీ రాంపెల్లి రంగారావు తదతర పెద్దలంతా పాల్గొని వారి సేవలను ఘనంగా శ్లాఘించుట జరిగినది. శ్రీ గుండపునేని రామ్మోహన్ రావు వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

**స్వర్గీయ జలగం శిరీష గారి వర్ధంతి:**

ఖమ్మం జిల్లా పద్మనాయక వెలమ అసోసియేషన్ ఆధ్వర్యంలో 21 జూన్ 2020న సాయంత్రం 5:30 నిమిషాలకు సంఘ కార్యాలయం జలగం వెంగళ రావు భవన్‌నందు శ్రీమతి జలగం శిరీషహాలునందు కెప్టెన్ జలగం రామారావు గారి సతీమణి స్వర్గీయ జలగం శిరీష గారి 26వ వర్ధంతిని ఘనంగా నిర్వహించుట జరిగింది.

ఖమ్మం జిల్లా సంఘ అధ్యక్షులు శ్రీ సాగి వెంకటేశ్వర్ రావు, ఐవా కార్యవర్గ సభ్యులు శ్రీమతి గోన శ్రీలతలు స్వర్గీయ శిరీషగారి పేరు మీద కెప్టెన్ రామారావు గారు పేద విద్యార్థులకు అందిస్తున్న ఉపకార వేతనాలు, అలాగే సంఘ అభివృద్ధికి వారందిస్తున్న సేవలను కొనియాడారు.

ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా సంఘ మాజీ అధ్యక్షులు శ్రీ పులిగుండ్ల సురేష్‌బాబు, శ్రీ గుండపునేని రామ్మోహన్ రావు, శ్రీ పయిడిమఱ్రి వెంకటేశ్వర్ రావు, శ్రీ కడారు ధర్మారావు, శ్రీ రాంపెల్లి రంగారావు, శ్రీ చెలికాని హనుమంత రావు, శ్రీమతి పులిగుండ్ల స్వర్ణలత, శ్రీమతి పేరాల రాణి,శ్రీమతి గుడిపుడి విజిత తదితరులు పాల్గొన్నారు.

శ్రీమతి పులిగుండ్ల స్వర్ణలత వందన సమర్పణతో ఈ కార్యక్రమం ముగిసింది.

**- చెలికాని హనుమంత రావు**

## వలస కూలీలకు నిత్యావసర సరుకుల పంపిణీ



మహబూబ్‌నగర్ వెలమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మే 7వ తేదీన పట్టణంలోని వివిధ రాష్ట్రాల 200 మంది వలస కూలీలకు మంత్రి శ్రీ శ్రీనివాస్ గౌడ్, ప్రముఖ న్యాయవాది శ్రీ ప్రతాప్ కుమార్‌ల చేతులమీదుగా నిత్యావసర సరుకులు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఇందులో పురపాలక సంఘ ఛైర్మెన్ శ్రీ కెసి నర్సింహులు, వైస్ ఛైర్మెన్ శ్రీ గణేష్ కుమార్, కౌన్సిలర్ శ్రీ రామలక్ష్మణ్, వెలమ సంఘం అధ్యక్షులు శ్రీ పానుగంటి సతీష్ కుమార్, కార్యదర్శి శ్రీ కొత్త శ్రీహరి రావు, కోశాధికారి శ్రీ కె. నాగేశ్వర్ రావు, కార్యనిర్వాహక కార్యదర్శులు శ్రీ వైవి రావు, శ్రీ సి. నిరంజన్ రావు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమ విజయవంతానికి సహకరించిన దాతలందరికీ సంఘ అధ్యక్షులు, కార్యదర్శి ధన్యవాదాలు తెలిపారు. •

# కరోనా సంక్షోభం-ఆన్‌లైన్ జీవితాలు అనివార్యం

మనిషి సంఘజీవి. ప్రముఖ తత్వవేత్త అరిస్టాటిల్ మాటల్లో చెప్పాలంటే మనిషి సాంఘిక జంతువు. మనిషి సామాజిక కదలికలపై ఊహించని పరిమితులు విధించబడ్డాయి. సామాజిక దూరం పాటించాల్సి రావడం, తప్పని సరి అయితేనే బయటి వ్యక్తులను కలవటం, చిన్న పిల్లలను ఇంటికే పరిమితం చేయటం, విద్యాసంస్థలు మూతపడటం అందులో కొన్ని.



కరోనా సంక్షోభం ప్రపంచ దేశాలలోని వివిధ రంగాలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నది. పిల్లల చదువులు, వివిధ వృత్తి వుద్యోగాలతో పాటు రకరకాల వ్యాపారాలు సైతం ఆన్‌లైన్ సాయంతో ఇంటి నుంచే నిర్వహించడానికి మార్గాలు కనిపెట్టాల్సిన పరిస్థితులు తలెత్తాయి. ఈ పరిస్థితులలో అటు పిల్లల చదువులతోపాటు ఇటు వృత్తి, ఉద్యోగ వ్యాపార సంబంధమైన పనులను వీలయినంత వరకు ఇంటి నుంచి ఆన్‌లైన్ సాయంతో నడిపే క్రమంలో శారీరకంగా,మానసికంగా ఒత్తిడి పడకుండా చూసుకోవాలి. ఈ దిశగా మనోవిజ్ఞాన శాస్త్రవేత్తలు పలు సూచనలు చేస్తున్నారు. అందులో కొన్ని ముఖ్యమైన సూచనలు వెలమ వైజయంతి పాఠకుల కోసం ప్రత్యేకంగా...

**మానసిక ఆరోగ్యం, సైకలాజికల్ ఇమ్యూనిటీపై ప్రత్యేక శ్రద్ధ:** కరోనా కాలంలో ప్రపంచ వ్యాప్తంగా ఎదురవుతున్న సవాళ్ళలో అతి ప్రధానమైనది మానసిక ఆరోగ్యపరమైన సమస్యలను సమర్ధవంతంగా ఎదుర్కోవడం ఎలా అనే అంశం. సంక్షోభ సమయంలో శారీరకంగా బలంగా ఉండటమే కాదు, మానసికంగాను బలంగా ఉండే ప్రయత్నం చేయాలి. మంచి ఆహారం, వ్యాయామం వంటివి శారీరకంగా ఆరోగ్యంగా ఉంచి ఇమ్యూనిటీని పెంచుతాయి. అదేవిధంగా ధైర్యంగా ఉండటం, ఆత్మస్థైర్యాన్ని కోల్పోకపోవడం, దగ్గరి బంధువులు, సన్నిహిత మిత్రులతో తరచుగా మాట్లాడటం వంటివి సైకలాజికల్ ఇమ్యూనిటీని పెంచుతాయి. కరోనా విషయంలోనే కాదు ఏ ఆరోగ్య సమస్య తలెత్తినా త్వరగా కోలుకోవాలంటే అటు ఫిజికల్ ఇమ్యూనిటీతో పాటు ఇటు సైకలాజికల్ ఇమ్యూనిటీ కూడా అవసరం. ప్రాణంతకమైన క్యాన్సర్ వంటి రోగాలను సైతం ఆత్మనిబ్బరంతో ఎదుర్కొని డాక్టర్లు సైతం ఆశ్చర్యపోయేలా కోరుకున్నవాళ్ళు ఎంతో మంది ఉన్నారు. అందుచే ఈ సంక్షోభ సమయంలో పిల్లల చదువులు మొదలు ఉద్యోగ వ్యాపార సంబంధమైన పనులు పరిస్థితులకు తగ్గట్లుగా చేసుకుంటూనే ఫిజికల్ ఇమ్యూనిటీతో పాటు సైకలాజికల్ ఇమ్యూనిటీని పెంచుకోవడానికి ప్రయత్నం చేయాలి.

**సంతోషదాయకమైన, ఆహ్లాదకరమైన కుటుంబ సంబంధాలు:** పిల్లలు ఇతర కుటుంబ సభ్యుల మధ్య సంతోషదాయకమైన, ఆహ్లాదకరమైన సంబంధాలు ఉండేలా చూసుకోవాలి. పిల్లలు ఎలా సమయాన్ని గడపాలి అనేదాన్ని మొదలు చదువుకునే పద్ధతులు, ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ వాడకం వరకు విషయం ఎదయినా కావచ్చు అనవసరమైన ఘర్షణలకు ఆస్కారం ఇవ్వకూడదు. అప్పుడే పిల్లలు మనసు పెట్టి ప్రశాంతంగా చదువుకోగలరు. ఆందోళన, వత్తిడి దరిచేరకుండా ఉంటుంది. తల్లిదండ్రులు, పిల్లల మధ్య ఘర్షణపూరితమైన వాతావరణం ఏర్పడినప్పుడు అది మొత్తం కుటుంబ సభ్యుల మానసిక ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. అలా సమస్యలు తలెత్తకూడదంటే ప్రతి రోజు సమయాన్ని ఎలా గడపాలి? ఎవరి బాధ్యత ఏమిటి? అనే విషయాలన్నింటినీ లెక్కలోకి తీసుకుంటూ ఒక షెడ్యూల్ రూపొందించుకోవాలి. ఇందులో పిల్లల ఆలోచనలు, అభిప్రాయాలకు కూడా స్థానం ఉండేలా చూడాలి. అప్పుడు సమయపాలన, క్రమశిక్షణ విషయంలో అనవసరమైన ఘర్షణలకు ఆస్కారం ఉండదు. వీలయితే స్కూల్ లేదా కాలేజీ నుంచి విద్యార్థులు మరియు కుటుంబ సభ్యులకు మానసిక

ఆరోగ్య సంబంధమైన అంశాలపై ప్రత్యేక సపోర్ట్ లభిస్తే మంచిది. అలా లభించక పోయినా తమకు తాముగా కొన్ని మానసిక ఆరోగ్య కార్యక్రమాలు రూపొందించుకోవడం మంచిది.

**మంచి మానసిక ఆరోగ్యం కోసం మైండ్ ఫుల్‌నెస్:** మంచి మానసిక ఆరోగ్యం కోసం మైండ్ ఫుల్ నెస్ పేరుతో మనోవిజ్ఞాన శాస్త్రవేత్తలు పలు కార్యక్రమాలు రూపొందించారు. గతం గురించి పశ్చాత్తాపపడకుండా, భవిష్యత్ గురించి ఆందోళన చెందకుండా వర్తమానంలో ఆనందంగా జీవించేలా చూడటం మైండ్ ఫుల్ నెస్ కార్యక్రమాల ఉద్దేశం. ఇందు కోసం రోజు 15 నుంచి 20 నిమిషాల సమయాన్ని కేటాయించాలి. కుటుంబ సభ్యులందరు కలిసి ఉదయం మరియు సాయంత్రం మైండ్ ఫుల్ నెస్ బ్రీతింగ్ ప్రాక్టీస్ చేయడం వల్ల ప్రశాంతత పెరుగుతుంది. ఫలితాల గురించి ఆందోళన చెందకుండా చేస్తున్న పనిలో ఆనందాన్ని అనుభవించగలరు. శ్వాసపై దృష్టి కేంద్రీకరించి ఉచ్ఛ్వాస, నిశ్వాసలను గమనించటమే మైండ్ ఫుల్ నెస్ బ్రీతింగ్. గాలి తీసుకునేప్పుడు 1 అని వదిలేప్పుడు 2 అని మనసులో చెప్పుకోవాలి. 10 వరకు చేరగానే తిరిగి 1తో మొదలు పెట్టాలి. ఇలా 5 నుంచి 10 నిమిషాల పాటు ఉదయం మరియు సాయంత్రం ప్రాక్టీసు చేయడంవల్ల 3 నుంచి 4 వారాల సమయంలో మనిషి ఆందోళన, డిప్రేషన్ వంటి మానసిక సమస్యలు సైతం తగ్గటమేకాక చేసే పనిలో ఆనందం, సంతోషం పెరగటాన్ని శాస్త్రవేత్తలు గుర్తించారు. మైండ్‌ఫుల్ నెస్‌లోని మరో ముఖ్యమైన అంశమేమిటంటే తమలో, తమ చుట్టూ ఉండే పరిసరాలలో ఏమి జరుగుతుందనే దానిపై నిరంతరం స్పృహతో ఉండటం. ప్రత్యేకించి ఏదయినా బాధకరమైన సంఘటనలు గుర్తుకు వచ్చినప్పుడు, కోపానికి లోనైనప్పుడు త్వరితగతిన ఉపశమనం పొందటానికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది.

**లేనివాటి గురించి ఆందోళన చెందడం కంటే ఉన్నవాటికి కృతజ్ఞత చెప్పుకోవడం:** సంక్షభ సమయంలో లేనివాటి గురించి ఆందోళన చెందటం కంటే ఉన్న వాటికి (వసతి, ఆహారం, మంచి నీరు, టెక్నాలజీ తమకు అందుబాటులో ఉండటం.. ఇలా ఏవైనా కావచ్చు) కృతజ్ఞత చెప్పుకోవడం కూడా అవసరం. కొందరు అదేపనిగా తమ ఇబ్బందులను లేదా కష్టాలను తలచుకొని బాధపడటం, గతంలో తీసుకున్న నిర్ణయాల గురించి పశ్చత్తాప పడటం చేస్తుంటారు. ఇది మానసిక ఆరోగ్యాన్ని బాగా దెబ్బ తీస్తుంది. ఇంటిలో ఉండే చిన్న పిల్లలపై ప్రతికూల ప్రభావాన్ని చూపెడుతుంది. ఈ సమస్య నుండి బయటపడాలంటే కృతజ్ఞత అలవర్చుకోవాలి. అనేకమంది తినడానికి సరైన తిండి లేక ఉండటానికి వసతిలేక ఇబ్బందులు పడటాన్ని మనం గమనించవచ్చు. ఇలా రకరకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారితో పోల్చి చూసుకున్నప్పుడు గతానికి సంబంధించిన బాధకరమైన సంఘటనల సాంద్రత తగ్గుతుంది. దీనివల్ల ప్రశాంతత, ఆశావాదదృక్పథం, సంతోషం పెరుగుతాయి. సంక్షోభ సమయంలో పెద్దలు ఎలా ఆలోచిస్తున్నారు? ఎలా ప్రవర్తిస్తున్నారు? అనే అంశాలే పిల్లల మానసిక ఆరోగ్యాన్ని నిర్ణయిస్తాయి. అందుచే తల్లిదండ్రులు తమ ప్రవర్తనల ద్వారా ప్రతిస్పందనల ద్వారా మంచి మానసిక ఆరోగ్యానికి ప్రతీకలుగా నిలువాలి. మానసిక సమస్యల తీవ్రత ఎక్కువగా ఉందనిపించినప్పుడు నిపుణులైన మనోవిజ్ఞాన శాస్త్రవేత్తలను కలిసి తగు సూచనలు, సలహాలు పొందాలి.

– డా॥ దేశినేని వెంకటేశ్వర్ రావు
ఎడ్యుకేషనల్ సైకాలజిస్ట్, రచయిత




## పట్టుదలకు ప్రతిరూపం ద్యావనపల్లి స్రవంతి

ఎదగాలనే తపన, జీవితంలో సమున్నత స్థానాన్ని సంపాదించాలనే ఆరాటం, మనోనిబ్బరం, ఆత్మవిశ్వాసం అన్నీ కలగలిపిన వ్యక్తిత్వం శ్రీమతి ద్యావనపల్లి స్రవంతిలో ప్రతిబింబిస్తుంది. రాజన్న సిరిసిల్లా జిల్లా చందుర్తి మండల పరిధిలోని రామారావుపల్లి గ్రామానికి చెందిన ద్యావనపల్లి శ్రీ తిరుపతి రావు, శ్రీమతి శోభ దంపతుల కుమార్తె స్రవంతి. గృహిణిగా ఉంటూనే పట్టుదల, నిరంతర శ్రమతో గ్రూప్2 పరీక్షలలో విజయాన్ని సాధించి సచివాలయంలో ఎఎస్ఓగా నియమితులయ్యారు. ప్రాథమిక విద్యాభ్యాసాన్ని సనుగుల ప్రభుత్వ పాఠశాలలో పూర్తి చేసిన స్రవంతి ఇంటర్మీడియెట్, డిగ్రీ కోర్సును కరీంనగర్‌లో పూర్తి చేసింది. పట్టుదలకు ప్రతిరూపమైన ద్యావనపల్లి స్రవంతిని 'ఐవా' కార్యవర్గం, వెలమ వైజయంతి అభినందిస్తుంది. •

### విద్యార్థులు, తల్లిదండ్రుల కోసం స్టడీ స్కిల్స్, పేరెంటింగ్ పై ...

# ప్రత్యేక యాప్ రూపొందించిన స్మార్ట్ మైండ్స్




కరోనా సంక్షోభం ప్రపంచాన్ని దాదాపుగా రీడిజైన్ చేస్తున్నది. వ్యక్తిగత జీవితాలు మొదలు వివిధ వృత్తి మరియు వ్యాపార సంబంధమైన విషయాలను ఎలా రీడిజైన్ చేసుకోవాలనే అంశంపై అందరం ఆలోచించాల్సిన పరిస్థితులు తలెత్తాయి. ఉదాహరణకు ప్రపంచ వ్యాప్తంగా పిల్లలు ఆన్‌లైన్‌లో చదువుకోవడం దాదాపుగా అనివార్యం అయిపోయింది. నర్సరీ మొదలు ఇంజనీరింగ్ వరకు పిల్లల చదువులే కాదు, డ్యాన్స్, మ్యూజిక్, యోగా ఇలా సమస్తం ఆన్‌లైన్ బాటపట్టాయి. ఏదో ఒకరూపంలో ఆన్‌లైన్‌లో చదువుకోవడం పిల్లలకే కాదు పెద్దలకు తప్పనిసరై పోయింది. విద్యారంగం దాదాపుగా రీడిజైన్ చేయాల్సిన పరిస్థితులు తలెత్తాయి.

ఈ పరిస్థితులలో పిల్లలు సమర్ధవంతంగా నేర్చుకోవడానికి, చదువుల్లో బాగా రాణించడానికి, మూర్తిమత్వ వికాసం కోసం అవసరమైన చేయూతనివ్వడానికి ప్రముఖ ఎడ్యుకేషనల్ సైకాలజిస్ట్ డాక్టర్ దేశినేని వెంకటేశ్వర్ రావు ఆధ్వర్యంలో స్మార్ట్ మైండ్స్ హ్యాపీ లెర్నింగ్ సొల్యూషన్ సంస్థ "డాక్టర్ రావూస్ క్లాస్ రూమ్" పేరుతో మొబైల్ యాప్‌ను రూపొందించింది.

పిల్లలను కేవలం అకాడమిక్ విషయాలకే పరిమితం చేయకుండా కొన్ని ముఖ్యమైన నైపుణ్యాలను కరోనా కాలంలో నేర్చుకునేలా చూడాలనే ఉద్దేశంతో ఈ యాప్‌ను రూపొందించారు. చదువుల్లో బాగా రాణించడానికి అవసరమైన స్టడీ స్కిల్స్, జ్ఞాపకశక్తి, ఏకాగ్రతను పెంచుకునే పద్ధతులు, టైం మేనేజ్‌మెంట్, మెదడు బాగా యాక్టీవ్‌గా పని చేసేలా నోట్స్ తయారు చేసుకోవడం, ఒత్తిడిని ఎదుర్కోవడం, అవగాహనా, ఆలోచనా సామర్థ్యాలను పెంచుకోవడం, మోటివేషన్ మరియు సెల్ఫ్ కాన్ఫిడెన్స్, బావోద్వేగాలను ప్రత్యేకించి కోపం, ఆందోళన, బాధ వంటి ప్రతికూల భావోద్వేగాలు నియంత్రించుకోవడం, సాఫ్ట్ స్కిల్స్ మరియు లైఫ్ స్కిల్స్ వంటి అంశాలపై వీడియో లెసన్స్ రూపొందించారు. ఇలాంటి నైపుణ్యాలు పిల్లల జీవితాంతం వెన్నంటి ఉంటూ భావి జీవితంలో మంచి విజయాలను అందిస్తాయి. ఒక రకంగా చెప్పాలంటే చదువుల్లో రాణించడానికి, నిత్య జీవితానికి ఎంతో ఉపయోగపడే పలు విషయాలను నేర్చుకోవడానికి విలువైన సమాచారాన్ని ఈ యాప్ లో చేర్చారు. ఈ విషయాలను పిల్లలు ఆచరణలో పెట్టడం వలన చదువులో మంచి విజయాలు సాధించగలరు. వాయిదా మనస్తత్వాన్ని వదిలించుకోవటం, సమయాన్ని సమర్ధవంతంగా ఉపయోగించుకోవటం, సక్సెస్‌ఫుల్ స్టూడెంట్‌గా ఎదగడానికి మంచి పునాది పడుతుంది. పిల్లల ఆసక్తి అభిరుచులు గుర్తించి తదనుగుణంగా ఆన్‌లైన్‌లో నిపుణులైన సైకాలజిస్ట్‌లు కౌన్సిలింగ్ కూడా ఇస్తారు. ఈ యాప్‌లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు కూడా ఉపయోగపడేలా ఎంతో విలువైన సమాచారాన్ని చేర్చారు. గూగుల్ ప్లే స్టోర్ నుంచి "డాక్టర్ రావూస్ క్లాస్ రూమ్" అని టైప్ చేసి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

డా॥ దేశినేని వెంకటేశ్వర్ రావు 'స్మార్ట్ మైండ్స్' పేరుతో హైదరాబాద్‌లో కౌన్సిలింగ్ మరియు ట్రైనింగ్ సెంటర్‌ను నిర్వహిస్తున్నారు. పర్సనాలిటీ డెవలప్‌మెంట్, స్టడీ స్కిల్స్, ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, ఆత్మ విశ్వాసం పెంచుకోవటం, టైం మేనేజ్‌మెంట్, స్ట్రెస్ మేనేజ్‌మెంట్ ఇంటర్వ్యూ స్కిల్స్‌తోపాటు అన్ని రకాల సైకాలజికల్ సమస్యల పరిష్కారం కోసం 9912380754 ఫోన్‌నెంబర్‌పై సంప్రదించవచ్చు.

ఎంసెట్, ఐఐటి, నీట్, సివిల్స్, గ్రూప్స్, బ్యాంకింగ్, రైల్వే తదితర పోటీ పరీక్షలకు ప్రిపేరయ్యే వెలమ కమ్యూనిటీ విద్యార్థులకు 'ఉచిత కన్సల్టేషన్' అందిస్తున్నారు.

# అశ్రునయనాలతో



## కీ॥శే॥ తొర్రి చంద్రకాంత్ రావు

**జననం: 09-11-1992, మరణం: 30-03-2020**

తొర్రి మాధవి - కిషన్‌రావు ఓల్డ్ అల్వాల్ గార్ల ఏకైక పుత్రుడు
ఉన్నత విద్యావంతుడు, విశ్వవిద్యాలయానికి పేరు తెచ్చిన క్రీడాకారుడు,
సమాజసేవ పరాయణుడు, అనుబంధానికి , ఆత్మీయతకు మారుపేరు,
మా ఆత్మబంధువు, అతి చిన్న వయస్సులో దూరమైన
కీ॥శే॥ తొర్రి చంద్రకాంత్ రావు కు అశ్రునయనాలతో శ్రద్ధాంజలి

బాధాతప్త హృదయాలతో... కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు, స్నేహితులు




**RNI NO. APTEL/2002/8960** **BOOK-POST** **PRINTED MATTER**

**If Undelivered Please Return to:**
**VELAMA VAIJAYANTHI**
**ALL INDIA VELAMA ASSOCIATION**
3-6-432, Himayath Nagar,
Hyderabad - 500 029.
Ph: 2763 7694